ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 11, పేజీలు : 8+16 వెల : 6.50

వైశాలి కిడ్నాప్ కేసులో నవీన్ రెడ్డిపై పిడి యాక్ట్
21 వేలు దాటిన టర్కీ భూకంప మృతులు
5లో

# పోడు పంపిణీకి రెడీ

● ఈ నెలాఖరులో మొదలు పెడతాం ● కొందరికి ఆటవస్తువులా మారిన పోడు, అటవీ భూములు ● గూండాగిరీని సహించం, సాయుధ దళాలతో పహారా ● అసెంబ్లీలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పోడు భూములపై చర్చ జరిగింది. ఈ నెలాఖరులో పోడు భూములు పంపిణీని ప్రారంభిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెల్లడించారు. అన్ని పార్టీల నేతలు ఒప్పుకుంటేనే 11.5లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని శుక్రవారంనాడు నిండు సభలో తెలిపారు. తెలిపారు. పోడు, అటవీ భూములు కొందరికి ఆట వస్తువుల్లా తయారయ్యాయని కీలక వ్యాఖ్యలు చేశారు. విచక్షణా రహితంగా అడవులను నరికివేయడం సరికాదని చెప్పారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని అన్నారు. పోడు భూములపై తమకు ప్రత్యేక విధానం ఉందని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కీలక వ్యాఖ్యలుచేశారు. కెసిఆర్ సభలో మాట్లాడుతూ పోడు భూములంటే దురాక్రమణే. అడవులను నరికేయడం కరెక్టేనా? ప్రభుత్వ షరతులను ఒప్పుకుంటేనే పోడు భూముల పంపిణీ ఉంటుంది, పోడు భూములు న్యాయపరమైన డిమాండ్ కాదన్నారు. ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్‌ను ఎవరు చంపారు? గుత్తికోయల గుండా గిరి మంచిది కాదన్నారు. పోడు భూములు తీసుకున్న వారు లిఖిత పూర్వక హామీ ఇవ్వాలన్నారు. శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క... పోడు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో గిరిజనులపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

సీతక్కతో పాటు ఎమ్మెల్యేలు వీరయ్య, సుదర్శన్‌రెడ్డిలు కూడా పోడు భూములపై గతంలో ఇచ్చిన హక్కు పత్రాలను సమీక్షించాలని కోరారు. ఆ హక్కు పత్రాలకు అనేక అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. వీరి ప్రశ్నలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం ఇచ్చారు. గిరిజనులకు గత పాలకులు చేసిన మోసాలు అందరికీ తెలుసు. పోడు భూములపై మాకు ప్రత్యేక విధానం ఉంది. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయి. ఇక నుంచి పోడు భూములను రక్షిస్తామని... పట్టాలు ఇచ్చాక గజం భూమినీ అక్రమించబోమని ప్రభుత్వానికి హామీ ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా దాన్ని అతిక్రమిస్తే పోడు పట్టాలు రద్దు చేస్తామన్నారు. ఈ భూములు పంపిణీ చేశాక రైతుబంధు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పోడు భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను అక్రమిస్తే ఊరుకోమన్నారు. గుత్తికోయలను తీసుకొచ్చి అడవులను నరికివేయిస్తు న్నారని తెలిపారు. గిరిజనులపై పోలీసులు, అటవీ అధికారులు దాడి

≫2


శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్


శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

## నింగిలోకి 'ఛోటా భాయ్'

ఎస్ఎస్ఎల్‌వి సిరీస్‌లో తొలి విజయం

కక్ష్యలోకి 3 ఉపగ్రహాలు

ఇది సరికొత్త చరిత్ర: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనా రంగంలో భారత్ మరో ముంద డుగు వేసింది. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి 6వ తరహా రాకెట్‌ను సిద్ధం చేసు కుంది. భారత్ అమ్ములపొదిలో వాణిజ్య లాభాల కోసం స్మాల్ శాటిలైట్ లాంచ్

≫2

## అరాచక శక్తులతో అంతా నష్టమే..

పచ్చని తెలంగాణను పిచ్చోళ్ల చేతిలో పెట్టొద్దు

కేంద్రం కక్షకట్టినట్లు కుట్ర చేస్తోంది

చేనేతను చిన్నచూపు చూస్తోంది: మంత్రి కెటిఆర్


అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పచ్చని మాగాణిగా ఉన్న తెలంగాణను పిచ్చోళ్ల చేతిలో పెట్టవద్దని పురపాలక, ఐటీ, చేనేత శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విజ్ఞప్తి చేశారు. ఐటి, పరిశ్రమలు, చేనేత పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా మంత్రి సభ్యుల ప్రశ్నలు, విమర్శలకు సమాధానమిస్తూ తెలంగాణలో ఎక్కడా లేని విధంగా సచివాలయం వంటి నిర్మాణాలను చేపడితే, ప్రగతిభవన్ పేల్చివేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతరెడ్డి అంటుంటే, సచివాలయాన్ని కూలగొట్టాలని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇటు వంటి అరాచక శక్తులైన ప్రతిపక్షాల చేతుల్లో రాష్ట్రం పడితే ఏ మవుతుందని ప్రశ్నించారు. అభివృద్ధి దిశగా ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని పిచ్చోళ్ల చేతిలో పెడితే సర్వం నాశనం అవుతుం దని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రతికూల వాతావర ణంలో సైతం అడ్డంకులను అధికమించి ముఖ్య మంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళు తున్నారని చెప్పారు. రాష్ట్రంపట్ల కేంద్రం ఛండా లంగా, నీతి బాహ్యంగా వ్యవహరిస్తోందన్నారు.

**నేతన్నలపై కక్షకట్టిన కేంద్రం**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అనాలోచిత నిర్ణయాలతో చేనేత, పవర్‌లూమ్ రంగాన్ని దెబ్బ తీస్తోంది. చేనేత కార్మికులకు ఉన్న పథకాలను రద్దు చేస్తూ పోతుంటే, తాము మాత్రం పోరుగడ్డపై పేగు బంధం ఉన్న నేతన్నలందరినీ బతికించుకు నేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో వ్యవసాయం తరవాత అంతమందికి ఉపాధి కలిగించే రంగాలు చేనేత, జౌళి అన్నారు. రికార్డు స్థాయిలో కేటాయింపులు జరపడం కాకుండా అద్భుతమైన పథకాలు తీసుకు వచ్చామని తెలిపారు. చేనేత, పవర్‌లూం

≫7



## నరకయాతనకు 'ఫార్ములా'!

కార్‌రేస్‌తో సచివాలయం, ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు

అంబులెన్స్‌లకుకూడా మార్గం కరవు

సచివాలయం వద్ద రేసింగ్ ప్రాక్టీస్ సందర్భంగా బారికేడ్లు తొలగించి దూసుకుపోయిన వాహనదారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** భాగ్య నగరంలో సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్ములా 3 కార్ రేస్ మూడవ దశలో భాగంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ మార్గాలను పూర్తిగా మూసివేయడంతో నాలుగు రోజులుగా నగరంలోని రద్దీ ఎక్కువగా వుండే ముఖ్యమైన మార్గం మోజంజాహీ...ఖైరతాబాద్ రహదారితో పాటు దానికి ఆనుకుని వున్న సచివాలయం సహా ఇతర మార్గాలలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. ఫార్ములా 3 కార్‌రేస్‌లో భాగంగా భాగంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్‌ను మూసివేసిన

≫7


కార్ రేస్‌తో ఖైరతాబాద్ ప్రాంతంలో శుక్రవారం భారీ ట్రాఫిక్‌జామ్ దృశ్యం

## పేదలంటే విపక్షాలకు చులకన

ఆర్థికమంత్రి నిర్మల చురకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమా వేశాల్లో సభ్యులు అడిగిన 15 ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలోనే వైద్యకళాశాలలపై తమిళనాడు ఎంపి టికెబాలువేసిన ప్రశ్నపై ఆరోగ్య శాఖమంత్రి మన్సుక్ మాండవీయ సమాధానంపై సభ్యులు తీవ్ర నిరసనతెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు, డిఎంకె సభ్యులు మాండవీయ సమాధానంపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ వాకౌట్ చేసారు. రాజ్యసభలోకూడా శుక్రవారం సభా ప్రారంభంలోనే అధికార విపక్ష సభ్యులమధ్య తీవ్రనిరసనలు వ్యక్తం అయ్యాయి. విపక్ష సభ్యులు 267వ నిబంధన కింద తాము ఇచ్చిన నోటీసులను చైర్మన్ ధంకర్ తిరస్కరించడంపై వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. అధికారపక్ష సభ్యులు రాజ్యసభలో విపక్షనేత మల్లి ఖార్జున్ ఖర్గేను హేళన చేసేవిధంగా మాట్లాడ టంతో సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ప్రధానిమోడీకి వ్యతిరేకంగా నినాదాలుచేయడం పట్ల అధికారపక్షసభ్యులు నిరసన తెలుపుతూ ఖర్గే సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లా డుతూ మాకు ఓటుబ్యాంకు రాజకీయాలు అవసరం లేదని, కేవలం ఓటుబ్యాంకుకోసమే మైనార్టీలకు నిధులు తగ్గించామనడం సరికాదని, సబ్‌కా సాథ్, సబ్కా వికాస్ అన్న నినాదంతోనే ముందుకు వెళుతున్నామని చెప్పారు.

ఏమతానికి చెందినవారైనాసరే అర్హులైతే వారికి ఉపకార వేతనాలు అందుతాయ

≫2


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనాలు

## డిసిఎం - కారు ఢీ

హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై ఘోర ప్రమాదం

నలుగురు దుర్మరణం

**మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి తుమ్మ లూరు గేటు సమీపంలో డిసిఎం, కారు ఢీకొన డంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత పడ్డాడు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకుచెందిన వారిగా గుర్తించారు. మృతులు రామస్వామి, యాదయ్య, శ్రీనివాసులు, కేశవులు వీరంతా హైదరాబాద్‌లో జరిగిన ఓ శుభాకార్యంలో వంట చేసేందుకు వెళ్లి కారులో సొంత గ్రామాలకు వెళుతుండగా తలకొండపల్లి నుంచి వస్తున్న డిసిఎం

≫2

● ఆ 12మంది ఎమ్మెల్యేలను

## ప్రజాకోర్టులో ఉరితీయాలి

ఫిరాయింపులకు పాల్పడిన వారిపై సిబిఐ విచారణ జరిపించాలి

అధికారం ఇస్తే బ్యాంకు రుణాలు మాఫీ

కొత్తలింగాల బహిరంగ సభలో పిసిసి చీఫ్ రేవంత్

**కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ శ్రేణులు, ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి పార్టీ పిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలను ప్రజా కోర్టులో ఉరితీయాలని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డలో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహ సెంటర్‌లో శుక్రవరం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పార్టీ పిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలపై ఉద్వేగపూరతంగా ప్రసంగించారు. దొరగడిలో గడ్డి మేయటానికి వారు వెళ్లారని ఆరోపించారు. పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను జీవితాంతం ఎమ్మెల్యేలుగా గెలవకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వారిపై సిబిఐ విచారణ తక్షణమే నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కెసిఆర్ సర్కారును ఎన్నికలలో బొందపెట్టాలని, నీతి, నిజాయితీ విలువుల కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు ఎఐసిసి, టిపిసిసిలతో కొట్లాడి మరీ టికెట్ ఇప్పిస్తే పార్టీకి

≫2


శుక్రవారం కామేపల్లిలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి


శుక్రవారం పాత బోయినపల్లిలో జరిగిన బిజెపి భరోసా కార్యక్రమంలో బండి సంజయ్

## కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చేస్తాం

ప్రగతి భవన్‌ను ప్రజాదర్బార్‌గా మారుస్తాం: బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణలో పొలిటికల్ హీట్ మరోసారి పెరిగింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చివేసా మని షాకింగ్‌కామెంట్స్ చేశారు. శుక్రవారం బోయిన్ పల్లిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ..కొత్త సచివాలయంలో మార్పులు చేస్తాము. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మారుస్తాము. బిజెపి అధికారంలోకి రాగానే కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చివేస్తామ న్నారు. ప్రగతిభవన్‌నుకూడా ప్రజాదర్బార్‌గా మారు స్తామని కామెంట్స్ చేశారు. తెలంగాణలో నిజాం రాజ్యం పోవాలి. మన రాజ్యం రావాలని అన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు సిఎం కెసిఆర్ సెక్రటేరియట్‌ను తాజ్‌మహల్‌లా నిర్మించారని విమర్శించారు. ఒవైసీ సెక్ర టేరియట్‌ను తాజ్‌మహల్‌లా ఉందనడం

≫2



శుక్రవారం లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ప్రధాని మోదీ

# నింగిలోకి 'ఛోటా భాయ్'

>> వెహికల్ సరికొత్తగా చేరింది. శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో నిర్మించిన ఛోటా భాయ్ గగనతలానికి రివ్వున దూసుకెళ్లింది. సరిగ్గా 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. సరిగ్గా 15 నిమిషాల 1 సెకన్ల కాలంలో భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ రాకెట్ మూడు ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. ఏమాత్రం గురితప్పకుండా ఖచ్చితమైన రీతిలో ప్రయాణించి శాస్త్రవేత్తల పనితీరును ప్రపంచానికి చాటిచెప్పింది. ఎస్ఎస్ఎల్వి-డి2 ప్రయోగ విజయం తర్వాత మూడు ఉపగ్రహాలు సక్రమంగా పనిచేస్తున్నాయని భూకేంద్రాలకు సమాచారంఅందింది. షార్‌తో పాటు బెంగళూరు, త్రివేండ్రం, పోర్టుబ్లెయిర్ కేంద్రాలనుంచి రాకెట్ ప్రయోగాన్ని, ఉపగ్రహాల ప్రయాణాన్ని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. ఖచ్చితమైన రీతిలో అవి పనిచేస్తున్నట్లు ఇస్రో సగర్వంగా ప్రకటించింది.

**ఆరు నెలల్లోనే అవాంతరాలు అధిగమించి..**

2022 ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్వి-డి1 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అయితే ఈ రాకెట్‌లో మూడు ఘన ఇంధన దశలు విజయవంతం అయినప్పటికీ రాకెట్‌లోని శిరోభాగంలో ఉపగ్రహాలను అమర్చిన విభాగంలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ఆ ప్రయోగం విఫలమైంది. అయితే సరిగ్గా ఆరునెలల వ్యవధిలో ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో మరో రాకెట్‌ను ఇస్రో రూపొందించారు. అప్పటి సమస్యలు తలెత్తకుండా మొక్కవోని దీక్షతో అదే తరహా రాకెట్‌ను తయారు చేసి ఈ సారి మన ఇఓఎస్-07 ఉపగ్రహంతో పాటు విద్యార్థినులతోనే మరోసారి ఆజాది శాట్-2 ఉపగ్రహాన్ని కూడా తయారు చేసి మరింత నేర్పుగా అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహాన్ని కూడా అందులో చేర్చి ముచ్చటగా మూడు ఉపగ్రహాలను గురి తప్పకుండా కక్ష్యకు చేర్చారు.

**రాకెట్ ప్రయాణం ఇలా**

శుక్రవారం ఉదయం 9.18 గంటలకు నింగికి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ ఖచ్చితమైన మార్గంలో కక్ష్య వైపు దూసుకెళ్లింది. ఈ రాకెట్‌లోని మొదటి, మూడు దశలు ఘన ఇంధనంతో వేగంగా పనిచేశాయి. ఈ దశలు పూర్తయ్యే సరికి 674.9 సెకన్ల వ్యవధిలో 450 కిలోమీటర్ల కక్ష్యకు రాకెట్ వెళ్లింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు గత ప్రయోగంలో ఇబ్బంది పెట్టిన విటిఎం భాగం ప్రయాణం మొదలైంది. అయితే ఈ సారి ఈ విటిఎం సక్రమంగా అందులోని మూడు ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. 483.4 సెకన్ల సమయానికి విటిఎం అంటుకోగా, 785.1 సెకన్లకు భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్-07 విడిపోయింది. ఆ తర్వాత 880.1 సెకనుకు అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహం విడివడింది. 900.1 సెకనుకు విద్యార్థినులు రూపొందించిన ఆజాది శాట్-2 ఉపగ్రహం విడిపోవడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ రాకెట్ నిర్మాణంలో పాలుపంచుకున్న ఇస్రో ప్రముఖులతో పాటు ఇఓఎస్-07 రూపకర్తలు, అమెరికా శాస్త్రవేత్తలు, విద్యార్థినులు, ఎన్ఎస్ఐఎల్ నిర్వాహకులు, స్పేస్ కిడ్స్ ప్రముఖులు ఈ ఏడాది తొలి గఘన విజయాన్ని ఆస్వాదించారు.

## భూకంప శిథిలాల కిందే జననం..

# ఆ పాపే ఓ 'అద్భుతం'!



**డమాస్కస్, ఫిబ్రవరి 10:** తుర్కియే, సిరియాలో ప్రకృతి ప్రకోపానికి ఆర్తనాదాలు ఆగడం లేదు. పేక మేడల్లా కూలిన భవనాల కింద మెలిపెట్టే కథనాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అలా కూలిన ఓ భవనం కింద భూమ్మీదకు అడుగుపెట్టింది అయా. ఈ భూప్రళయంలో తల్లిదండ్రులు, తోబుట్టువుల ఆయువు గాల్లోకలవగా, ఈ పాప కొత్త ఊపిరి పోసుకుంది. ఆ పసికందు చిత్రాలు వైరల్‌గా మారడంతో తనను దత్తత చేసుకునేందుకు వేలాది మంది ముందుకు రావడం విశేషం. తుర్కియే, సిరియాలో సోమవారం తెల్లవారుజామున వచ్చిన భూకంపం తీవ్రతకు నిద్రలోనే ఎన్నో ప్రాణాలు పోయాయి. అలా సిరియాలోని జిండెరెస్ ప్రాంతంలో ఓ నిండు గర్భిణి తన కుటుంబంతో పాటే చిక్కుకుపోయింది. అప్పుడే ఆమె కడుపులో ఉన్న బిడ్డ కోసం తీవ్ర ఆవేదన చెందింది. ఆ ఉత్కంఠపాటుతో ఆమెకు పురిటినొప్పులు మొదలయ్యాయి. చావు అంచుల్లోనూ ప్రసవ వేదన భరిస్తూ ఓ బిడ్డకు జన్మనిచ్చింది. కానీ అప్పటికే సత్తువ కోల్పోయి, ప్రాణాలు విడిచింది. భూకంపం వచ్చిన దాదాపు పది గంటల తర్వాత శిథిలాల కింద పాప ఏడుపు శబ్దం విన్న సహాయక సిబ్బంది తల్లిపక్కనే బొడ్డుతాడుతో ఉన్న పసికందు కనిపించింది. తల్లిని కదిలిస్తే, అచేతనంగా ఉంది. దాంతో వారు ఒక్క ఉదుటున ఆ పసికందును రక్షించి, ఆసుపత్రికి చేర్చారు. ఏడుపు వినిపించగానే మొదట ఒక వ్యక్తి వేగంగా పరిగెత్తి మట్టిలో ఉన్న చిన్నారిని చేతుల్లోకి తీసుకున్నాడు. గడ్డకట్టేచలిలో ఇంకొకరు తనని దుప్పటిలోకి తీసుకోగా, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు మరొకరు అంతే వేగంగా వాహనంతీసుకువచ్చారు. శ్వాస కూడా తీసుకోలేని స్థితిలో, గాయాలతో ఉన్న పాప ఆసుపత్రికి చేరింది. అయితే ఇప్పుడు ఆ బిడ్డ ఆరోగ్యస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. వారే ఆ బిడ్డకు 'అయా' అని పేరుపెట్టారు. ఆ పేరుకు అర్థం 'అద్భుతం' అని. అప్పుడు ఆ బిడ్డ జననం చూస్తుంటే అదేఅనిపిస్తోంది మరి. ఇప్పటికే ఇల్లుకోల్పోయిన ఆమె బంధువుల కుటుంబం, ఆ చిన్నారిని చూసుకునేందుకు ముందుకువచ్చింది. వీరే కాకుండా ఇంకా ఎంతోమంది ఆ పాపను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు. చికిత్స అందిస్తోన్న ఓ వైద్యుడి భార్య ఆ శిశువుకు పాలు పట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.

# విపక్షాలకు చులకన

>> న్నారు. దేశంలో మొత్తం 740 ఏకలవ్య మోడల్ స్కూళ్లు నిర్మిస్తామని, ఇప్పటికే 690 స్కూళ్లను మంజూరుచేసామన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే ఈస్కూళ్లలో నియామకాలకోసం 38,500 మంది టీచర్లకు అనుమతులిచ్చిందని, దళితులతో మాట్లాడి నియామకాలు పూర్తిచేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో నిరుపేదలప్రయోజనాలపై ఆర్థిక మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో లోక్‌సభా పక్షనేత కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్‌చౌదరి నవ్వుతున్నారని అంటే పేదలపట్ల ఆయనకు ఐసూళా చులకన భావం ఉండవచ్చని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో పేదలకు అమలయ్యే పథకాల్లో అవకతవకలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎంఎన్‌ఆర్‌జి స్కీం అమలులో అనేక ఫిర్యాదులు వచ్చాయని, రెండు ప్రగతినివేదికలను కూడా కోరినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 2017నుంచి పరిహారం క్లెయిమ్‌లు కూడా రావడంలేదన్నారు. మేం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అయితే ఒక నిర్దిష్టవిధానం అవసరమన్నారు. ఎరువులపై ఎక్సైజ్‌సుంకంపై మంత్రి వివరణ ఇస్తున్న సమయంలోనే విపక్ష సభ్యులు అడ్డుతగిలి పెట్రోలుధరల పెరుగుదలపై వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. ఆమె సమాధానంతో సంతృప్తిచెందని విపక్షసభ్యులు తీవ్రనిరసన తెలిపారు. పెట్రోలు డీజిల్‌పై వాట్ పెంచిన రాష్ట్రాల జాబితాను చదువుతూ ఈ రాష్ట్రాలు ఎందుకు తగ్గించడంలేదని ఎదురు ప్రశ్నలువేసారు. ఇక అవినీతిపై ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు స్పందించిన ఆర్థిక మంత్రి మీరు కాంగ్రెస్ ఎంపి కాబట్టి అవినీతిపై మాట్లాడే ముందు మీనోటిని డెట్టాల్‌తో శుభ్రంచేసుకోండని ఎద్దేవాచేసారు. అదేవిధంగా పిఎం ఆవాస్‌యోజన పథకంలో మొత్తంకేటాయింపులు 66శాతంపెరిగాయన్నారు. ముందస్తు పన్నువిధానాన్ని ఎంఎస్ఎంఇ, వృత్తినిపుణులకు పరిమితిని పెంచామన్నారు. వ్యవసాయ రంగ రుణపరపతిని కూడా 20 లక్షలకోట్లకు పెంచామని, సహకార చక్కెరమిల్లులకు పన్ను రాయితీలు ఇచ్చామన్నారు.



శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లో 'ఖేలో ఇండియా'లో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# కొత్త సచివాలయ డోమ్‌లు కూల్చేస్తాం

>> అందుకు నిదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నుంచే 60 శాతం రెవెన్యూ వస్తోందని కానీ..హైదరాబాద్ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కేంద్రం డబ్బులు ఇస్తోందని చెప్పుకొచ్చారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధాని అవాస్ యోచన కింద ఇండ్లను నిర్మిస్తోందని..కాని డబుల్ బెడ్రూం ఇండ్లను కడతామని కెసిఆర్..ఒక్క నియోజకవర్గంలోనైనా ఇండ్లు కట్టారా? అని ప్రశ్నించారు. ఫసల్ భీమా, ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నారనడం పచ్చి అబద్ధమన్నారు. రైతులు కరెంట్ అందక ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సకాలంలో లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు.

**కేటిఆర్..దమ్ముంటే ఓల్డ్ సిటీలో మసీదులు కూల్చు..**

రాష్ట్రంలో రోడ్లకు అడ్డంగా ఉన్న ఆలయాలు, మసీదులు కూలుస్తామన్న మంత్రి కెటిఆర్..ముందు ఓల్డ్ సిటీలో అడ్డంగా ఉన్న మసీదులను కూల్చాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు. కూల్చివేతలు ఓల్డ్ సిటీ నుంచే ప్రారంభించాలని సూచించారు. టిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని పేర్కొన్నారు. కానీ వేర్వేరు అన్నట్లుగా ఇరు పార్టీల నేతలు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేస్తే బిజెపి సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. తెలంగాణలో రజాకార్ల రాజ్యం పోయి..రామ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిదే విజయమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సమస్యలు వినేవాళ్లు ఎవరూ లేరని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్‌ను గద్దె దించుతామని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి నేతలపై నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. 10వ తారీఖు వచ్చినా ఉద్యోగులకు జీతాలు అందడం లేదని పేర్కొన్నారు.

# డిసిఎం - కారు ఢీ

>> అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో తుమ్మలూరు గేటు వద్ద వీరి కారును ఢీకొట్టింది. దీంతో విషయం తెలుసుకున్న మహేశ్వరం పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని కారులో ఇర్కుపోయిన క్షతగాత్రులను సంఘటన స్థలంలో ఉన్న స్థానికులతో కలిసి బయటకు తీశారు. అనంతరం తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నలుగురు వ్యక్తులు ఒకే సారి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు చూపరుల కంట తడి పెట్టించాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 352346
2nd Prize Rs.7000/- 91912
3rd Prize Rs.3500/-
03813 04855 11491 28360 31337
36565 54675 55613 72850 90427
4th Prize Rs.200/-
2297 3052 3351 4156 5508 6002 6379
6615 8504 9810
5th Prize Rs.100/-
0820 3037 4671 5176 5332 5371 6457
6756 8810 9915
6th Prize Rs.50/-
0021 2085 3674 4815 6162 7811 8878
0146 2174 3900 4961 6367 7998 9037
0176 2316 3938 5022 6532 8127 9096
0186 2431 3980 5275 6684 8189 9195
0201 2514 4033 5358 6839 8345 9216
0453 2547 4168 5422 6856 8394 9343
0653 2745 4172 5461 6910 8425 9408
0728 2760 4191 5557 6950 8483 9454
0857 2814 4282 5615 7007 8550 9508
0966 3012 4305 5637 7226 8611 9703
1066 3280 4341 5726 7288 8677
1166 3296 4463 5757 7378 8679
1370 3551 4565 5867 7672 8728
1760 3602 4720 5929 7735 8730
1995 3624 4740 6117 7753 8771

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 866994
2nd Prize Rs.7000/- 76859
3rd Prize Rs.3500/-
07042 21377 21463 37927 39807
43365 47942 73522 81574 93230
4th Prize Rs.200/-
0323 1172 1234 1662 1966 4052 6404
6535 8610 9080
5th Prize Rs.100/-
0383 0736 0764 1502 2904 3641 4145
6749 7217 7532
6th Prize Rs.50/-
0022 1024 2638 4772 6177 7451 9200
0318 1104 2771 4793 6192 7757 9278
0329 1130 2853 4889 6229 7809 9299
0364 1176 3169 4938 6247 8050 9328
0418 1194 3346 4961 6315 8169 9445
0519 1233 3726 5018 6377 8191 9691
0599 1522 3760 5043 6441 8220 9763
0619 1768 4040 5139 6508 8253 9775
0671 1814 4102 5214 6512 8299 9854
0733 1998 4108 5292 6604 8314 9939
0809 2031 4149 5733 6788 8366
0865 2197 4325 5757 7029 8447
0934 2239 4384 5840 7059 8460
0963 2295 4540 6013 7302 8617
1016 2531 4736 6078 7436 8946

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 597862
2nd Prize Rs.7000/- 25422
3rd Prize Rs.3500/-
15355 17905 29312 37562 56307
84260 91203 93691 98134 99346
4th Prize Rs.200/-
0726 1036 2001 2035 2089 3411 4670
6736 7477 9600
5th Prize Rs.100/-
1361 2214 2597 5072 5769 5840 6985
7614 7910 9156
6th Prize Rs.50/-
0096 1436 2533 3602 5660 7372 8892
0141 1522 2540 4029 5770 7559 8993
0147 1548 2604 4086 6095 7637 9109
0319 1556 2726 4226 6414 7867 9379
0335 1695 2882 4277 6508 7917 9505
0350 1890 3046 4292 6514 8001 9714
0526 1894 3055 4673 6649 8016 9791
0739 2003 3157 4773 6659 8172 9815
0792 2151 3253 4830 6904 8202 9842
0818 2209 3275 4838 6994 8253 9957
1356 2230 3311 5117 7029 8309
1371 2272 3395 5239 7100 8338
1411 2285 3409 5269 7213 8374
1422 2442 3415 5287 7226 8579
1432 2479 3479 5641 7330 8807

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 739381
2nd Prize Rs.7000/- 47556
3rd Prize Rs.3500/-
04581 05619 06323 27041 29394
30469 45998 58585 65643 88791
4th Prize Rs.200/-
0152 0887 1341 1783 4482 5069 5070
5265 7525 7568
5th Prize Rs.100/-
5074 5336 5759 5882 6967 8482 8891
9354 9779 9977
6th Prize Rs.50/-
0072 1702 3474 4895 6750 8139 9246
0385 1883 3641 4912 6825 8206 9249
0480 1988 3670 5146 6946 8233 9255
0508 2119 3807 5175 7043 8307 9324
0572 2288 3976 5330 7091 8377 9349
0627 2532 4161 5337 7175 8437 9376
0707 2533 4240 5420 7275 8504 9444
0860 2546 4258 5630 7507 8557 9500
0874 2700 4278 5674 7514 8589 9614
0977 2855 4594 5751 7544 8690 9682
1003 2872 4637 6062 7592 8756
1019 3192 4725 6091 7734 8817
1040 3287 4797 6616 7778 9081
1061 3379 4808 6670 7874 9085
1673 3400 4847 6721 7932 9095

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 251327
2nd Prize Rs.7000/- 63171
3rd Prize Rs.3500/-
00004 07433 25633 37647 49061
56835 66441 71010 85229 92224
4th Prize Rs.200/-
0017 0646 4093 4751 7089 7172 8434
8651 9831 9905
5th Prize Rs.100/-
1896 3164 3554 5208 5245 5282 6295
6809 8046 9344
6th Prize Rs.50/-
0059 2058 3270 4291 5441 7373 8679
0413 2291 3347 4378 5561 7378 8746
0513 2403 3369 4401 5831 7386 8798
0630 2421 3397 4441 6074 7471 9037
0746 2481 3601 4562 6217 7484 9362
0778 2525 3638 4563 6541 7587 9413
0950 2541 3725 4586 6594 7644 9487
1061 2704 3755 4601 6635 7699 9769
1455 2856 3757 4914 6670 7749 9939
1470 2885 3771 5050 6820 7991 9960
1531 3006 3865 5054 6964 8071
1538 3054 3906 5121 7022 8440
1727 3059 4050 5147 7052 8526
2028 3084 4117 5249 7107 8533
2032 3105 4197 5386 7174 8669

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 624713
2nd Prize Rs.7000/- 13177
3rd Prize Rs.3500/-
04251 18506 25150 35586 40795
45754 49395 70477 88687 89910
4th Prize Rs.200/-
0305 0362 0425 0450 0688 0928 3016
3119 6207 7481
5th Prize Rs.100/-
1131 1456 2419 3978 4410 4582 4590
7900 9624 9737
6th Prize Rs.50/-
0000 1495 2957 5289 6721 7956 9114
0140 1497 3546 5291 6882 7966 9153
0158 1550 3572 5550 6894 7969 9191
0298 1557 3741 5711 6959 7986 9367
0454 1616 3814 5803 6993 8009 9399
0486 1778 3863 5861 7008 8166 9433
0718 1788 4027 5885 7030 8217 9613
0755 1905 4086 5959 7057 8484 9826
0855 1983 4236 6206 7202 8554 9856
0877 2325 4262 6297 7300 8568 9924
0953 2354 4427 6323 7501 8593
0995 2410 4619 6543 7537 8710
1109 2440 4642 6549 7821 8765
1362 2689 4692 6641 7910 9020
1480 2938 4833 6674 7944 9094

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 791291
2nd Prize Rs.7000/- 52279
3rd Prize Rs.3500/-
16915 26550 34304 44919 49648
51403 62699 70040 73430 80049
4th Prize Rs.200/-
0247 0314 1855 2930 3438 5736 7218
8934 9841 9845
5th Prize Rs.100/-
0164 1441 1792 1833 1916 2345 4080
5004 6661 7138
6th Prize Rs.50/-
0524 1757 3017 4876 6647 8215 9221
0579 1760 3179 5016 6927 8246 9375
0690 1873 3312 5027 6968 8248 9394
0726 1876 4129 5059 7047 8290 9402
0748 2180 4186 5131 7052 8364 9499
0955 2198 4356 5169 7159 8376 9621
0976 2342 4395 5323 7182 8532 9701
1070 2379 4413 5565 7207 8575 9758
1095 2492 4428 5951 7342 8855 9791
1150 2550 4507 5995 7489 8956 9895
1312 2621 4585 6042 7522 8958
1431 2894 4622 6253 7566 8978
1669 2923 4734 6294 7802 9085
1680 2978 4835 6295 7806 9090
1744 3010 4855 6496 7934 9149

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 948884
2nd Prize Rs.7000/- 62370
3rd Prize Rs.3500/-
03493 20220 21393 22690 49451
59803 68875 73687 77480 89205
4th Prize Rs.200/-
0570 1606 3640 4775 4979 5664 6736
7322 8545 9199
5th Prize Rs.100/-
0457 0931 1525 1688 2071 2977 4396
5757 7482 8421
6th Prize Rs.50/-
0157 1720 3773 5280 6607 7602 8925
0347 1777 3939 5292 6709 7655 9218
0480 1841 3989 5443 6710 7773 9318
0486 1943 4068 5480 6750 7802 9515
0526 2035 4140 5610 6770 8026 9530
0803 2251 4211 5647 6771 8086 9699
0862 2376 4275 5672 6894 8117 9767
0920 2433 4284 5716 6915 8167 9796
0924 2502 4468 5760 7068 8177 9854
1172 2901 4548 5955 7145 8180 9941
1432 3162 4636 5972 7205 8394
1467 3336 4666 6150 7434 8474
1504 3598 4874 6265 7529 8507
1615 3655 5201 6280 7558 8761
1684 3760 5249 6433 7589 8827

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 427334
2nd Prize Rs.7000/- 48649
3rd Prize Rs.3500/-
00626 07111 13182 29590 39940
46168 67863 77529 85223 88208
4th Prize Rs.200/-
1571 3004 3904 4398 4533 4597 4932
5789 7514 9655
5th Prize Rs.100/-
0479 3339 3949 4083 4177 6811 7326
8161 9128 9134
6th Prize Rs.50/-
0006 1092 2164 3768 4942 6858 9249
0070 1225 2435 3850 4952 6995 9308
0156 1266 2506 3867 5449 7081 9356
0284 1648 2589 3872 5688 7288 9442
0336 1652 2702 3930 5787 7484 9534
0352 1725 2725 4325 5872 7495 9640
0420 1738 2746 4394 5949 7711 9760
0537 1774 2801 4408 6083 7843 9768
0541 1795 2812 4451 6270 7890 9859
0618 1814 2857 4457 6337 8286 9907
0678 1892 3214 4523 6486 8311
0726 1922 3266 4546 6672 8349
0872 1997 3556 4812 6682 8593
0941 2133 3610 4859 6694 8671
1039 2156 3739 4910 6845 9112

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 536413
2nd Prize Rs.7000/- 67465
3rd Prize Rs.3500/-
04114 05439 15325 18784 26295
28910 45234 77030 93253 98653
4th Prize Rs.200/-
0855 4021 4178 4222 4750 5078 5630
8055 8783 9012
5th Prize Rs.100/-
0230 0770 3941 4464 5698 7291 7561
9093 9105 9152
6th Prize Rs.50/-
0080 1836 3305 5455 6676 7785 8773
0111 1990 3731 5463 6715 7871 9098
0121 1995 3735 5603 6803 7903 9119
0163 2057 3878 5641 6813 7909 9127
0194 2107 4265 5855 6824 7966 9167
0489 2170 4444 5882 6852 8017 9569
0730 2323 4642 5898 6933 8107 9775
0866 2398 4781 6014 7124 8263 9817
0896 2433 4784 6137 7225 8376 9858
0924 2492 5136 6185 7260 8382 9872
0989 2659 5258 6339 7315 8562
1070 2705 5276 6346 7334 8600
1491 2727 5319 6475 7350 8644
1713 3114 5390 6517 7452 8662
1755 3275 5410 6624 7536 8689

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 831828
2nd Prize Rs.7000/- 86819
3rd Prize Rs.3500/-
18496 29287 31236 42439 53248
53642 64706 75733 86339 97839
4th Prize Rs.200/-
0386 4452 4680 5077 5944 5950 6165
7649 8179 9090
5th Prize Rs.100/-
0635 1149 3960 4944 5343 7204 7269
7301 8081 9937
6th Prize Rs.50/-
0007 1951 3750 4927 6377 7674 9279
0031 1953 4032 5011 6387 7683 9319
0044 2114 4093 5058 6703 7883 9414
0079 2398 4101 5138 6998 7899 9435
0170 2405 4105 5437 7129 7963 9503
0203 2642 4183 5460 7153 8028 9508
0330 2910 4201 5555 7171 8093 9628
0362 2913 4268 5628 7323 8232 9675
0371 3295 4392 5664 7327 8261 9720
0981 3415 4500 5668 7348 8284 9809
1184 3600 4642 5734 7350 8557
1192 3653 4672 5932 7413 8757
1272 3654 4785 5991 7479 8781
1278 3713 4803 6114 7502 8907
1469 3729 4837 6300 7546 9032

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 139403
2nd Prize Rs.7000/- 63443
3rd Prize Rs.3500/-
17770 28564 39215 39983 41793
52700 63849 74450 85530 96331
4th Prize Rs.200/-
0730 1802 2168 2913 3265 3756 5240
5439 7939 9948
5th Prize Rs.100/-
0113 0182 0885 1466 3465 3797 6752
7912 8659 9084
6th Prize Rs.50/-
0025 1424 2925 4368 6002 7818 9427
0077 1428 2926 4413 6046 7826 9466
0103 1681 3056 4437 6215 7929 9497
0114 1732 3175 4600 6288 8113 9515
0198 1835 3218 4721 6485 8133 9563
0536 1967 3385 4757 6494 8366 9747
0702 2215 3440 4806 6516 8376 9778
0800 2307 3460 5079 6554 8677 9821
0840 2327 3467 5327 6655 8742 9923
0995 2391 3488 5507 6757 8917 9982
1069 2502 3617 5678 6862 9037
1196 2577 3666 5734 7045 9065
1213 2578 3885 5786 7104 9133
1279 2597 4187 5850 7679 9398
1309 2789 4252 5988 7814 9419

# పోడు పంపిణీకి రెడీ

>> చేయొద్దని తెలిపారు. ఇదే సమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులను సహించబోమని, ఇకపై అటవీ ప్రాంతాల్లో ఒక్క చెట్టూ కొట్టనివ్వమని కెసిఆర్ పేర్కొన్నారు.

పోడుభూములపై ప్రతిసారి రాజకీయం చేయడం సరికాదని ముఖ్యమంత్రి సూచించారు. పోడు భూములు అనేవి హక్కు కాదు, దురాక్రమణ అని స్పష్టం చేశారు. విచక్షణా రహితంగా అడవులను నరికేయడం సరికాదన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పోడు,అటవీ భూములు పలువురికి ఆట వస్తువులా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులపై దౌర్జన్యం జరగకుండా చూడాలని సూచించారు. కొందరు అగ్ర కులస్తులు గిరిజన యువతులను పెండ్లి చేసుకుంటున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నత కులాలవారు అటవీ భూములను కబ్జా చేశారన్నారు. 10,20 ఎకరాల పోడు భూములు ఎవరికైనా ఉంటాయా అని ప్రశ్నించారు.

**గిరిజనుల హక్కులు కాపాడాల్సిందే..**

గిరిజనుల హక్కులు కాపాడాల్సిందేనని,అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. పోడు భూముల దురాక్రమణ జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా,కనుమరుగు కావాలా అని ప్రశ్నించారు.నర్సాపూర్ అడవి ఎలా ఎడారైందో మనమంతా చూశామన్నారు. అడవుల పునరజ్జీవనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 7.8శాతం గ్రీన్ కవర్ పెరిగిందని ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. పోడు భూముల విషయంలో తమకు స్పష్టత ఉందని, పోడు భూముల సర్వే పూర్తయిందని వెల్లడించారు. పోడు భూములు పంపిణీ చేశాక రైతుబంధు,విద్యుత్,సాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని వెల్లడించారు. చెట్లు నరకబోమని సంతకాలు పెడితేనే భూములు పంచుతామని చెప్పారు. తీర్మానానికి ముందుకు రాని గ్రామాలకు పట్టాలిచ్చేది లేదన్నారు. భూమిలేని గిరిజన బిడ్డలకు గిరిజన బంధు ఇచ్చి సాయం చేస్తామన్నారు. భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని,పట్టాలను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

**సాయుధ దళాలతో పహారా**

గిరిజనులపై పోలీసులు,అటవీ అధికారులు దాడి చేయవద్దని సూచించారు. అదే సమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులు సహించబోమని తెలిపారు. గుత్తికోయల గుండాగిరి మంచిది కాదని చెప్పారు. అడవిని నరికేసి భూములు ఇవ్వండని అడగడం సబబు కాదని వెల్లడించారు. ఇక నుంచి అటవీ ప్రాంతంలోని ఒక్క చెట్టును కూడా కొట్టినివ్వమని చెప్పారు.అడవుల నరికివేతకు ఎక్కడో చోట పుల్‌స్టాఫ్ పడాలన్నారు. గజం అటవీ భూమి కూడా ఆక్రమణకు గురికావొద్దని,అక్రమణను సర్కార్ సహించదని తెలిపారు. అటవీ సరిహద్దులు పెట్టి సాయుధ దళాలతో పహారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గిరిజనుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అడవులు రక్షణ అనేది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

# ప్రజాకోర్టులో ఉరితీయాలి

>> ప్రజలకు ద్రోహం చేసి పక్క పార్టీకి వెళ్లటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో ఆమెను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలను మోసగించిన 12మంది ఎమ్మెల్యేల శవయాత్రలను కూడా నిర్వహించాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్‌పార్టీలు కుమ్మక్కు రాజకీయాలను అడుగడుగునా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2024 జనవరి 1న అధికారంలోకి రాష్ట్రంలో వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్‌ను పటిష్టంగా అమలు చేస్తామని, విద్యుత్ కోతలను, ఎసిడి చార్జీలను ఎత్తివేస్తామన్నారు. రైతు రుణాలు మాఫీ చేస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని, ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీతో పాటు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామన్నారు. పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. సాగదారులందరికి పట్టాలు అందజేస్తామన్నారు. 4దశాబ్దాల పాటు ఏజన్సీ ప్రాంతంలో పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రామ్‌రెడ్డి కుటుంబానికి రాజకీయంగా గొప్ప గౌరవాన్ని ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, చరణ్‌రెడ్డిల సేవలను ఎన్నటికి మరువమని అన్నారు. రామ్‌రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండటంతో పాటు రాజకీయంగా గొప్ప గౌరవాన్ని అందించి దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి అంకితం చేస్తామన్నారు. ఈ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ మల్లు రవి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, డా॥ భూక్యా రామచంద్రనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా లచ్చతండా నుండి కొత్త లింగాల వరకు రేవంత్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్రకు శ్రేణ/లతో పాటు అభిమానులు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. రేవంత్ పొన్నెకల్లు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి విద్యుత్ సమస్యల పరిష్కారానికై గంటన్నర సేపు దర్నా నిర్వహించారు. గత కార్మికులు, మంచి కార్మికులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్‌కు కంచుకోట అయిన కామేపల్లి మండలంలో పార్టీ శ్రేణులు, అభిమానుల్లో ఉత్సాహం, ఉత్తేజం రెట్టింపు దశలో నెలకొంది.

# బంగారం జప్తు

**చెన్నై, ఫిబ్రవరి 10:** రామేశ్వరం వద్ద సముద్రంలో విసిరేసిన 17.74 కిలోల బంగారాన్ని భారత తీర రక్షణదళం (ఐసిజి), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10.5 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బంగారాన్ని శ్రీలంక నుంచి తమిళనాడుకు తరలిస్తుండగా అధికారులు జప్తు చేశారు.

## వారం - వర్జ్యం

11-2-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
షష్ఠి తె.05-47; చిత్త రా.10-22
శేష వర్జ్యం ఉ.07-32
తిరిగి వర్జ్యం తె.04-00 ల 05-36
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**వృషభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు బాధ్యతలధికం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ అధికం. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యవసాయ భూమి కొనుగోలు.

**కన్య:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. శుభ వార్తలు వింటారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శుభ యోగం. ఆకస్మిక ధన లాభాలున్నాయి.

**ధనుస్సు:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వివాదాలు తీరుతాయి. అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**కుంభం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచనలు.

**మీనం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గిరిజనులను అవమానించేలా సిఎం కెసిఆర్ వ్యాఖ్యలు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పోడుభూముల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు గిరిజనులను అవమానించే విధంగా ఉన్నాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డా రు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అడవులు ఎవరి వల్ల నాశనం అయ్యాయని, ముఖ్యమంత్రి అనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆమె మండిపడ్డారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి బిఆర్ఎస్ నాయకులు, ముఖ్య మంత్రి కుటుంబం అటవి సంపదను రియల్టర్లకు అప్పగించి, ఇప్పుడు గిరిజనులపై నింద మోపడం సిగ్గు చేటన్నారు. పూట కోమాట మాట్లాడటం బిఆర్ఎస్ నాయకులకు అటవాటు అయిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు హామిలు ఇస్తున్నారంటూ మండిపడ్డారు. పోడు భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నిలబెట్లుకోవాలని లేదంటూ వారి పార్టీని గిరజనులు త్వరలో బొందపెట్టడం ఖాయమన్నారు.



### వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..

# నిందితులు చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా వున్న ముగ్గురిని సిబిఐ అధికారులు భద్రత మధ్య కడప జైలు నుంచి నగరంలోని చంచల్‌గూడ జైలుకు శుక్రవారం నాడు తరలించారు. వై.ఎస్ వివేకా హత్య కేసును హైదరా బాద్ సిబిఐ విభాగం విచారిస్తుండడంతో పాటు ఇప్పటి వరకు ఎపిలో కొనసాగిన ఈ కేసు విచారణ కూడా ఇక్కడి సిబిఐ కోర్టుకు బదిలీ అవడం తెలిసిందే. ఈ కేసు విచారణ ఇటీవలే హైదరాబాద్‌లో మొదలవడం విదితమే. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న శివశంకర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్‌లు ప్రస్తుతం కడప జైల్లో వుండగా వీరిని సిబిఐ అధికారులు నాలుగు వాహనాల్లో రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి సిబిఐ కోర్టులో హాజరు పరి చారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించాలని ఆదేశించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షల అనంతరం నేరుగా జైలుకు తరలించారు. దీని తరువాత ఈ కేసును మార్చి నెల 10వ తేదీకి వాయిదా పడింది. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారి బెయిలుపై వున్న దస్తగిరిని కూడా సిబిఐ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. వీరందరిని వచ్చే నెల పదో తేదీన విచారణకు రావాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## 20నుండి హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 20వతేదీ నుండి 28వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు 19వతేదీ ఆదివారం రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 20వతేదీ సోమవారం ధ్వజారోహణం, 24న శుక్రవారం గరుడసేవ, 27న సోమవారం రథోత్సవం, 28న మంగళవారం చివరగా చక్రస్నానం జరుగుతాయి. మార్చి 1వతేదీ బుధవారం సాయంత్రం స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ వాహనసేవలు ప్రతిరోజూ ఆలయంలో ఉదయం 8గంటలనుండి 9వరకు, తిరిగి రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.

# ప్రత్యేక తరగతులకు వచ్చే టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

### 1,89,791 మందికి ఇవ్వనున్న ప్రభుత్వం
### రూ. 9.67 కోట్లు మంజూరు చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఈ ఏడాది ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా స్పెషల్ క్లాసు లను నిర్వహించనున్నారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1 వరకు విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. అయితే విద్యార్థులు ఉదయం వచ్చిన తరువాత సాయంత్రం వరకు ఉండాలంటే వారు ఆకలికి తట్టుకోలేరు కాబట్టి వారికి సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా పౌష్టికాహార స్నాక్స్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4785 ప్రభుత్వ, జిల్లాపరిషత్, మోడల్ స్కూల్స్‌లో 10వ తరగతి చదువుతున్న 1,89,791 మంది విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అంశాలను పేర్కొంటూ పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాయంత్రం స్పెషల్ క్లాసులకు హాజరవుతున్న టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్నాక్స్‌ను అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని 33 జిల్లాల డీఈవోలను డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి విద్యార్థికి రోజుకు రూ. 15 చొప్పున కేటాయించారు. ప్రస్తుతం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ఏజెన్సీల ద్వారానే ఈ స్నాక్స్‌ను కూడా అందించాలని ఆదేశించారు. ప్రత్యేక క్లాసులకు సంబంధించిన నిధులను డీఈవోలు.. సంబంధిత ఎస్ఎంసీలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 4785 ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్‌లో కలిపి 10వ తరగతి చదువుతున్న 1,89,791 మందికి రోజుకు 15 రూపాయల చొప్పున రూ. 28,46,865 చొప్పున మొత్తం 34 రోజులకు కలిపి రూ. 9,67,93,410 ఖర్చు కానుం దని డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. ఇందుకు సంబంధించిన నిధులను మంజూరు చేశామని వాటిని డీఈవోలు ఖర్చు చేయాలని ఆదేశించారు.

**హర్షం ప్రకటించిన టిఎస్ యుటిఎఫ్**

10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కోసం విద్యా శాఖ రోజుకు ఒక్కో విద్యార్థికి రూ. 15 చొప్పున కేటాయించి, నిధులు విడుదల చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) స్వాగతిస్తున్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించాలని తమ సంఘం ప్రాతి నిధ్యం చేసిందని వారు గుర్తు చేశారు. ఆ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.

# రయ్.. రయ్.. రయ్

- సాగర తీరాన ఫార్ములా ఇ రేస్ షురూ
- తొలిరోజు ప్రాక్టీస్ చేసిన రేసర్లు
- ఒక్కసారిగా ట్రాక్‌పైకి వచ్చిన ప్రైవేట్ వాహనాలు
- గందరగోళానికి గురైన నిర్వాహకులు
- ప్రాక్టీస్ రేస్‌లో సందడి చేసిన పలువురు సెలబ్రిటీలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ వాసుల తోపాటు దేశమంతా ఎప్పుడె ప్పుడా అని ఎదురుచూస్తున్న సమ యం రానేవచ్చింది. నగరం లోని సాగరతీరాన ఈరేస్ ప్రారం భమైంది. ఇప్పటికే విదేశాల్లో మాత్రమే జరిగిన ఈరేసింగ్ తొలిసారిగా భారత్‌లో అందులోని హైదరాబాద్‌లో జరుగు తుంది. ఈమేరకు శుక్రవారం మొదటివిడత ప్రాకీస్ సెషన్‌ను నిర్వహించారు. కాగా ఫార్ములా ఈప్రాక్టీస్ రేస్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రేసింగ్ ట్రాక్‌పైకి ఒక్కసారిగా సాధారణ వాహనాలు దూసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో ప్రాక్టీస్ రేస్ ఆలస్యంగా జరిగింది. సాయంత్రం 4.30 గంటలకు రేస్ జరగాల్సి ఉండగా.. ఇంతలోనే ఒక్కసారిగా సాధారణ వాహనాలు ట్రాక్‌పైకి దూసుకొచ్చాయి. ఊహించని ఘటనతో అప్రమత్తమైన నిర్వాహకులు రేస్‌ను 45 నిమిషాలపాటు నిలుపుదల చేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా వల్లే ఇలా జరిగినట్లు గుర్తించారు. ట్రాక్‌మొత్తం కలియతిరిగి తనిఖీ నిర్వహించి వాహనాలు ఏమీ లేవని నిర్ధారించుకున్నాక రేస్‌ను ప్రారంభించారు. శనివారం ఉదయం 8.10గంటలకు రెండో ప్రాక్టీస్‌రేస్ జరగనుంది.

**ప్రాక్టీస్ ఇ రేస్‌లో ప్రమాదం ..**

హుస్సేన్‌సాగర్ తీరాన జరుగుతున్న ఫార్ములా ప్రాక్టీస్ ఈరేస్‌లో శుక్రవారం ప్రమాదం చోటు చేసుకుంది. టర్నింగ్ పాయింట్ వద్ద ఓవెహికల్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో నిర్వాహకులు రేసును కొద్దిసేపు నిలిపివేశారు. ఆతర్వాత యథావిధిగా ప్రాక్టీస్ రేసు జరిగింది. మొత్తం 11జట్ల నుంచి 22మంది డ్రైవర్లు ఈ ప్రీరేస్‌లో పాల్గొన్నారు. శుక్ర వారం నిర్వహించిన ప్రాక్టీస్‌రేస్‌తో రేసర్లకు ట్రాక్‌పై అవగాహన వచ్చింది. 18మలుపులతో కూడిన ఈట్రాక్‌పై ఎలా స్పందిస్తుంది.. కార్లను ఎలా అదుపుచేసుకోవాలి. ఎక్కడ వేగం పెంచాలి ..వంటి విషయాలపై వారికి స్పష్టమైన అవగాహన కలిగేందుకు ఈప్రీ రేస్‌ను నిర్వహించారు.

**ఇ రేస్‌లో సెలబ్రిటీల సందడి..**

హుస్సేన్‌సాగర్ తీరాన ప్రారం భమైన ఫార్ములా ప్రాక్టీస్‌రేస్‌ను చూడటానికి శుక్రవారం పలువురు సెలబ్రిటీలు, వారి కుటుంబసభ్యులు వచ్చారు. మహేశ్ బాబు భార్య నమ్రతా శిరోద్కర్, నారా లోకేష్ భార్య బ్రాహ్మణి, జూనియర్ ఎన్టీఆర్ భార్య లక్ష్మీప్రణతి, బ్యాడ్మింటన్ స్టార్ పివి సింధు సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నమ్రత ఫార్ములా రేసింగ్ హైదరాబాద్‌లో జరగడం ఆనందంగా ఉందన్నారు.



ప్రమాదానికి గురైన కారు

# డిసిఎం, కారు ఢీ.. నలుగురు దుర్మరణం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్ములూరు గేటు సమీపంలో డీసీఎం-కారు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లికి చెందిన బైకాని యాదయ్య (34), కేశవులు (35), ముత్త శ్రీనివాసులు (30), లింగారెడ్డిపల్లికి చెందిన రామస్వామి (32)లు మృతి చెందారు. మృతులు హైదరాబాద్‌లోని ఓ శుభకార్యంలో వంటలు చేసి తిరుగుప్రయాణంలో వస్తుండగా ఈ సంఘటన జరిగింది. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



# 'కౌ హగ్ డే' పిలుపు ఉపసంహారణ

### కేంద్ర జంతు సంరక్షణ బోర్డు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 :** ప్రపంచ ప్రేమికుల దినోత్సవమైన ఫిబ్రవరి 14ను 'కౌ హగ్ డే'గా జరుపుకోవాలన్న పిలుపును ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర పశుసంవర్ధకశాఖలోని యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తమ పిలుపును వెనక్కి తీసుకుంటున్నామని భారత జంతు సంరక్షణ బోర్డు కార్యదర్శి ఎస్‌కె దత్తా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోని గోవులను ప్రేమించేవారు ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలంటూ ఇచ్చిన పిలుపు చర్చనీయాంశమైంది. పాశ్చాత్య సంస్కృతి పెరిగిపోతుండటంతో మన పురాతన సంప్రదాయాలు అంతరించి పోతున్నాయని చెబుతూ ఫిబ్రవరి 14న గోవులను ఆలింగనం చేసుకోవాలంటూ జంతు సంరక్షణ బోర్డు ఇటీవల తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలంటూ జంతు సంరక్షణ బోర్డు ఇచ్చిన పిలుపుపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. 'కౌ హగ్ డే' పిలుపు హాస్యాస్పదమని శివసేన(ఉద్ధవ్ వర్గం) విమర్శించింది. ప్రధాని మోడీకి గౌతమ్ అదానీ ఓ పవిత్ర గోవు అంటూ ఎద్దేవా చేసింది. దేశంలోని సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి పిలుపులు ఇస్తున్నారని టిఎంసి ఎంపి శాంతన్ సేన్ విమర్శించారు. 'కౌ హగ్ డే' జరుపు కోవాలనడం హాస్యా స్పదం, దేశానికి సిగ్గు చేటని సిపిఐ(ఎం) నేత కరీమ్ వ్యాఖ్యానించారు.

# శివయ్య పండుగకు రండి

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## ఎపి ముఖ్యమంత్రికి ఎంఎల్‌ఏ, చైర్మన్ వినతులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఒక్కసారి రావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి, శ్రీకాళహ స్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థిం చారు.శుక్రవారం తాడేపల్లిగూడెంలోని ముఖ్యమంత్రి నివాసంలో కలసి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందించి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలను ఘనంగా నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి సారథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రస న్నవదనంతో శివయ్య ప్రసాదాలను స్వీకరించారు. ఆయనకు దేవస్థానం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

**శివం టు శివం రోడ్డుకు నిధులివ్వండి: ఎంఎల్‌ఏ:** శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధితో పాటు ఇక్కడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులకు సంబంధించి నిబంధనల ఉచ్చు బిగించుకకుంటుందని పుణ్యక్షేత్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా అధికారుల సహాకారం అందించాలని సూచించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.ఈ నేపథ్యంలో ఆలయం వద్ద నుంచి స్వర్ణముః ఒడ్డునే బైపాస్ వరకు సుమారు నాలుగు కిలో మీటర్ల మేరకు శివం టు శివం రోడ్డును రూ.34కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని అయితే నిధుల కొరత ఉందని ముఖ్యమంత్రి దయదలచాలని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడే ఉన్న వ్యక్తిగత సహాయకులకు ఆదేశాలిస్తూ పనిపూర్తి చేయటానికి తగిన చర్యలుతీసుకోవాలనిఆదేశించినట్లు ఎంఎల్ఏ వివరించారు.



ముఖ్యమంత్రికి శివరాత్రి ఆహ్వాన పత్రికలను అందిస్తున్న ఎంఎల్‌ఏ, చైర్మెన్,ఇఓ

**మాస్టర్ ప్లాన్ మందగమనం: చైర్మెన్:** ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విన్న వించుకుంటూ మీ సహాకారంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ, సూచనలతో పురాతనమైన ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని 14 ఆలయాలకు కుంబాభిషేకాలు చేపట్టామని వివరించారు. అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి పనులు ముందుకు సాగటంలేదని పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించగా ముఖ్యమంత్రి వెంటనే వ్యకిగత సహాయకులను పిలిచి సదరు పనికూడా వెంటనే చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని అడ్డంకులను తొలగింపుకు ఆదేశాలు జారీ చేయాలని సిఎం ఆదేశించారు. వారితో పాటు దేవస్థానం పౌరోహితులు అర్థగిరి శర్మ, వైసిపి నాయకులు నరసింహులు(నంద)మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

# వారంరోజుల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు

### 13న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు కూడా కోరిన రోజు, సాఫీగా సంతృప్తికరంగా దర్శించుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లువిడుదల చేస్తుంది. ఈ నెల 22వతేదీ నుంచి 28వరకు వారంరోజులకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు విడుదల చేయనున్నారు.ఈ టిక్కెట్లు రోజువారీగా 25వేల వరకు జారీ చేస్తారు. ఈనెల 22వతేదీ నుంచి ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయించడంతో వారంరోజులు టిక్కెట్లను గతనెలలో విడుదల చేయలేదు. ప్రస్తుతం ఈ ఆగమోక్త కార్యక్రమం వాయిదాపడటంతో వారంరోజుల దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లను తాజాగా విడుదల చేస్తోంది. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో మరింతమంది భక్తులు బుక్‌చేసుకుని వెంకన్న దర్శనానికి రావడానికి సులభమైంది.

# ఏప్రిల్ 12 నుంచి సమ్మెటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు

- 20 వరకు కొనసాగింపు.. 21న ఫలితాల వెల్లడి
- షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్యా శాఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12 నుంచి సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 20 వరకు పరీక్షలు కొనసాగుతాయి.21న ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎస్‌సీఈఆర్‌టీ ప్రాతిపాదించగా.. పాఠశాల విద్య డైరెక్టర్ ఆమోదించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను కొనసాగిస్తారు. 6, 7 తరగతుల వారికి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలుంటాయి. ఇక 9వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ-1 పరీక్షలను 11 పేపర్లకు నిర్వహించగా.. ఇప్పుడు ఎస్ఏ-2 పరీక్షలను మాత్రం 6 పేపర్లకు నిర్వహిస్తున్నారు.

9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. 13వ తేదిన నిర్వహించే పరీక్షలో ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఫిజికల్ సైన్స్ పరీక్షను.. 11.20 గంటల నుంచి 12.50 వరకు బయాలాజికల్ పరీక్షను నిర్వహిస్తారు. ఏప్రిల్ 12 నుంచి 20 వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. 21న పరీక్షల ఫలితాలను విద్యార్థులకు వెల్లడిస్తారు. ఏప్రిల్ 24న పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి వారి పిల్లల యొక్క ఫలితాలపై చర్చించి వారితో సంతకాలను స్వీకరిస్తారు.

# అన్నింటా పూర్తిగా విఫలమైన మోడీ

- కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిందే
- చెన్నై సదస్సులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** హామీలు అమలు చేయడంలో విఫలమై, భారతదేశం పేరు అంతర్జాతీయ స్థాయిలో మసకబారేందుకు కారణమైన బిజెపి 2024లో గెలిచే అవకాశాలు ఏమాత్రం లేవని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. శుక్రవారం చెన్నైలో ఒక ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించిన 2024 ఎన్నికలు- ఎవరు విజయం సాధిస్తారు' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. పారదర్శకత, నిబద్ధతతో అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ, రెండు సార్లు అధికారంలో ఉండి చెప్పన వాటిని పాటించలేదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కావున మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి కొత్తవారికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత పదేళ్లలో ప్రధానిగా మోదీ ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారి దేశ వ్యాప్తంగా భావ సారూప్యత ఉన్న ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆమె తెలిపారు. 2014లో 11 కోట్ల 47లక్షల మందికి సిఎం కిసాన్ పథకం ఇస్తామని ప్రారంభించి ఈ ఏడాది కేవలం రూ.3కోట్ల 80లక్షల రైతులకు మాత్రమే ఇచ్చారని, కానీ ఈ ఏడాది కూడా 11 కోట్ల మంది రైతులకు పథకం అమలు చేసామని ప్రధాని మోడీ పార్లమెంట్‌లో అబద్దాలు చెప్పారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్‌లోనే 50వేలకు పైగా రైతులను కేంద్ర కిసాన్ పథకం నుంచి తొలగించారన్నారు. దేశ వ్యాప్తంగా 8 కోట్ల కుటుంబాలు త్రాగునీరు ఇస్తున్నామని చెప్పిన మోడీ,రాజ్యసభలో మాత్రం 11 కోట్ల కుటుంబాలక ఇస్తున్నామని అసత్యాలు చెఎప్పారన్నారు. పార్లమెంట్‌లో గంటన్నరసేపు మాట్లాడిన ప్రధాని మోడీ, ఆదానీ కుంభకోణంపై ఎందుకు మాట్లాడలేదని ఆమె ప్రశ్నించారు. బిజెపి పార్టీ,బిజెపి ప్రభుత్వం ఎలాంటి అవినీతికి,అక్రమాలకు పాల్పడకపోతే, అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎందుకు వేయడం లేదని, అక్రమాలకు పాల్పడ్డ కంపెనీని ఎందుకు రక్షిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారుల సంఖ్యను పెంచుతుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం తగ్గిస్తుందన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీ అసత్యాలను చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. యువత ప్రధాని మోదీ ప్రసంగాన్ని విని ఎన్ని అబద్దాలు ఉన్నాయో చూడాలని కవిత కోరారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం, ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ప్రధాని మోడీ కోరిన మేరకు తనతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీలు, ఐదుగురు మంత్రులు,పలువురు ఎమ్మెల్యేల ఇండ్లకు సిబిఐ,ఈడీ వచ్చాయన్నారు. తాను ఏ తప్పు చేయలేదని మెజారిటీ ప్రతిపక్ష నాయకులు సైతం ఎలాంటి తప్పు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాల్లో మోడీ వచ్చే ముందు సిబిఐ,ఈడీ వస్తాయని ఆమె ఎద్దేవా చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ అసత్యాలను ప్రధాని మోడీ వైఫల్యాలను ఎత్తి చూపుతూ చేసిన ప్రసంగానికి, సభకు హాజరైన సభ్యులు హర్ష ద్వానాలతో అభినందించారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం-VII**

నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/717/2022 తేది: 20.01.2023.
గజిట్ నం.4/2023

నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలోని రాకొండ గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4 ఎల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.17 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4ఎల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.17 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : రాకొండ మండలం : తెల్కపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ ఆయకట్టు /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 78 | పట్టా | మెట్ట | 0.17 | మన్నె లక్ష్మమ్మ భర్త: పుల్లయ్య (0.06) మన్నె బక్కయ్య తండ్రి:రాములు (0.11) | VB | 79 | VB | 77 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 0.17 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO:1211/LA/PP/Advt/Pub/2022-23

వార్త


నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము,
విన్న దానిని దేనినీ నమ్మవద్దు.
-లా ఎస్ట్రేంజ్

-దీనా ములాక్ క్రాక్

# 'అదృశ్యా'లకు అంతం లేదా?


దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసులు పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరోకారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని వివిధ హైకోర్టులు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇలా ఎన్నో కేసుల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైనా ఫలితం ఉంటుందనే విశ్వాసం రానురాను పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదని నమ్మకం మరొకపక్క పెరుగుతున్నది. అదృశ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు దేశంలో లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతి చెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమర వేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో? తిరిగివస్తారా? రారా? తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవిస్తున్న మానసిక వేదన క్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా చిన్నారులు పెద్దసంఖ్యలో మిస్ అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. 2020లో దేశవ్యాప్తంగా లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రం 3వేల 775 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 3వేల294 మంది తప్పిపోయినట్లు ఎన్‌సిఆర్‌డీ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. చిన్నారులు తప్పిపోవడానికి అనేక కారణా లున్నాయి. క్లిష్టమైన కుటుంబ పరిస్థితుల్లో ఇల్లువిడిచి వెళ్లేవారు కొందరు అయితే అక్రమ రవాణాదారుల ప్రభావం కొంత, బాల కార్మికుల అపహరణలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుటుంబ పెద్దలు కూడా అదృశ్యమవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దశాబ్దాలు దాటిపోతూన్న ఆచూకీ దొరకక పోతున్నది. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి మొక్కు తున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆబాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంతోడబ్బు ఖర్చు చేస్తున్నారు. ఎన్నో అదృశ్యాలు పోలీసుల దృష్టికి కూడా రావడం లేదు. వచ్చిన కేసుల్లోకూడా పోలీసులు పెద్దగాశ్రద్ధ తీసుకోలేకపోతున్నారు. వారికి ఉన్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసువిభాగానికి నేరాలతో పాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో ఇటువైపు దృష్టి పెట్టలేకపోతున్నారు. ఎవరైనా విఐపిలో, వారి కుటుంబ సభ్యులో అదృశ్యమైతే కొద్దిగా శ్రద్ధచూపి దర్యాప్తు చేస్తున్నట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.వెంకటస్వామి మనువడు వికాస్ చాలా ఏళ్ల క్రితం అదృశ్యమైన కేసులో పోలీసులు శక్తి వంచన లేకుండా కృషిచేసినా ఫలితం లేకుండాపోయింది. తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించినా ప్రయోజనం కలగలేదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి అదృశ్యమైపోయారు. ఆయన కుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకు ముందు కరీంనగర్‌జిల్లాలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆయన కుమారుడితోసహా కన్పించకుండా పోయాడు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతం. బతికిఉన్నాడో లేదో చెప్పలేరు. అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన వారసత్వహక్కుల ధృవీకరణ పత్రంరాదు. పింఛన్‌లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురు చూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత ఆచూకీ దొరక్కపోతే అప్పుడు మరణించినట్లుగా భావించి పింఛన్, ఇతర సౌకర్యాలను ఆ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తుంది. మాయమాట లతో నమ్మించి, మోసంచేసి తీసుకు వెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చుననే నమ్మకం రోజురోజుకు నేరస్తుల్లో పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరంనమోదు అవుతుంది. దొరకకుండా చేయ గలిగితే ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసులకే పరిమితమై ఎఫ్ఐఆర్ మాత్రమే ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ చూపాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికొక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పాలకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

ప్రజల భాషలో మాట్లాడాలి,
మేధావుల ఒరవడిలో
ఆలోచించాలి.



అరిస్టాటిల్

మనల్ని గురించిన మన
అభిప్రాయాలకన్నా, మన
శత్రువుల భావాలే యదార్థానికి
దగ్గరగా ఉంటాయి.



రోష్ షోకాల్డ్

## ప్రజావాక్కు

### మళ్లీ పెరిగిన వడ్డీ రేటు

**భారత** రిజర్వుబ్యాంకు మళ్లీ అంటే సంవత్సరం తిరక్కుండానే ఆరోసారి రెపోరేట్ పెంచింది. ప్రస్తుతం 25 బేస్ పాయింట్స్ పెరిగి వడ్డీ 6.5 శాతానికి చేరుకుంది. దీనివల్ల బ్యాంకులు రిజర్వుబ్యాంకు దగ్గర తీసుకునే అప్పులకు కట్టాల్సిన వడ్డీలు పెరుగుతాయి. ఆ వడ్డీల్ని రుణంతీసుకునే ఖాతాదారుల జేబు నుండి కక్కిస్తాయి. వెరసి ఇంటిరుణం వాయిదాలతో సహాకొత్త రుణాలూ, పాతవీ అన్నీ ప్రియమవుతాయి. తద్వారా నగదు చెలామణి కట్టడి జరిగి ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని ఆశ. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఇది శాస్త్రీయ మార్గమే అయినప్పటికీ, ప్రజల్ని బాధకు ఈ మార్గమే ఏకైక మార్గంగా కనబడడంబాధాకరం. రిజర్వుబ్యాంకు దానిలెక్కల్లో అది ఉన్నా ప్రజలకు ఉపశమనం కలిగించడానికి అందుబాటులో ఉన్న మిగతా మార్గాల్ని ప్రభుత్వం చూడాలి. ప్రజల కొనుగోలుశక్తి పెంచడానికి, ఉపాధి పెంచడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేకదేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటు వ్యాధుల నిర్వహణలో అనేక సమస్యలకు దారి తీసి, పేషెంట్లను తీవ్ర అనారోగ్యం పాలు చేస్తుంది. యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్నిజీవితకాలాన్ని కూడా ప్రభావితంచేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుంది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకుప్రభుత్వాలు పటిష్టమైనచర్యల్ని తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### ఆలోచించి ఎన్నుకోండి!

**రాజకీయాలు** ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీగురించి అందరికీతెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### కర్నూలుకు హైకోర్టు తరలింపు సరికాదు!

**చట్టపరమైన** అంశాలు పక్కనబెడితే, కర్నూలుకు హైకోర్టు తరలించాలని, తరలించుకోవచ్చని కొంతమంది చేస్తున్న వాదన రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా చాలా ఇబ్బందికరమైనది. కోస్తా ప్రాంతం వారికే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం అంతా అమరావతిలోనో విశాఖపట్నంలోనో ఉంటే కోర్టు వాయిదాలకు కర్నూలు వెళ్లిరావడం సామాన్యమైన విషయంకాదు. అలాగే మౌలిక వసతుల కల్పన, నిర్వహణ తలకు మించిన భారం అవుతుంది. రాష్ట్రహైకోర్టు కర్నూల్‌లో ఏర్పాటు చేయడంవలన కర్నూలుప్రజలకు పెద్దగా ఒనగూడే ప్రయోజనం కూడాలేదు. రాయలసీకు కావల్సింది సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన. రాష్ట్ర రాజధానితో అనుసంధానానికి కోస్త ప్రాంతంతో రవాణా సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి. పాలకులు రాజకీయ పార్టీలు, మేధావులు ప్రజలు సమస్యల పరిష్కారానికి వాస్తవ దృక్పథంతో ముందుకు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### క్రికెట్ జట్టులోకి తెలుగు కుర్రాడు

**తెలుగు కుర్రాడు**, ఆంధ్ర రంజి ప్లేయర్ కోనశ్రీకర భరత్ భారత టెస్టుక్రికెట్లో ఆరంగేట్రం చేయడం తెలుగువారందరికీ గర్వకారణం. ఈ నెల9న నాగపూర్ వేదికగా ప్రారంభమైన ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2023 తొలి టెస్టులో భరత్‌కు చోటు దక్కడం జరిగింది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో 86 మ్యాచులు ఆడి 9 సెంచరీలు సాధించిన భరత్ వికెట్ కీపింగ్ నైపుణ్యాలు తిరుగులేనివి. ఐపిఎల్‌లో గతంలో రాయల్ ఛాలెంజర్స్‌కు ఆడిన భరత్ ప్రస్తుతం ఢిల్లీక్యాపిటల్స్‌కు ఆడనున్నారు. క్రికెట్ కెరీర్‌గా ఎన్నుకున్న క్రీడాకారులు భరత్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి. కష్టపడేతత్వం, ఆటలో నిలకడ ఉంటే భారత జట్టులో స్థానం సంపాదించడం తమ కలను నెరవేర్చుకోవడం ప్రతి క్రీడాకారుడికి సాధ్యమేనని నిరూపించారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఇది ప్రజాస్వామ్యమా?

**ఇటీవల** కాలంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ప్రతిపక్షాల గొంతులునొక్కుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యబద్ధంగా పాదయాత్రలు, బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరి ఇప్పుడు ఈ నియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు. ఎన్నో రాజ్యాంగ హక్కులు ఇచ్చారు. వాటిని కాలరాయాకూడదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

**ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం. ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏదిఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజాస్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు.**

దామెర్ల సాయిబాబ

పేదరికం, వ్యాధులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం వస్తే పోవు. అలాగే కాలం, పరువు పోతేరావు. ఇక పాపం, పుణ్యం నీడలా వెంటాడుతూనే ఉంటాయని పెద్దలంటారు. ఇలాంటివి ఎన్నో దృష్టిలో పెట్టుకొని ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతి నిత్యం వేయికళ్లు గమనిస్తూనే ఉంటాయనే జంకు, భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లోకి ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించి ప్రవర్తనపట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామ సర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా సమితి అధ్యక్షులుగా (మండల అధ్యక్షుడు), శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న వేలాది మంది ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజాప్రతినిధుల్లో నలభైశాతం మందికిపైగా వివిధ రకాల కేసులను ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ వెల్లడించాయి. అందులో ఇరవైశాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నట్లు ఆ నివేదిక బయటపెట్టింది. గత రెండుమూడు దశాబ్దాలుగా పరిశీలించినా రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుందనేదానికి అధికారిక గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులు కూడా ఇందుకు దోహదపడుతున్నాయి. గతంలో తమ ప్రాంత అభివృద్ధికి ఏంచేశారు? మళ్లీ ఓటు వేస్తే ఏంచేస్తారని అడిగే ప్రజలు ఇప్పుడు మాకేమిస్తారు? ఆ పార్టీవారు ఇంత ఇచ్చారు అంటూ పోటీ పడుతున్న అన్ని పార్టీల అభ్యర్థులను బహిరంగంగానే డిమాండ్ చేసి డబ్బులు తీసుకొనే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఓటర్లందరూ అలా వ్యవహరిస్తున్నారని చెప్పడంలేదు కానీ అధికశాతం ఆ బాటలో పయనిస్తున్నారని చెప్పొచ్చు. అందుకే రాజకీయాల్లో డబ్బుప్రాముఖ్యత బాగా పెరిగి వ్యాపారంగా రూపాంతరం చెందింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గతచరిత్ర లాంటివి పక్కనపెట్టి ఎంత ఖర్చు పెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నా తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకునే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులు కూడా చేస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం అందరికీ తెలుసు. రాజకీయ పార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగుచేసుకుంటున్నాయి.

ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బును వెదజల్లుతున్నాయి. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పాల్పడుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిందికాదు. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో నల్లధనాన్ని మార్చుకునేందుకు కాగితాల మీదనే ఉద్భవించాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. గ్రామస్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ ఒకటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింపచేసే పరిస్థితులు దాపురించాయి. అయితే వీటిని నియంత్రించేందుకు ఏనాటి నుంచో చట్టాలు ఉన్నాయి. మరెన్నో నిబంధనలు ఉన్నాయి. వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీలవ్యయంపై గరిష్టపరిమితి లేకపోయినా అభ్యర్థుల ఖర్చులో మాత్రం ఎన్నికల సంఘం కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది. భారతదేశంలో లోక్‌సభ నియోజకవర్గాలకు, శాసన సభలకు పోటీపడుతున్న అభ్యర్థులకు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో పటిష్టమైన చట్టం ఉంది. ఇది ఎంతవరకు అమలవుతుందో అందరికి తెలుసు. కొన్నిరాష్ట్రాల్లో డబ్బులు, చీరలు, ముక్కుపుడకలు ఒక్కటేమిటి ఏమి ఇస్తే వారు తమకు ఓటువేస్తారనే

### ఒక్క మాట

విషయంలో సర్వేలు చేయించి, తర్జనభర్జనలు చేసి ముందుగా నిల్వ చేసుకుంటున్నారు. ఇలాంటివి ప్రతి సాధారణ ఎన్నికల్లో పెద్దఎత్తున పోలీసులకు పట్టుబడుతున్నాయి. ఇవి కేవలం సమాచారం ద్వారానో, లేక ఆకస్మిక తనిఖీల్లోనూ అందులోనూ ప్రత్యర్థి పార్టీలకు సంబంధించినవి మాత్రమే పట్టుబడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలజోలికి అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితులు కూడా లేవు. పట్టుబడుతున్నవి ఒక్కశాతం కూడా ఉండకపోవచ్చు. మొన్న తెలంగాణలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి ఐదారువందల కోట్లు ఖర్చుపెట్టి ఉండవచ్చునని అంచనా. లోక్‌సభ స్థానాలకు వందల కోట్లు ఖర్చు అవుతున్నాయి. ఎన్నికల సంస్కరణలకోసం ఏర్పాటుచేసిన కమిటీల ప్రతిపాదనలు కూడా పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. 1990లో ఏర్పాటు చేసిన గోస్వామి కమిటీ, 1993లో ఓరా కమిటీ, 1998లో ఇంద్రజిత్‌గుప్తా లాంటి కమిటీలు ఎన్నో అధ్యయనం చేసి నివేదికలు ఇచ్చాయి. 1999 నాటి న్యాయకమిషన్ రాజ్యాంగ పనితీరును అధ్యయనం చేసినా 2001నాటికి జాతీయ కమిషన్, 2004నాటి ఎన్నికల కమిషన్, 2008 నాటి పరిపాలనా కమిషన్ అంటూ అనేక కమిటీలు, కమిషన్‌లు నేరరాజకీయాలను కట్టడి చేయడానికి అనేక మార్గాలు చూపాయి. 2015 మార్చిలో న్యాయకమిషన్ ఇచ్చిన 255వ నివేదికలోని డబ్బు నేరగాళ్ల ప్రభావాన్ని అరికట్టేందుకు అనేక మార్గాలను, పరిష్కారాలను చూపించారు. కానీ ఆ సూచనలు కానీ సిఫార్సులు కానీ అమలుకు నోచుకోలేదు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నేరచరితులను రాజకీయాలకు దూరంగా ఉంచాలనే డిమాండ్‌కు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదముద్రవేస్తున్నాయి. 1960దశకంలో నేరచరితులు పక్కన కూర్చోడానికి భయపడుతూ ప్రజలు ఏమనుకుంటారని జంకేవారు. కాలంతోపాటు పరిస్థితులకు అనుగుణంగా ఇవి కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోనే చేరుతున్నారు. అధికారాలను అనుభవిస్తున్నారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు నేరచరితుల పేర్లను బయటకూడా పెట్టాయి. అయితే వారికి ఆయా పార్టీలు టిక్కెట్లు ఇవ్వలేకుండా ఉండలేకపోయాయి. ఈ విషయంలో గతంలో ఆనాటిముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్ ఎన్నికల సభల పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్‌జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో 'మీరు సారా రాజులకు, నేరచరితులకు ఎందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ఎన్టీఆర్‌నే సూటిగా ప్రశ్నించాడు. ఏమి చేయమంటావ్ బ్రదర్ వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలని శకీమని సమాధానం ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులో లేదోకానీ తమ పార్టీతరపున అక్కడ పోటీ చేసేవారు దుష్టులు అనేది తేల్చేశారు. ఇది ఆయన పక్కన వేదికపై కూర్చున్న కొందరికి చాలాఇబ్బంది కలిగించింది. కానీఇదివాస్తవం. ఇలా ఒకరిని చూసి ఒకరు నేరచరితులను రంగంలోకి దించుతున్నారు. మరోపక్క నేరచరితుల నినాదం కేవలం తమప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లో వారిని రానీయకుండా నిలువరించలేకపోతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా అంతసమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. రాజకీయ ఒత్తిడికి లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆనాటి ఎన్నికల కమిషనర్ టి.ఎన్ శేషన్ చేతల్లో చేసి చూపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజవేయలేదు. కానీ ఆ తర్వాత ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత తగ్గిపోయింది. ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం. ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏది ఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజా స్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు. ●

# ఉన్నత విద్యలో మహిళా చైతన్యం

ఎం. చిరంజీవి

ఒకప్పుడు మహిళలను పాఠశాలకు, కళాశాలకు పంపాలంటే భయపడేవారు. ఇంటి నుండి గడప కూడా దాటనిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు పాఠశాలలకు, కళాశాలకు పంపిస్తూ, వారి ఉన్నత భవితవ్యం కోసం పాటుపడుతున్నారు తల్లిదండ్రులు. తన కూతురు ఉన్నత విద్యను అభ్యసిస్తేచాలు మానసికంగా ఎంతోఎదుగుతుందని అనుకుంటున్నారు. అందుకే మహిళలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో అడ్మిషన్లు తీసుకొని మరీ, చదివించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. సమైక్య రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యతకొరవడింది. రాష్ట్రంలో మహిళా ప్రాధాన్యత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది తెలంగాణ రాష్ట్రప్రభుత్వం. అందులో ఉన్నత విద్యకోసం అనేక పాఠశాలలో కళాశాలలో అధికసంఖ్యలో మహిళలే అడ్మిషన్ పొంది, మంచి మార్కులతో విజయాలు నమోదు చేస్తున్నారు. అమ్మాయిలకు ఉన్నత విద్య, దాని ద్వారా లభించే ప్రయోజనాలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. దీనికి ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రుల్లో నిరక్షరాస్యులసంఖ్య ఎక్కువ. ఆడపిల్లలకు అంత చదువులు ఎందుకు. ఎంత చదివినా పెళ్లి చేసి పంపడమే కదా అనే అభిప్రాయం నేటికీ కొంతమందిలో ఉంది. ఇలాంటి అభిప్రాయం పోగొట్టాలి. ఆడపిల్లలకు విద్యతో లభించే ప్రయోజనాలు తెలియచేయాలి. ప్రస్తుతం పలు రంగాల్లో ఉన్నతస్థానాల్లో రాణిస్తున్న మహిళల్లో చాలా మంది మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే. వీరినే స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందడుగు వేయాలి. రాష్ట్రంలో ఉన్నతవిద్య అడ్మిషన్లలో మహిళలే పొందారు. డిగ్రీ, పిజి వంటి వృత్తివిద్యాకోర్సుల్లో 2019-20విద్యాసంవత్సరానికి పిజి కోర్సుల్లో 81,042 మంది పురుషులు, 1,03,478 మంది మహిళలు ప్రవేశాలుపొందారు. డిగ్రీకోర్సుల్లో 5,19,501 మంది పురుషులు, 5,59,280 మంది మహిళలు. సర్టిఫికెట్ కోర్సుల్లో 923 మంది పురుషులు, 1,290 మంది మహిళలు చేరారు. ఇప్పుడు2020-21లో మహిళల అడ్మిసన్ల సంఖ్య 4.5 శాతం పెరిగింది. 2013-14 నుంచి పురుషుల ఎన్‌రోల్‌మెంట్ క్రమంగా తగ్గుతుండగా మహిళల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతున్నది. తాజాగా ఏఐఎస్‌హెచ్‌ఈ సర్వే గణాంకాల ప్రకారం ఉన్నత విద్యలో మహిళల సంఖ్య దాదాపు యాభై శాతానికి చేరింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే అధిక శాతం మంది సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లోనే చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. కాబట్టి ఇంజినీరింగ్, టెక్నికల్, మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ అమ్మాయిల సంఖ్య మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలి. సొంతఊర్లో కాలేజీ లేకపోవడంతో దూర ప్రాంతంలోని కళాశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు తమ ఆడపిల్లలను కో-ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చేర్పించే విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఆందోళన పోగొట్టే విధంగా అన్ని వర్గాలు కృషి చేయాలి. నేటికీ మన సామాజిక పరిస్థితుల్లో అమ్మాయిలకు వివాహం చేయడమే తమ తొలి ప్రాధాన్యంగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు చేస్తున్న మహిళలు కూడా పెళ్లి చేసుకున్న తర్వాత పలు కారణాల వల్ల కొలువులకు స్వస్తి పలుకుతున్నారు. ఇది సరికాదు. ●

# మోసపోతున్న మదుపుదారులను ఆదుకునేదెవరు?

బి. లలితానంద ప్రసాద్

అదానీ ఎఫ్‌పిఓ (ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్) ఎపిసోడ్ ముగిసినట్లు కనిపిస్తుంది. కానీ దీనివలన రేకెత్తిన ప్రశ్నలకు మాత్రం ముగింపు ఉన్నట్లు కనిపించడం లేదు. అన్ని రంగాల్లో లాగానే కార్పొరేట్ రంగంలో తెరవెనుక జరిగే రకరకాల తంతులకు ఇది తాజా తార్కాణం. అనేక కంపెనీలు ఆయా నిబంధనలకు నియమాలకు లోబడి ఎఫ్‌పిఓల ద్వారా పబ్లిక్ ఆఫరిస్తాయి. ఇది అన్నివిధాలా తొలి పబ్లిక్ ఆఫర్ లాంటిదే. అయితే అప్పటికి కంపెనీ వాటాలు స్టాక్ఎక్స్ఛేంజిలో లిస్ట్ అయి ఉండవు. ఈ తొలి, మలి మూలధన పెంపుని కంపెనీలు పలు విధాలుగా ఉపయోగించుకుంటాయి. అది నూతన సాంకేతిక కొనుగోలుకు లేక ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు లేక నూతన ఉత్పత్తుల విస్తరణకు లేక నూతన ప్రాజెక్టులకు లాంటి వాటికి ఉపయోగిస్తారు. ఈమూలధనం పెంపుద్వారా వారికి అదనపు రుణం ఆయా బ్యాంకుల ఆర్థిక సంస్థల నుండి పొందే సదుపాయం ఉంటుంది. ఈ సదుపాయం ద్వారా ఆయా కంపెనీలు పొందేదంతాపరోక్షంగా ప్రజల సొమ్ము. సాధారణంగా వీటి గురించి ఆయా లావాదేవీలు చేసేవారు తప్ప ఇతరులు ఎవరు అంతగా పట్టించుకోరు. కానీ అదానీ ఈ ఎఫ్‌పిఓని వెనక్కితీసుకోవడంతో అందరి దృష్టి దీనిపై మరలింది. అందుకు తగిన నేపథ్యం అప్పటికే ఏర్పడి ఉంది. అది అన్నివిధాలా ప్రేరితమైన, వారి గ్రూపుషేర్ల మార్కెట్లో కుప్పకూల దానికి కారణమైన హిండెన్‌బర్గ్ రిపోర్టు పలు రూపాల విశ్వవ్యాప్త ప్రకంపనలు సృష్టించింది. ఈ ఉదంత అనంతరం తిరిగి మార్కెట్లో వారి షేర్లు క్రమంగా కోలుకుంటున్నా, మన ఆర్థికమంత్రి దీని ప్రభావం ఆర్థిక రంగంపై ఏమాత్రం లేదన్నా, అంతర్జాతీయంగా విలువ కోల్పోయిన వారి బాండ్లు తిరిగి పుంజుకుంటున్నట్లు కనిపిస్తున్నా, దేశ ప్రతిష్ట ఆ గ్రూపు సంస్థలప్రతిష్టతోపాటు మసకబారించిందనేది కాదనలేని వాస్తవం. కోల్పోయిన ప్రతిష్ట, విశ్వసనీయత పునరుద్ధరణకు, మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందేందుకు, ఇప్పటికే తమ గ్రూపు సంస్థలలో వివిధ రూపాలలో ఆర్థిక లావాదేవీలు గల ప్రభుత్వ సంస్థలలో తమ పరపతి తగ్గకుండా ఉండేందుకు, పబ్లిక్ నుండి పెట్టుబడులు రాబట్టేందుకు లాంటివి ఈ ఉపసంహరణకు తెరవెనుక కారణాలు. ఒకసారి కోల్పోయిన మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందడం అంత సులువు కాదని వారికి తెలియనిది కాదు. ఇంతేకాక ఈ ప్రయత్నంలో భాగంగా వారు తాము తాకట్టు పెట్టి రుణాలు పొందిన షేర్లు దాదాపు తొమ్మిది వేలకోట్ల రూపాయలు చెల్లింపునకు గడువు మార్చి చివరి వరకు ఉన్నా ముందుగానే చెల్లించడానికి సంసిద్ధులు అవ్వడం గమనార్హం. దీనిబట్టి వారు ఎంతపటిష్టంగా ఉన్నది ప్రపంచానికి చెప్పదలిచారు. అయితే రిటైల్ ఇన్వెస్టర్లలో 12శాతం, సంస్థ ఉద్యోగులలో 55 శాతం మాత్రమే కేటాయించిన షేర్లని వినియోగించుకోవడంలో వారి సంస్థ పట్ల వారికి నమ్మకం ఏ రీతిలో ఉందో తెలుస్తుంది. పైగా ఈ ఇష్యూ గడువులోపు పూర్తి కాగలిగిందంటే




అది కృత్రిమంగా చేసిందనేది విమర్శలకు మాటల్ని ఈ పరిణామాలు ధ్రువపరుస్తున్నాయి. ఇందులో కీలకపాత్రధారులుగా వీరికే చెందిన ఎలారా కేపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మోనార్క్ నెట్‌వర్క్ కేపిటల్ అనే సెల్ కంపెనీలను వారి నిర్వాహకాలను ప్రస్తావిస్తున్నారు. అన్నింటిని మించి అదానీ 418 పేజీల సమాధానాలు ఇచ్చినా ఇంకా 63 ప్రశ్నలకు ఎలాంటి బదులు లేదంటున్నారు రీసెర్చ్‌వారు. ఇక అదానీ, ప్రధానుల అన్యోన్యత జగద్వితం. కొన్నిదేశాలు సైతం అధికారికంగానే దీన్ని ధృవీకరించడం బహిరంగ రహస్యం. ఎవరి వెనుక ఎవరెవరు ఉన్నది ఎవరికి ఎవరు చెప్పనవసరం లేదు. ఒకే సంస్థ గొడుగు కింద ఉండే వివిధ కంపెనీలు ఆ గ్రూపుకు చెందిన హోల్డింగ్ కంపెనీకి చెందుతాయి. అవి అంతర్గతంగా పరస్పరం సహకరించుకుంటాయి. అవసరమైనప్పుడు ఆపత్కాలంలో కావాల్సిన నిధులు సమకూర్చుకుంటాయి. సర్దుబాటు చేసుకుంటాయి. వాటి అంతర్గత లావాదేవీలు ఎన్ని నియంత్రణలు ఉన్నా లోపాయికారీగా జరగకూడనివి అన్నీ జరుగుతూనే ఉంటాయి. ఇక ఇవన్నీ ఒకే కుటుంబానికి చెందినవి అయితే వారి పోకడలు ఇకచెప్పనక్కర్లేదు. కార్పొరేట్ రంగంలో ఈ అనారోగ్య దుష్పరిణామాల కారణంగా పెద్దలంతా బాగానే ఉంటారు. ఈ పరిణామాలు కారణంగా విపరీతంగా నష్టపోయిన అమాయక మదుపుదారులంతాఏమైపోవాలి? వారి గోడు ఎవరికి పడుతుంది? అందులో వీరు గత రెండు సంవత్సరాలలో ఐదారు దశాబ్దాలలో ఎన్నడూలేనంతగా రెట్టింపునకు మించి దాదాపు ఏడుకోట్లకుపైగా ఉన్నారు. గతంలో హర్షద్ మెహతా, కేతన్ పరేక్ కారణంగా ఎందరో బలయ్యారు. అనేక కుటుంబాలు బజారుపాలయ్యాయి. మరి ఇప్పుడు ఎందరెందరు ఏయే రూపాల్లో మౌనరోధనలో కకావికలమయ్యారో తెలియదు. ఎంతకాలం ఇవి ఇలా కొనసాగాలి? అసలు ఎఫ్‌పిఓకి వెళ్లాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? దానికి సంబంధించిన సమస్త అనుమతులు నియంత్రించే సంస్థలనుండి వారి నియంత్రణనిబంధనల ప్రకారమే పొంది ఉండాలి. రాబోవుకాలంలో ఎలా వినియోగించదలచినది కాలప్రణాళిక ప్రకారం సవివరంగా పొందుపరిచి ఉంటారు. దీని సమర్థనకు, సద్వినియోగాల హామీకి ప్రాతిపదికగా గతంలో వారి పనితీరును, సామర్థ్యాన్ని, ఫలితాలు, పురోగతి లాంటి గత వాస్తవిక వివరాలతో సంబంధితులని సంతృప్తి పరుస్తారు. ఇవన్నీ సహజంగా ఎవరి విషయంలోనైనా జరిగేవి. జరగాల్సినవి. జరుగుతున్నవి కూడా. వీటిసమగ్ర సమాచారం మీడియాలోనూవిస్తృతంగా వస్తుంటుంది. అన్ని స్థాయిలలో మదుపుదారులు వాటిని పూర్తిగా విశ్వసించి తమ కష్టార్జితాన్ని వీటిలో పెట్టుబడిగా పూర్తి నమ్మకంతో పెడుతుంటారు. సత్ఫలితాలు ఆశిస్తారు. వారు చదివింది, చూసింది, విన్నది సంపూర్ణ సత్యంగాభావించి నిశితంగా ఉంటారు. ఇలాంటి అనూహ్య ఉపద్రవాలప్పుడు తలకిందులు అయిపోతారు. తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతింటారు. ఒకవేళ ఎఫ్‌పిఓను రద్దు చేయడం ద్వారా వీరందరికీ, సభ్యసమాజానికి ఎలాంటి సందేశం అందుతుంది? ఈమొత్తాన్ని వెనక్కి ఇవ్వడం ద్వారా వారికి సేకరించిన సొమ్ము అవసరం లేదనేకదా! దీని ప్రమేయం లేకుండా నేతమ వ్యాపారవిస్తరణ కార్యక్రమాలు జరుపుకోగలమని తెలపటమే కదా! తెలివైనవారి దగాలకు మోసాలకు అమాయకులు ఇంకెంతకాలం బలికావాలి? వీటికి ముగింపు ఎప్పటికో. ●

## మరో ఇద్దరు సుప్రీం న్యాయమూర్తుల నియామకం..
## పూర్తిస్థాయికి చేరిన న్యాయమూర్తుల సంఖ్య



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జడ్జిల నియామకానికి కొలీజియం చేసిన రెండు సిఫార్సులకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్ సుప్రీం కోర్టు న్యాయ మూర్తు లుగా నియ మితులైనట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. రాజ్యాంగంలోని నిబంధన ప్రకారం రాష్ట్రపతి అలహా బాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్ కుమార్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించారు. వారికి శుభాకాంక్షలు అని రిజిజు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 31న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం ఈ ఇద్దరు జడ్జిల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనలను అంగీకరించిన కేంద్రం రాష్ట్రపతికి సిఫార్సు చేయగా ప్రథమ పౌరురాలు ఆమోదం తెలిపారు. త్వరలోనే వీరిద్దరు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరి నియామకంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయ మూర్తుల సంఖ్య పూర్తిస్థాయికి చేరింది. అయితే ఈ ఏడాది మే నుంచి జులై మధ్య ఆరుగురు న్యాయ మూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. హైకోర్టు జడ్జిల పదోన్నతుల విషయంలో జరుగుతున్న జాప్యంపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల పలుమార్లు కేంద్రంపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గతేడాది డిసెంబరులో చేసిన కొలీజియం సిఫార్సులను ఇటీవల కేంద్రం ఆమోదించింది. దాదాపు రెండు నెలల తర్వాత ఆ అయిదుగురు న్యాయ మూర్తులను సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమిస్తూ ఫిబ్రవరి 4న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవలే వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో తెలుగు రాష్ట్రానికి చెందిన జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్‌కుమార్ కూడా ఉన్నారు.

# ఐదు ఖండాల్లోని 40 దేశాలపై చైనా నిఘానేత్రం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** అయిదు ఖండాల్లోని సుమారు 40 దేశాలపై నిఘా పెట్టేందుకు చైనా సైన్యం తలపెట్టిన బెలూన్ ప్రాజెక్టును అడ్డుకుని, కఠిన చర్యలు తీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్లు ఆ దేశ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో బైడెన్ ప్రభుత్వం ఇప్పటికే చర్చలు ప్రారంభించిందని, వారి అనుమానాలు నివృత్తి చేసేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు. ఈ బెలూన్‌లను చైనా ఖచ్చితంగా నిఘా కోసమే ఉపయోగించిందని ఇప్పటికే రుజువైందని ఆయన స్పష్టం చేశారు. బెలూన్‌ను రూపొం దించిన సంస్థతో చైనా సైన్యానికి పూర్తి సంబంధాలున్నాయని తెలిపారు. అమెరికాతో పాటు ఇతర దేశాలపై ఎగిరిన తమ బెలూన్‌ల వీడియోలను ఆ సంస్థ తమ సైట్‌లో కూడా పెట్టు కుంటుం దన్నారు. మరోవైపు భారత్, జపాన్ తదితర దేశాలపై నిఘా వేసేందుకు చైనా పెద్ద బెలూన్ పటాలాన్ని నిర్వహిస్తోందని భద్రతా నిపుణులు వెల్లడించినట్లు వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. తాజా ఘటనలో అమెరికా కూల్చేసిన చైనా బెలూన్ పొడవు 60 మీటర్లు ఉండగా, దాని పేలోడ్ ఏకంగా విమానం పరి మాణంలో ఉందని విశ్వస నీయ వర్గాలు వెల్లడించాయి. సమాచార సేకరణకు యాంటెన్నాలు, విద్యుదు త్పతికి సౌర పలకలు భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. చైనాకు చెందిన నిఘా బెలూన్‌లు అమెరికా గగనతలంలోకి వచ్చిన ఘటనలు గతంలోనూ నాలుగు నమోదయ్యాయని పెంటగాన్ వెల్లడించింది. అమెరికా ఆరోపణలను చైనా మరోసారి ఖండించింది. తమపై జరుగుతున్న సమాచార యుద్ధంలో భాగంగానే ఈ విమర్శలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఒక్కరితోనూ ఘర్షణ పడే దేశంగా చైనా తయారయిందని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి ఆరోపించారు. ఇది ఆ దేశ ప్రజలకు మంచిది కాదని హితవు పలికారు. దేశ వాణిజ్య అవసరాలను పరిరక్షించుకునే క్రమంలో పాశ్చాత్య దేశాలతో ఘర్షణ పడేందుకు ఉన్న పరిమితులను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గుర్తించారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. తాజా బెలూన్ ఘటన నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై ఆయన ఓ ముఖాముఖిలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ బెలూన్ ఘటన ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతుందా? అని ప్రశ్నించగా అలాంటిదేమీ ఉండదన్నారు. జిన్‌పింగ్ చాలా క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని తట్టుకునే సామర్థ్యం ఆయనకుందని తెలిపారు.



## అసెంబ్లీలో పాత బడ్జెట్ చదివిన రాజస్థాన్ సిఎం!

**జైపూర్, ఫిబ్రవరి10:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాత్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అసెంబ్లీలో గందరగోళానికి దారి తీసింది. ఆయన గతేడాది పద్దులోని విషయాలనే ఈసారి కూడా చదవడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దాదాపు ఎనిమిది నిమిషాల పాటు ఆయన గత ఆర్థిక సంవత్సరానికి చెందిన గణాంకాలనే చదివారు. కాంగ్రెస్ మంత్రి ఒకరు ఈ తప్పిదాన్ని గుర్తించి ప్రసంగాన్ని ఆపించారు. సిఎం అశోక్ గెహ్లాత్ వద్దే ఆ ఆర్థిక శాఖ కూడా ఉంది. ఈ క్రమంలో ఆయనే అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ ప్రతులను చదవడం ప్రారంభించిన ఆయన పాత పథకాలు, గత ఏడాది అమలు చేసిన పట్టణాభివృద్ధిప్రణాళికలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మంత్రి మహేష్ జోషి ఈ విషయాన్ని గుర్తించి సిఎంకు తెలియజేశారు. ఈ పరిణామంతో బిజెపి సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొత్త పద్దులోని విషయాలు లీక్ అయ్యాయా? అని నిలదీశారు. దీంతో సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఎనిమిది నిమిషాల పాటు సిఎం పాత బడ్జెట్‌ను చదివారు. ఇలా జరగడం చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. నేను సిఎంగా ఉన్నప్పుడు ఒకటికి రెండు సార్లు ప్రతులను పరిశీలించుకునేదాన్ని. ఇలా పాత బడ్జెట్‌ను చదివేవారి చేతిలో రాష్ట్రం ఎంత సురక్షితంగా ఉంటుందో మీరే ఊహించుకోగలరు అని మాజీ సిఎం వసుంధరారాజే విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అవుతుందని, గెహ్లాత్ క్షమాపణలు చెప్పాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై ఆయన ట్విటర్ వేదికగా స్పందించారు. నేను చదువుతున్న ప్రతులకు, మీ చేతిలో ఉన్న ప్రతుల్లోని అంశాలకు తేడా ఉంటే మీరు లేవనెత్తాలి. ఆ పాత పత్రాలను చూసుకునేందుకు తెచ్చాను. ఇక్కడ ఎలాంటి లీక్ జరగలేదు. బిజెపి తన చెత్త రాజకీయాలకు బడ్జెట్‌ను కూడా వదిలిపెట్టదని దీన్ని బట్టి తెలుస్తోంది. రాజస్థాన్ అభివృద్ధికి ఒకే ఒక్క అవాంతరం బిజెపి మాత్రమే అని తనపై వచ్చిన విమర్శలను తిప్పికొటారు. నిరసనల కార్యకలాపాలు తిరిగి ప్రారంభ మయ్యాయి.

# 21 వేలు దాటిన భూకంప మృతులు

## టర్కీలో 17,674..సిరియాలో 3,377మంది మృతి
## ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సాయం
## సిరియాకు డబ్ల్యూహెచ్ఒ చీఫ్ టెడ్రోస్ అధానమ్

**అంకారా, ఫిబ్రవరి 10:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య 21 వేలు దాటింది. వరుస ప్రకంపనల వల్ల ఈ రెండు దేశాల్లో వేలాది భవనాలు నేలమట్టమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం శిథిలాల కింద చిక్కుకున్నవారిని బయటకు తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారత్‌సహా 20కి పైగా దేశాల నుంచి సహాయక బృందాలు ఆ రెండు దేశాలకు చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. శిథిలాలను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. దాంతో, మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. భూకంపం సంభవించి మూడు రోజులు గడవడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఇంకా ఎంతమంది బతికి బయటపడ్తారనేది అనుమానాస్పదమే. భూకంపం సంభవించి గురువారం ఉదయానికే 72 గంటలు(మూడు రోజులు) గడిచిపోయాయి. భూకంపం సంభవించినపుడు మూడు రోజుల వ్యవధిలో శిథిలాల కింద చిక్కుకొని బతికి ఉన్నవారిని 90 శాతంమేర సజీవంగా బయటకు తీసే వీలుంటుంది. మూడు రోజుల తర్వాత శిథిలాల కింద ఉన్నవారికి తాగునీరు, ఆహారం అందించాలి. లేదంటే వారు బతికే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. మరోవైపు భూకంపం తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ఇంకా ప్రకంపనలు వస్తున్నాయని, మంచు కురుస్తోందని..దాంతో, సహాయక చర్యలకు ఒకింత ఆటంకం కలుగుతోందని పరిశీలకులు తెలియజేస్తున్నారు. శుక్రవారానికి టర్కీలో మృతుల సంఖ్య 17,674కు, సిరియాలో 3,377కు చేరుకుంది. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తంమీద 21,051మంది చనిపోయారు. శిథిలాల తొలగింపు పూర్తయితేగాని మృతుల సంఖ్యపై స్పష్టత వస్తుంది. అయితే, రోజులు గడిచేకొద్దీ సజీవంగా బయటపడేవారు తక్కువే ఉంటారని భావిస్తున్నారు. దాంతో,వీలైనంత వేగంగా సహాయక చర్యలు కొనసాగించేందుకు నిపుణులైన సిబ్బందిని భూకంప ప్రాంతాలకు పంపిస్తున్నారు. గాయపడిన వారి సంఖ్య ఇంకా అధికంగానే ఉంది. ఒక్క టర్కీలోనే వీరి సంఖ్య 70 వేలు దాటింది. శిథిలాల కింద చిక్కుకున్న ఓ 20 యేళ్ల విద్యార్థిని వాట్సప్ సందేశం కాపాడింది. తూర్పు టర్కీలోని ఓ అపార్ట్‌మెంట్ కూలిపోగా..దాని శిథిలాల కింద చిక్కుకున్న ఆ విద్యార్థి సమయస్ఫూర్తితో సోషల్ మీడియా ద్వారా తన స్నేహితులకు వీడియో సందేశం పంపాడు. అందులో తాను ఏ ప్రాంతంలో ఉన్నది తెలియజేశాడు. ఆ సమాచారాన్ని సహాయక సిబ్బందికి అతని స్నేహితులు చేరవేశారు. దాంతో, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని శిథిలాల నుంచి అతడిని కాపాడింది. కాగా, తన బంధువులు ఇంకా శిథిలాల కిందే ఉన్నారని ఆ విద్యార్థి తెలిపాడు. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన ఈ రెండు దేశాలకు పలు దేశాలు, సంస్థలు సహాయాన్ని ప్రకటించాయి. ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సహాయాన్ని ప్రకటించింది. అత్యవసర మానవతా సహాయం కింద అమెరికా 85 మిలియన్ డాలర్లను ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానమ్ సిరియాకు వెళ్లారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించనున్నారు. భూకంపం ధాటికి టర్కీ దేశం భౌగోళికంగా 5 నుంచి 6 మీటర్లు పక్కకు జరిగి ఉంటుందని భూగర్భ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. భూమి పొరల్లోని టెక్టోనిక్ ప్లేట్స్(ఫలకాలు) తీవ్ర రాపిడికి గురి కావడం వల్ల అలాంటిది సంభవిస్తుందని వారు వివరించారు. సిరియాతో పోలిస్తే టర్కీ భూభాగంలోని ఫలకాలు అధిక ఒత్తిడికి గురయ్యాయని, ఫలితంగా ఆ దేశం కాస్త పక్కకు జరిగిందని ఇటలీకి చెందిన సెసిమాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డొగ్లోని తెలిపారు.





## అసోంకు రావాలని హాలీవుడ్ నటుడు లియోనార్డోకు సిఎం ఆహ్వానం

**గువహటి, ఫిబ్రవరి 10:** టైటానిక్ స్టార్ లియోనార్డో డికాప్రియోకు అస్సాం నుంచి ఆహ్వానం అందింది. తమ రాష్ట్రానికి రావాలని, కజిరంగా పార్క్‌ను సందర్శించాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆహ్వానించారు. అయితే ఈ హాలీవుడ్ నటుడికి, హిమంతకు మధ్య సంభాషణకు కారణం ఒంటికొమ్ము ఖడ్గమృగాలు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సంబంధిత అంశాలపై డికాప్రియో తరచూ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. దాని పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తున్నారు. తాజాగా ఆయన అంతరించే దశలో ఉన్న ఒంటికొమ్ము ఖడ్గమృగాల గురించి ప్రస్తావించారు. వాటి పరిరక్షణ కోసం అస్సాం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. 2000 నుంచి 2021 మధ్య కాలంలో 190 ఖడ్గమృగాలను చంపివేశారు. కొమ్ముల కోసం వీటిని హత్య చేశారు. కజిరంగా నేషనల్ పార్కులో వాటిని వేటాడకుండా చూసేందుకు 2021లో అస్సాం ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ క్రమంలో 2022లో ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని చేరిందని, 1977 తర్వాత ఆ ప్రాంతంలో మొదటిసారి ఒక్క ఖడ్గమృగాన్ని కూడా వేటాడలేదని డికాప్రియో పేర్కొన్నారు. దీనిపై హిమంత స్పందించారు. నటుడి పోస్ట్‌ను షేర్ చేస్తూ వన్యప్రాణులను రక్షించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగం. మన వారసత్వాన్ని కొనసాగించేందుకు మేం అంకితభావంతో ఉన్నాం. మీ మాటలు సంతోషాన్నిచ్చాయి. అస్సాంను ఇక్కడి కజిరంగా పార్క్‌ను సందర్శించాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం అని సిఎం ట్వీట్ చేశారు. ఒంటికొమ్ము ఖడ్గమృగాలు ప్రపంచంలోనే అత్యధికంగా అస్సాంలో ఉన్నాయి. చైనీయులు తమ సంప్రదాయ ఔషధాల తయారీలో ఖడ్గమృగాల కొమ్ములను ఉపయోగిస్తుండగా, వియత్నాంలో ఈ కొమ్ము కలిగి ఉండటం ఒక హోదాగా భావిస్తారు. ఈ కొమ్ములపై మూఢనమ్మకాలు పెరగడంతో అంతర్జాతీయ వీటికి డిమాండ్ పెరిగింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 114, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,862

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,862 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,315మంది కోలుకోగా 1797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతం ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌లు 81,37,253కి చేరారు.



## ఇమ్రాన్‌పై అనర్హత వేటుకు పిటిషన్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తనకు ఓ కుమార్తె ఉన్న విషయాన్ని దాచిపెట్టిన దృష్ట్యా ఆయనపై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలా, వద్దా అనే విషయాన్ని ఇస్లామాబాద్ హైకోర్టు పరిశీలించింది. 2018 ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో ఇద్దరు కుమారులైన సులేమాఖాన్, ఖాసింఖాన్‌ల పేర్లను వెల్లడించిన ఇమ్రాన్ కుమార్తె గురించి మాత్రం చెప్పలేదని పిటిషనరు ఆక్షేపణ తెలిపారు. ప్రాథమిక వాదన తర్వాత ఇమ్రాన్ తరపు న్యాయవాది వినతి మేరకు విచారణను మార్చి ఒకటో తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆమెర్ ఫరూఖ్ ప్రకటించారు. 1995లో జెమీమాఖాన్‌తో ఇమ్రాన్‌కు జరిగిన వివాహం అనంతరం కుమారులు సులేమాన్, ఖాసిం పుట్టారు. ఆ తర్వాత ఈ జంట విడిపోగా జెమీమాకు పుట్టిన టైరియన్‌ను మటుకు తన కుమార్తెగా ఇమ్రాన్ అంగీకరించకపోవడంపై గతంలోనూ వివాదం నడిచింది. ఈ వ్యవహారంలో డిఎన్ఎ పరీక్షకు ఇమ్రాన్ తిరస్కరించడంతో 1997లో కాలిఫోర్నియా కోర్టు టైరియన్‌ను ఇమ్రాన్ కుమార్తెగా ప్రకటిస్తూ డఫాల్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు
## 67.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా ఎరుగుతున్నాయి. వ్యాక్సిన్‌గురించి దాదాపుగా మరిచిపోయిన రోజుల్లో వైరస్ మళ్లీ తన ఉనికిని చాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.79 లక్షలమంది చనిపోయారు. మరో 41,349 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6461మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లకు పైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.04 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 8313 కేసులు తీవ్రస్థాయిలో ఉన్నట్లు తేలింది. రికవరీలు 11.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.66 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.34కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు.

**67.79 లక్షలకు చేరుకున్న మృతులు**

# నవభారత్ రూపకల్పనకు యుపి గ్రోత్ ఇంజిన్!
## గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో ప్రధానిమోడీ



**లక్నో, ఫిబ్రవరి 10:** నవీనభారతావని రూపకల్పనకు ఉత్తరప్రదేశ్ అభివృద్ధిఇంజన్‌లా పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. శుక్రవారం మూడురోజులపాటు లక్నోలోజరిగే గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సును ప్రారంబించి అనంతరం ప్రసంగించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌తోపాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాలను బీమారుగా ప్రకటించేవారని ఇపుడు ఉత్తరప్రదేశ్ సుస్థిర అభివృద్ధిపథంలో మరింత ముందుకు శరవేగంగా కదులుతున్నదన్నారు. బీమారు రాష్ట్రాల్లో బీహార్, మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లను బీమారు రాష్ట్రాలుగాపిలిచేవారు. గతంలో ఈరాష్ట్రాల్లోకుంభకోణాలు వెల్లువలా చోటుచేసుకున్నాయని, దీనితోప్రజల్లో నిరాశావాదంపెరిగిపోయిందని, ఇపుడు అదే రాష్ట్రంలో అభివృద్ధినిచూసి ప్రజలు సైతం సంతోషిస్తున్నారన్నారు. సంస్కరణలపరంగా యుపి ఎంతో ముందంజలో ఉందన్నారు. పెట్టుబడులకు ప్రపంచంలో భారత్ ఒపుడు ఒక మంచి కేంద్రంగా మారిందని, దేశం శరవేగంగా అభివృద్ధిచెందడంలో యుపి పాత్ర కీలకంగా ఉందని, విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆలోచనా విధానం, అనుసరణ వైఖరి, పాలకకుల తీరును బట్టి ప్రజలు సానుకూలధృక్పథంతో ఉన్నారని, అలాగే పారిశ్రామిక వేత్తలుసైతం ముందుకువస్తున్నారన్నారు. గడచిన ఐదారేళ్లలో ఉత్తరప్రదేశ్ ఎంతో ముందంజలో ఉందన్నారు. అంతకుముందు యుపిలో పెట్టుబడులు వృధా అని భావించేవారని, ఇపుడు ఇదే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం మంచిదన్న భావనకు ఇన్వెస్టర్లు పారిశ్రామికవేత్తలు వచ్చారన్నారు. సులభశైలి వాణిజ్య విధానంలో ఉత్తరప్రదేశ్‌లో ఎంతోఅనువైన వాతావరణాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించిందన్నారు. సుపరిపాలనకు పెట్టిందిపేరుగా యుపి నిలిచిందని, శాంతిభద్రతలు, శాంతియుత వాతావరణం, రాజకీయ సుస్థిరతకు యుపి మారుపేరుగా నిలిచిందన్నారు. ఇటీవలికాలంలోనే మౌలికవనరులను అభివృద్ధిచేసామని, విద్యుత్‌నుంచి కనెక్టివిటీవరకూ యుపిలో అన్ని రంగాల్లోను అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. దేశంలో ఒక్క యుపిలోనే ఐదు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులున్నాయని గుర్తుచేసారు. భారత్ అభివృద్ధికి ఆరోగ్యం, విద్య, హరిత వృద్ధి, సామాజిక మౌలికవనరులు వంటివి కీలకమని, ఇన్వెస్టర్లకు ఇక్కడ పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్‌లోపెట్టుబడులు పెడితే పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లకు ఎంతో లబ్దిచేకూరుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సామాజిక, ఇతర మౌలికరంగాల అభివృద్ధి, డిజిటల్ ఇన్‌ఫ్రా వంటివి యుపికి ఎంతోమేలుచేసాయన్నారు. రాష్ట్రంలోని వస్త్రపరిశ్రమ, ఉత్పత్తిరంగం, వ్యవసాయం, రవాణా, డిజిటల్ క్లస్టర్లు తోపాటు డైరీ, ఆహారశుద్ధి, మత్స్యపరిశ్రమల్లో పెట్టుబడులకు ఎన్నో అవకాశాలున్నాయని యుపి అభివృద్ధి కథానికకు ఇన్వెస్టర్లు భాగస్వాములు కావాలని మోడీ పిలుపునిచ్చారు. అంతకుముందు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితి ఎంతో మెరుగుపడిందని, యుపిలో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించిందన్నారు. 18వేల ఎంఒయులు ఇప్పటివరకూ జరిగితే వాటిలో 32 లక్షలకోట్ల పెట్టుబడులకు ఒడంబడికలున్నాయన్నారు. ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలకోసం నివేశ్‌మిత్ర కొత్తపోర్టల్‌ప్రారంభించామని, 406 సేవలు, 33 విబాగాలకు సంబంధించి విధానాలు వంటివాటిని మొత్తం పొందుపరిచిటన్లు తెలిపారు. 25 విభిన్నరంగాల వివరాలను కూడా పొందుపరిచామన్నారు. రాష్ట్రంనుంచి ఎగుమతులు గడచిన ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికి అత్యధికప్రాధాన్యతనిచ్చి ఒదని, వ్యాపార వాణిజ్యరంగాలకు విభిన్న సడలింపులు తెచ్చిందన్నారు. దేశంలో కొనసాగిన అసమర్థ లౌకికతత్వం వల్లనే ఇప్పటివరకూ రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రాలేదని, పరిశ్రమలు స్థాపించలేకపోయారని విమర్శించారు. గతంలో పాత, అసమర్థ, కాలంచెల్లిన నిబంధనలు పారిశ్రామికరంగానికి చేటుతెచ్చాయని, ప్రస్తుతం అవేమీ లేవని రెడ్‌టేపిజంనుంచి పరిశ్రమలకు రెడ్‌కార్పెట్‌వేస్తున్నట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు.

## బడ్జెట్ సమావేశాల నుంచి కాంగ్రెస్ మహిళా ఎంపి సస్పెన్షన్



**గన్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ పార్లమెంటుసభ్యురాలు రజని అశోక్‌రావ్‌పాటిల్‌ను బడ్జెట్ సమావేశాల ఎముగిసేంత వరకూ రాజ్యసభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు సభాఛైర్మన్ జగదీప్‌థంకర్ ప్రకటించారు. సభా కార్యకలాపాలు, రాజ్యసభలో ప్రధాని ప్రసంగాన్ని విడియోచిత్రీకరించి నందుకుగాను ఆమెను సస్పెండ్‌చేస్తున్నట్లు థంకర్ వెల్లడించారు. అంతకుముందురోజే థంకర్‌సభలో మాట్లాడుతూ ఎవరైనా సభా కార్యక్రమాలను చిత్రీకరిస్తే వారిపై పార్లమెంటుచట్టాలప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా సభ్యులు తమతమ అభిప్రాయాలు చెప్పుకోవచ్చని అన్నారు. ఆ తర్వాత రజనిపాటిల్‌ను బడ్జెట్‌సమావేశాలు ముగిసేంతవరకూ సస్పెండ్‌చేసేవిధంగా తీర్మానం ఆమోదించారు. ఈలోపు పార్లమెంటరీ హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణ నివేదిక ఇస్తుందని థంకర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన సభా కార్యక్రమాలను విడియో తీయడం అంటే చట్టాన్ని అతిక్రమించడమేనని, ఎంపి సభా హక్కులను ఉల్లంఘించి వ్యవహరించారని అనైతిక చర్యలకు పాల్పడినట్లు థంకర్ పేర్కొన్నారు. అందువల్లనే సభా చట్టాలప్రకారం ఆమెపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. సభా హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణచేస్తుందని, అప్పటివరకూపాటిల్‌ను సస్పెన్షన్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ఎలాంటి బయటి ఏజెన్సీలకు అప్పగించడంలేదని, పార్లమెంటు పవిత్రతను కాపాడే చర్యల్లోభాగంగానే హక్కుల కమిటీ దర్యాప్తునకు ఆదేశించినట్లు జగదీప్‌థంకర్ వెల్లడించారు.

## ఆరుదేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్ సడలింపులు
## ఎయిర్‌సువిధ పోర్టల్‌లో స్వీయధృవీకరణ తప్పనిసరి
## కేంద్ర ఆరోగ్యశాఖ తాజా మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కరోనా వైరస్ కేసులు దేశంలో స్వల్పంగా నమోదవుతున్నప్పటికీ జాగ్రత్తలను మాత్రం విస్మరించకూడదని కేంద్రం హెచ్చరికలుచేస్తోంది. అయితే కొన్ని దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు కొవిడ్ ఆర్టీపిసిఆర్ చట్టం తప్పనిసరి అన్న నిబంధనలను సడలించింది. ఎయిర్‌సువిధ పోర్టల్‌లో వారు స్వీయ ఆరోగ్యధృవీకరణను పొందుపరచాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టంచేసింది. ఈనెల 13వ తేదీనుంచి ఈ సడలింపులు అమలులోకి వస్తాయి. చైనా, హాంకాంగ్, జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, థాయిలాండ్ దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులు ఇకపై ఎయిర్‌సువిధ పోర్టల్‌లో ఆరోగ్యధృవీకరణను ఇవ్వాల్సి ఉంటుందని కేంద్రం తాజా నిర్ణయాన్ని ప్రకటించింది. ఈదేశాల్లో కరోనా కేసులు గణనీయంగా తగ్గుతున్నట్లు నివేదికలున్నందున విదేశీ ప్రయాణీకులకుసైతం కొంతమేర సడలింపులు ఇస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ తెలిపారు. గడచిన 28 రోజులుగా ఈ దేశాలనుంచి వస్తున్న నివేదికలను పరిశీలించిన కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. రోజుకు వందకేసులకంటేతక్కువ నమోదవుతున్న దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు మాత్రమే ఈ సడలింపులు వర్తిస్తాయని తెలిపింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజా స్థితిగతుల నివేదికల ఆధారంగాచూస్తే 89శాతం కొత్తకేసులు తగ్గుముఖం పట్టాయని, గడచిన 28 రోజులుగా ఇదే కనిపించినట్లు డబ్ల్యూహెచ్ఒ స్పష్టంచేసిందన్నారు. కేసులు తగ్గుముఖం పడుటతున్నందున కొన్ని దేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్‌నను తప్పనసరి నిబంధనలను సడలింపులు ఇస్తున్నట్లు రాజేష్‌భూషణ్ తెలిపారు.



మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్ యువతి ఆషా మాలవియకు జ్ఞాపికను అందజేస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో శిక్షణ విభాగం ఐజి తరుణ్‌జోషి ఉన్నారు

### మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా

## మధ్యప్రదేశ్ యువతి దేశవ్యాప్త సైకిల్‌యాత్ర

### డిజిపి అంజనీకుమార్ అభినందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్‌కు చెందిన ఆషా మాలవియ అనే యువతి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 45 వేల కిలోమీటర్ల దూరం మేరకు చేబట్టిన సైకిల్‌యాత్ర శుక్రవారం తెలంగాణాలో ప్రవేశించింది. ఈ సందర్భంగా ఆషామాలవియను డిజిపి అంజనీకుమార్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆషామాలవియ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు ఎనిమిది రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర పూర్తి చేశానని, తొమ్మిదో రాష్ట్రం తెలంగాణా అని ఆమె తెలిపారు. తన యాత్ర కేవలం మహిళా భద్రత గురించి సమాజానికి తెలియచెప్పడం, మాదకద్రవ్యాలకు యువతను దూరం చేయడమని ఆమె తెలిపారు. ఒక మంచి ఆశయంతో సైకిల్‌యాత్ర చేబట్టిన ఆషాను డిజిపి అంజనీకుమార్ అభినందించి ఆమెకు జ్ఞాపికను అందజేశారు. ఆమె యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా పోలీసు శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి కూడా పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### రైతు బలవన్మరణం కేసు విచారణలో

# జాప్యం ఎందుకు?

### సూసైడ్ నోట్ ఆధారంగా నిందితులను అరెస్టు చేయాలి

### జలపతిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు

### ఎక్స్‌గ్రేషియా అందజేయాలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కుటుంబంలో ముగ్గురు మృతి చెందినా ప్రభుత్వం గాని, పోలీసులు గానీ, ఆధారాలు ఉన్నప్పటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు జలపతిరెడ్డి అతని ఇద్దరి కూతుర్ల బలవన్మరణం రాష్ట్రాన్ని కుదిపివేసిన జగిత్యాల జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వేదిస్తున్నారని పేర్కొన్నారు. ఒక న్యాయవాది వృత్తిలో ఉండి న్యాయం చేయలేక రైతు ఆర్థికంగా కృంగి కృశించి పోవడం వల్లనే తనతో పాటు ఇద్దరు కూతుర్ల బలవన్మరణానికి కారణం అయినా నిందితుల్ని ఇంతవరకు పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు విచారణలో జరిపించడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్‌ను మరణ వాగ్మూలం కింద తీసుకొని నిందితుల్ని అరెస్టు చేయాలని పేర్కొన్నారు. సూసైడ్ నోట్, వీడియో రికార్డు క్లిప్పింగ్ ఉన్నా కూడా నింద ఆరోపించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. పోలీసులను అడిగితే పరిశీలన చేస్తున్నామని నిర్లక్ష్య సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. తక్షణమే నిందితుల్ని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబంలోని ముగ్గురు మృతి చెందినందుకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలాస నందయ్య, రాజేంధర్, రాధా కిషన్, మామిడిపల్లి మైపాల్, గుండా మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా పోరాడుతాం

### ఆత్మాభిమానంతోనే శ్రావణి రాజీనామా చేశారు

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా బిఆర్ఎస్ నాయకుల అహంకారాన్ని త్వరలోనే పాతాళానికి తొక్కి పెడతామని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్‌ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం పరామర్శించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ భోగ శ్రావణి తన ఆత్మాభిమానం కోసమే పదవికి రాజీనామా చేసిందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించినందుకు శ్రావణిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కించపరిచాడని మండిపడ్డారు. గతంలో రాయికల్ మాజీ ఎంపి పడాల తిరుపతిపై కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసిండని అర్వింద్ గుర్తు చేశారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు సైకియాట్రిక్ ట్రీట్మెంట్ అవసరమని, శ్రావణి బిజెపి పార్టీ కానప్పటికీ తమ పార్లమెంట్ బిడ్డ కాబట్టి పరామర్శించామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నేతల అహంకారాన్ని పాతాళానికి తొక్కే సమయం ముందుందన్నారు.

తమ పూర్తి మద్దతు ఇస్తామని, రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని శ్రావణికి భరోసా ఇచ్చారు. తన ఎన్నికల్లో టీఆర్ఎస్ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు కూడా పని చేశారని అందుకే ఒక సోదరుడిగా శ్రావణిని కలిశానని వెల్లడించారు.

# విద్యుత్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలి

### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** విద్యుత్ రాయితీల కింద ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను డిస్కంలకు విడుదల చేయాలని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఒక్క కాళేశ్వరానికి సంబంధించి 3,500 కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నాయని చెప్పారు. శాసనసభలో వివిధ పద్దులపై శుక్రవారం జరిగిన చర్చలో మాట్లాడుతూ 24 గంటల పాటు వ్యవసాయానికి 3ఫేస్ విద్యుత్ ఇస్తున్నామంటున్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేని, ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి 3 ఫేస్ విద్యుత్‌ను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్ర దుర్భర పరిస్థితుల్లో ఉన్న నేతన్న కార్మికులను ఆదుకోవాలన్నారు. పరిశ్రమలకు రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి వాటిని నిలదొక్కుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, ఇళ్ల స్థలాలు, చిన్న పత్రికల ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, తొలగించిన 700 మందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇందువల్ల మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మెజార్టీ మండలాల్లో మండల విద్యా అధికారులు లేరని, ఇన్‌ఛార్జ్‌లే ఉంటున్నారని తెలిపారు. మన ఊరు, మన బడి కింద విద్యా సంస్థలను పటిష్టం చేయాలని, కాంట్రాక్టు లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పేద ప్రజలు చదువుకునే విద్యాలయాల్లో సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. సింగరేణి కాలరీస్‌కు బొగ్గు గనుల కేటాయింపు అవసరం లేదని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ ఇచ్చిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సింగరేణికి ప్రభుత్వం ఉన్న 25 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో సహకరిస్తాం

### ● కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగణ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్ట చేశారు. శాసనసభలో వివిధ పద్దులపై శుక్రవారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ ఐటీ రంగం అభివృద్ధిలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చి, ఈ రోజు బెంగుళూరును అధికమించే స్థాయికి హైదరాబాద్ చేరిందన్నారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల పునరుద్ధరణకు 10 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించిందని తద్వారా రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలకు సాయం అందిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలు, ఎంత పెట్టుబడి వచ్చాయనేదానిపై శ్వేపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎడిసి చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన చార్జీలతో సతమతమవుతున్న సామాన్యునిపై ఎడిసి చార్జీల పేరిట 2 నుండి 4 వేల రూపాయల వరకూ భారం మోపుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా త్వరలో మరో 16 వేల కోట్ల రూపాయల మేర విద్యుత్ వినియోగదారులపై భారం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం ఉందని, వీటన్నింటిని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూపడిన పరిశ్రమలకు 3 వేల కోట్ల రూపాయల మేర సాయం చేసి, వాటిని పునరుద్ధరింప చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో శాస్త్రీబద్ధంగా లేకపోవడంతో పన్నుల భారం పడుతోందని చెప్పారు. మన ఊరు మన బడి కింద ఎంత మేర నిధులు కేటాయిస్తున్నారు, ఎనిన్న బాగుచేస్తారో తెలపాలని కోరారు. సింరేణి నిర్వాసితులకు అర్ అర్ ప్యాకేజీ అమలు చేయాలని తెలిపారు. స్కూలు ఫీజుల విషయంలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

### రాష్ట్రానికే దిక్కులేదు..

# దేశానికి ఇస్తాడట ఉచిత కరెంటు!

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రఘునాథపల్లి సబ్‌స్టేషన్ ముందు వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ధర్నాకు దిగారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం 232వ రోజు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా షర్మిళ మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. కరెంట్ కోతలు లేకుండా పాలన అని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెపుతున్నారని అన్నారు. రైతులకు 24గంటలు కరెంటు ఇస్తున్నాం కాబట్టే మేము పవర్‌లో ఉంటామని కేసీఆర్ దొంగల ముఠా చెపుతుందని అన్నారు. ఇందులో వాస్తవం ఉందో లేదో తెలంగాణ రైతాంగానికి అంతా తెలుసునని, అసలు విద్యుత్‌శాఖ అధికారులకు ఎప్పుడు కరెంటో వస్తుందో తెలియదని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల ఎకరాల్లో వ్యవసాయం సాగు అవుతుందని, పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులు ధర్నాలు చేస్తుంటే కేసీఆర్‌కు మాత్రం కనపడటం లేదా, అసెంబ్లీ వేదికగా పిచ్చి పిచ్చి ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ కంటికి రైతుల ఆందోళనలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ దిక్కులేదు కానీ దేశం మొత్తం 24గంటల కరెంటు వ్యవసాయానికి ఇస్తాడట, ఆబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అని పిచ్చిమాటలు చెబుతు పిట్టల దొర లెక్క టోపీ పెట్టుకుని విమానాల్లో తిరిగి పిట్టల దొర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న వైఎస్ షర్మిల

ఇప్పటివరకు రాష్ట్రంలో ఎనిమిదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే 24గంటల కరెంటు ఇవ్వాలని కేసీఆర్‌ను డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌరవ బోయిన సమ్మయ్య, నియోజకవర్గం ఇన్‌చార్జి సంఘాల ఇర్మియ, జిల్లా అధ్యక్షుడు ఊరటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్, జిల్లా నాయకుడు బక్క జంపన్న పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆసరా పెన్షన్లు: మంత్రి ఎర్రబెల్లి



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగాణలో అర్హులైన లబ్దిదారులకు ఆసరా పెన్షన్లు ఇస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. శుక్రవారం ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు గువ్వలబాలరాజు, పద్మాదేవందర్‌రెడ్డి, జాజుల సురేందర్, జాఫర్ హుస్సేన్, దానం నాగేందర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. సాఫ్ట్‌వేర్ సమస్యల వల్ల పెన్షన్లు ఇబ్బంది వస్తున్న చోట సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఎక్కడా కూడా ట్రాక్టర్, కారు చూసి పెన్షన్లు ఆపడం లేదన్నారు. వారి ఆర్థిక పరిస్థితిని బట్టే పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. దివ్యాంగులకు నెలనెల మరిన్ని సదరం క్యాంపులను పెట్టే ప్రయత్నంచేస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,08,498 మందికి కొత్తగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సంవత్సరానికి పెన్షన్ల కోసం రూ.861 కోట్లు ఇవ్వగా ప్రస్తుతం తెలంగాణాలో రూ.12వేల కోట్లు కేటాయించామన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో గ్రామాల్లో వెయ్యిమంది ఉంటే 60,70 మందికి మాత్రమే పెన్షన్లు అందుతున్నాయన్నారు. తెలంగాణలో వెయ్యిమందికి గ్రామంలో ఆరువందల నుంచి ఏడు వందల మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వస్తే మూడు వేలు ఇస్తామని బిజెపి నాయకులు మాటమాటలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రూ.మూడువేలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో రూ.200 నుంచి రూ.500, అస్సాంలో రూ.250 నుంచి రూ.550, నాగాలాండ్‌లో రూ.200, మిజోరాంలో రూ.300 మాత్రమే ఇస్తున్నారన్నారు. గొప్పలు చెప్పుకునే ఉత్తర్‌ప్రదేవ్‌లో పెన్షన్ రూ.1000, వెయ్యి మోడి, అమిత్ షా సొంత రాష్ట్రాలైన గుజరాత్‌లో వెయ్యి నుంచి రూ.1250 వరకు మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు.

### రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు..

# సిఎం కెసిఆర్ కుటుంబమే పసిడిమయం

### ● బిజెపి నాయకురాలు జీవితారాజశేఖర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అన్నివర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేసేది బిజెపియేనని..రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి బిజెపిని గెలిపించాలని సినీనటి బిజెపి నేత జీవితరాజశేఖర్ కోరారు. జిల్లా కేంద్రంలోని కోఠిలింగాల దేవాలయం సమీపంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె పాల్గొని మాట్లాడారు. బిజెపికి మద్దతుగా 6359199199 నెంబర్‌కు మిస్ కాల్ చేయాలని అమె సూచించారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని కెసిఅర్ కుటుంబం మాత్రం బంగారు కుటుంబంగా మారిం దన్నారు. విదేశాలల్లో బిఆర్ఎస్ నాయకుల పెట్టుబడులను నిరూపించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు జీవితారాజశేఖర్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న అరాచకాలు చూస్తుంటే సినిమా విలన్లు గుర్తుకువస్తున్నారని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి బిఆర్ఎస్ నాయకులు ఫాం హౌస్‌లో దాక్కుంటున్నారని తెలిపారు. కేంద్ర ఇచ్చే నిధులతో డబుల్ బెడ్ ఇండ్లు, రైల్వేలైన్ నిర్మాణం పనులు చేస్తూ తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

సిద్దిపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందన్నారు.

సిద్దిపేటలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత తక్కువ అవినీతి ఎక్కువ అన్నారు. ప్రజల అరోగ్యానికి హాని చేసే కోనో కార్పస్ మొక్కలు తీసివేయించాలన్న అలోచన మంత్రి హరీష్‌రావుకు ఎందుకు రావడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలన్నారు. అనంతరం జీవితరాజశేఖర్ ఇంటింటికి తిరుగుతూ బిజెపికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, వంగ రాంచంద్రారెడ్డి, సొప్పదండి విద్యాసాగర్, ఉడుత మల్లేశం యాదవ్, నరేష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# 1,696 గ్రామాల్లో ముగిసిన కంటి వెలుగు

### 33.60 లక్షల మందికి కంటిపరీక్షలు పూర్తి

### 1500 క్యాంపులతో కొనసాగింపు

### 6.76 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 1696 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 1696 గ్రామాల్లో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 33,60,301 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 15,73,809 మంది పురుషులు ఉండగా.. మహిళలు 17,82,633 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 6,76,732 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 4,60,775 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 22,22,669 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# వైద్యరంగాన్ని సిఎం కెసిఆర్ బలోపేతం చేశారు

### మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** వైద్యం విషయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ అరవై సంవత్సరాలలో చేయని పనిని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరు సంవత్స రాలలో చేసి చూపించారన్నారు. వైద్య రంగాన్ని బలోపేతం చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణలో మూడు మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవన్నారు. తాము ఒక్క యేడాదిలోనే ఎనిమిది వైద్య కళాశాలలు ప్రారంభించామన్నారు. నాడు 850 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే తెలంగాణ ఏర్పాటు తరువాత 2790కి పెంచుకున్నామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మెడికల్ కాలేజీలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి హరీష్‌రావు సమాధానం ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు. వరంగల్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిపక్ష సభ్యులున్న సంగారెడ్డి, ములుగులోనూ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు.

కేంద్ర ప్రభుత్వ దేశ వ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తుందన్నారు. కానీ రాష్టానికి మాత్రం ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేశారు. అక్కడ వసతులు లేవని విమర్శించారు. ఐపి లేదు, ఓపి లేదు, ఆపరేషన్లు చేయరన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భువనగిరి జిల్లా దావఖానాలో ప్రాక్టికల్స్ చేసే అవకాశం కల్పించామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మెడికల్ కాలేజీల్లో సీట్లు మూడింతులు పెరిగాయన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలసి సిఎం కెసిఆర్ నిర్ణయించారన్నారు. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారామెడికల్ కాలేజీల్లో అనే కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. అన్ని దవాఖానలో సిసి కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల రోజుల్లో 1457 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి, మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ లేకుండాచూస్తామన్నారు. ఈ యేడాదిలోనే మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయనున్నామన్నారు. అవసరమైన ప్రతి చోట పల్లె, బస్తీ దవాఖానలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## పోడు హక్కు పత్రాల ప్రకటన హర్షణీయం

### ప్రకటించిన హామీని నిలబెట్టుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 11.50 లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అసెంబ్లీలో ప్రకటించడం పట్ల సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హర్షం ప్రకటించారు. పోడు పట్టాలతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం సంతోషమన్నారు. గత కొంతకాలంగా సీపీఎంతోపాటు కమ్యూనిస్టులు, గిరిజనులు, ప్రజాసంఘాలు చేస్తున్న ఉద్యమ పోరాట ఫలితమేనని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో సీఎం ఇచ్చిన హామీని ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని .. వెంటనే పోడు హక్కు పత్రాల పంపిణీ అమలు జరిగేలా చూడాలన్నారు. గిరిజనులు అడవులను ఆక్రమిస్తే పోడు పట్టాలను రద్దు చేస్తామని సీఎం హెచ్చరించారని.. వాస్తవానికి అడవులను స్మగ్లర్లు, అవినీతి అటవీ అధికారులు, రాజకీయ నాయకుల అండతో నాశనం చేస్తున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల వల్ల అటవీ భూములు నాశనం కావడం లేదన్నారు. ఒకపక్క తెలంగాణలో గ్రీన్ కవర్‌పెరిగిందని.. అడవి పెరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చెబుతున్నదానికి విరుద్ధంగా గిరిజనులే అడవులను నాశనం చేస్తున్నారని మాట్లాడటం సరైంది కాదన్నారు.



## సుచిత్ర సర్కిల్ వద్ద మానేపల్లి జ్యూయెలరీ స్టోర్

### ప్రారంభించిన నటి స్నేహాశెట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే అభరణాల బ్రాండ్‌గా గుర్తింపు పొందిన మానేపల్లి జ్యువలర్స్ ఇప్పుడు తమ 6వ ప్రత్యేక అభరణాల షోరూంను హైదరాబాద్ సుచిత్ర సర్కిల్ వద్ద ప్రారంభించింది. ఈ ప్రత్యేక అభరణాల షోరూంను మానేపల్లి జ్యూయలరీస్ సిఎండి మానేపల్లి రామారావు నటి స్నేహా శెట్టితో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా తమ ప్రత్యేక వివాహ, వధువుల అభరణాలను సైతం మానేపల్లి జ్యూయలరీస్ విడుదల చేసింది. ఈ అభరణాలను నటి స్నేహా శెట్టి ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మానేపల్లి జ్యూయలరీస్ డైరక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపీకృష్ణ మాట్లాడుతూ సుచిత్ర సర్కిల్ వద్ద అభరణాల షోరూంను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివాహ అభరణాలతో పాటు, ఈ షోరూంలో ప్రత్యేకగా వజ్రాల అభరణాలు, లైట్ వెయిట్ గోల్డ్ జ్యూయలరీ, సంప్రదాయ అభరణాలు కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ ..

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలి

మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ఎస్సీ ,ఎస్టీ జాబితాల్లో చేర్చాయని పేర్కొన్నారు. ఎస్టీజాబితాల్లో చేర్చాలని 1956 నుంచి ఉద్యమాలు చేస్తున్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన చెల్లప్ప కమిషన్ రిపోర్టు ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని వెల్లడించారు. తదుపరి ప్రక్రియ కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బోయలను న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీజాబితాల్లో చేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో కన్నీరు పెట్టుకున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తన పుట్టిన రోజున అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బోరున ఏడ్చారు. పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మొక్క నాటారు. మొక్క నాటుతుండగా తన చిన్న నాటి స్నేహితుడు మరణించినట్లు సమాచారం వచ్చింది. దీంతో అక్కడే బోరున ఏడ్చారు. తన స్నేహితుడు మృతి కారణంగా పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగానే ఏర్పాటు చేసిన కార్యక్రమం చేయడంతో స్పీకర్ మొక్క నాటారు. అంతకు ముందు అమ్మవారి ఆలయంలో స్పీకర్ పూజలు నిర్వహించారు. తన స్నేహితుడు చనిపోవడంతో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజకవర్గంలో జన్మదిన వేడుకలు రద్దు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రులు,సభ్యులు మాట్లాడారు. అంతకు ముందు స్పీకర్ ఛాంబర్‌కు సిఎం కెసిఆర్‌తో పాటు పలువురు మంత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్

నాకు హైదరాబాద్‌లో సెంటుభూమి ఉందని నిరూపించినా రాజకీయ సన్యాసం: మాజీమంత్రి రెడ్యానాయక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి రెడ్యా నాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రేవంత్ ఒక బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు. హైదరాబాద్‌లో భూముల కోసం పార్టీ మారారని రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దిసుదర్శన్‌రెడ్డి, హరిప్రియ, శంకర్‌నాయక్‌లతో కలసి మాట్లాడారు. తనకు గానీ, తనకూతురుకు గానీ హైదరాబాద్‌లో సెంట్ భూమి కూడా లేదన్నారు. గతంలో కొంత భూమి ఉండగా దానిని విక్రయించామని స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే భూమిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారని అన్నారు. హైదరాబాద్‌లో భూమి ఉన్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి నిరూపించకుంటే పది చెప్పు దెబ్బలు తింటాడా అని అన్నారు. డోర్నకల్ ప్రజలకు తన నీతి నిజాయితీ ఏమిటో తెలుసని పేర్కొన్నారు. పిసిసి పదవిని డబ్బుతో కొనుకుని కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించాడని విమర్శించారు. రేవంత్ పిసిసి అయ్యాక వచ్చిన రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయిందని ఆరోపించారు. గోడలకు రంగు లేసుకునే రేవంత్‌రెడ్డి వేలకోట్ల శ్రీమంతుడు ఎలా అయ్యాడని ప్రశ్నించారు.

## వైశాలి కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డిపై పిడి యాక్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** బిడిఎస్ విద్యార్థి వైశాలి కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న నవీన్‌రెడ్డిపై పోలీసులు పీడీయాక్ట్ కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు నవీన్‌రెడ్డిపై ఆదిబట్ల పిఎస్‌లో 5కేసులు నమోదు అయినట్లు రాచకొండ సిపి చౌహాన్ పేర్కొన్నారు. అతడిపై పీడీయాక్ట్ నమోదు చేసినట్లు చెప్పారు. బిడిఎస్ విద్యార్థిని అయిన వైశాలిని నవీన్‌రెడ్డి గతేడాది డిసెంబర్‌లో కిడ్నాప్ చేశాడు. తనని పెళ్లి చేసుకోవాలని ఆమెను ఇబ్బందులకు గురిచేశాడు. నవీన్‌రెడ్డితో పాటు మరో 40మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నవీన్‌రెడ్డిని గోవాలో అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. వైశాలి ఫొటోలు మార్ఫింగ్ చేసి నకిలీ ఖాతాలతో వాటిని షేర్ చేసినట్లు పేర్కొన్నారు.

# ఇక రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు



గగన్‌యాన్‌కు ముందస్తుగా విభిన్న ప్రయోగాలు
షార్ నుంచి త్వరలో ఎల్‌వీఎం-3 ప్రయోగంతో 36 విదేశీ ఉపగ్రహాలు
ఎస్ఎస్ఎల్‌వి-డి2 విజయం తర్వాత ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి



శుక్రవారం షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న జనం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ ఇకపై రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు కొనసాగిస్తుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శ్రీహరికోటలో ఎస్ఎస్ఎల్వి డి-2 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన ప్రసంగించారు. ఎస్ఎస్ఎల్వి డి2 ప్రయోగ విజయం ఇస్రోకు ఒక సరికొత్త మలుపుగా అభివర్ణించారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రో బృందంతో పాటు ఎన్ఎస్ఐఎల్, స్పేస్ కిడ్స్, విద్యార్థినులను ఆయన అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఛైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే రీయూజబుల్ రాకెట్ల తయారీపై దృష్టి పెడుతున్నామన్నారు. బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గలో ఆర్ఎల్వి ప్రయోగంతో రీయూజబుల్ టెక్నాలజీకి మరింత దగ్గరవుతామన్నారు. ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టుకు ముందు మరిన్ని పరీక్షలు, ప్రయోగాలు ఉంటాయని సోమనాథ్ చెప్పారు. 2023 ప్రారంభంలోనే శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాలు జరిపే అవకాశాన్ని సోమనాథ్ స్పష్టం చేశారు. మార్చి నెల మధ్యలో ఎల్‌వీఎం-3 భారీ రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం ఉంటుందని, అనంతరం పిఎస్ఎల్వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తామన్నారు. ఈ రాకెట్ ప్రయోగం షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని అందుబాటులోకి తీసుకొస్తామని సోమనాథ్ వెల్లడించారు. జిఎస్ఎల్వి రాకెట్ల ద్వారా నావిక్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని, నావిక్‌లో మరో సిరీస్ మొదలవుతుందన్నారు. వచ్చే రోజుల్లో ఇస్రో ఎస్ఎస్ఎల్వి రాకెట్ల ద్వారా ఎన్నో వాణిజ్య ఉపగ్రహాలనుప్రయోగించుకునే అవకాశం శుక్ర వారం ప్రయోగంద్వారా తమకు లభించినట్లు చెప్పారు.

**ఎస్ఎస్ఎల్వి-డి2 ఒక స్మార్ట్ కిడ్: షార్ డైరెక్టర్**

ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ తమకు ఒక స్మార్ట్ కిడ్ లాంటిదని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. షార్‌లో శుక్రవారం చక్కటి వాతావరణం మధ్య రాకెట్ ప్రయోగాన్ని కన్నులపండువగా చేపట్టినట్లు ఆయన వివరించారు. వెహికల్ డైరెక్టర్ ఎస్.ఎస్.వినోద్ మాట్లాడుతూ 2018లో మొదలుపెట్టిన ఎస్ఎస్ఎల్వి సిరీస్ ఇప్పటికి ఒక గమ్యానికి చేరుకుందని, గత ఏడాది ఎదురైన తప్పులను సరిదిద్దుకొని కొవిడ్ అవాంతరాలను అధిగమించి ఎల్‌పిఎస్‌సిడి2ను విజయవంతంగా ప్రయోగించగలిగామన్నారు. ఇస్రోకుటుంబతో పాటు తన కుటుంబం, ప్రత్యేకించి తన భార్య సహకారం ఇందులో ఉందని, తాను మూడు వారాల పాటు అనారోగ్యం పాలైతే కంటికి రెప్పలా ఆమె చూసుకుందన్నారు. శాటిలైట్ డైరెక్టర్ రవి చంద్రబాబు తన ప్రసంగంలో ఖచ్చితమైన ఆర్బిట్‌లో మూడు ఉపగ్రహాలను చేర్చగలిగామని, ఈ ఉపగ్రహాలు ఉత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో ఈ రాకెట్ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ 6వ తరహా రాకెట్‌ను అభివృద్ధి చేశామని, దాని పని తనం ఎంతో అద్భుతంగా ఉందని చెప్పారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్‌నాయర్ మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి పంపించడానికి త్వరగా రూపొందించుకునే అవకాశం ఉన్న ఎస్ఎస్ఎల్వి రాకెట్ల ద్వారానే సాధ్యమవుతుందనిచెప్పారు. యూఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్ తన ప్రసంగంలో 2023 ఆరంభంలోనే ఈ మూడు పేలోడ్ల పనితీరు తమకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని చెప్పారు.ఎస్ఎసి డైరెక్టర్ నితేష్ ఎన్.దేశాయ్ తన ప్రసంగంలో డిమాండ్‌ను బట్టి వాణిజ్య ప్రయోజనాలకోసం ఎన్నో ఉపగ్రహాలను ప్రయోగించుకోవడానికి ఎస్ఎస్ఎల్వి రాకెట్లు ఉపయోగపడతాయని, ఎన్నో వాణిజ్య అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు. ఐఐఎస్‌యు శ్యామ్‌దయాళ్‌దేవ్ తన ప్రసంగంలో పక్కాగా ఎస్ఎస్ఎల్‌డిడి2ను లాంచ్ చేశామని, ఆర్బిట్‌లో ఖచ్చితమైన పనితీరును కనబరుస్తుందని వివరించారు.

## పలు సామాజికవర్గాలను ఎస్టీల్లో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం

సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యేలు, ఆయా సంఘాల నేతల ధన్యావాదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** రాష్ట్రంలోని పలు సామాజిక వర్గాలను ఎస్టీల్లో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. వాల్మీకి బోయలు,పెద్ద బోయలు,ఖాయితీ లంబాడాలు,మాలి సహా బేదర్,కిరాతక,నిషాది,భాట్ మధురాలు,చమర్ మధురాలు,చుండువాళ్లు, తలయారీ కులాలను ఎస్టీల్లో చేరుస్తూ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు, ఆయా కుల సంఘాల నేతలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని పంపించామని మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు సభల్లో వెల్లడించారు.



వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ఎస్సీలుగా, ఎస్టీలుగా చేర్చారని గుర్తు చేశారు. 1956 నుంచి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయలు పోరాటం చేస్తున్నారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో వారిని ఎస్టీలో చేర్చాలని ఉద్యమాలు కూడా జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేశామని మంత్రులు తెలిపారు. ఈ జాతి గురించి సమగ్రంగా ఆలోచించిన సిఎం కెసిఆర్ ఎస్టీలోకి చేర్చుతూ... అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువగా ఈ సమస్య ఉందని... కెసిఆర్ మాత్రమే వారికి న్యాయం చేశారని పేర్కొన్నారు.ఇదే విషయంపై కేంద్రం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎంను కలిసి ధన్యవాదాలు తెలిపిన వారిలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు గద్వాల కృష్ణ మోహన్‌రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.అబ్రహాం, దేవకద్ర ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సహా ఇతర ప్రాంతాల నేతలు, ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలు ఉన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను క్యాపిటల్ ఎక్సిపెండిచర్‌పై వెచ్చిస్తూ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని, ఈ విషయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు,కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో పార్లమెంట్ సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణపై కొన్ని రాష్ట్రాలు గాడితప్పి వ్యవహరి స్తున్నాయని, ఉచితాల ప్రకటనలు చేస్తున్నా యని, ఇది ప్రమాదకరమని,పక్క దేశాల ఆర్థిక దుస్థితిని గమనించాలని చేసిన వ్యాఖ్యలపై వినోద్ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మాత్రం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని, చేసిన చేస్తున్న అప్పులను భవిష్యత్ తరాల కోసం ఆస్తులుగా తయారు చేస్తోం దని ఆయన స్పష్టం చేశారు. అప్పులను కేవలం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై వెచ్చిస్తోందని, రానున్న రోజుల్లో పదింతలు రెట్టింపు విలువను చేయనుందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 14,169 మెగావాట్లకు చేరిన పీక్ డిమాండ్

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ కొనసాగింపు తథ్యం

అసెంబ్లీలో విద్యుత్ శాఖ పద్దును ప్రవేశపెట్టిన జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నంత వరకు వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని రాష్ట్ర విద్యుత్ సరఫరా శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందించడంలో ఎటువంటి రాజీ ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తొమ్మిదివేల నాలుగు వందల ఎనభై ఆరు కోట్ల తొంబయి రెండు లక్షల పదమూడు వేల రూపాయలతో ఇంధన శాఖ పద్దును శుక్రవారం సాయంత్రం సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ మరో నెల రోజులకు చేరాల్సిన పీక్ డిమాండ్ నెల రోజుల ముందుకు అంటే ఈ పద్దు ప్రవేశపెట్టె సమయానికి 14,169 మేగావాట్లకు చేరిందని ఆయన ప్రకటించారు. పీక్ డిమాండ్ 18,000 మేగావాట్లకు చేరుకున్నా సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన తెలిపారు.పీక్ డిమాండ్ 14,169 మెగావాట్లకు చేరింది అంటేనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో ఎటువంటి అద్భుతమైన విజయాలు నమోదు చేసుకుందనేది ఇట్టే తేలిపోతుందన్నారు. సిఎం కెసిఆర్ దార్శనికతకు విద్యుత్ రంగంలో విజయాలే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యుత్ రంగంలో విజయాల వెనుక ఆయా సంస్థల యాజమాన్యాల,సిబ్బంది,శ్రమ ఉందంటూ ఆయన ప్రశంశించారు. అటువంటి సంస్థలకు సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం 10,600 కోట్లు అందించి ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలంగాణను చీకట్లోకి నెట్టేందుకు కేంద్రం కుట్రలకు తెర లేపిందని ఆయన ఆరోపించారు.



## అంతా నష్టమే..

>> కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని, కానీ ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రం కత్తికట్టినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏ ప్రధాని చేయని విధంగా మోడీ నేత కార్మికుల పొట్ట కొట్టారని, నేత ఉత్పత్తులపై 5 శాతం పన్ను వేశారని మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా, లక్షల ఉత్తరాలు రాసినా ఫలితం లేదని చెప్పారు. అంతేకాకుండా 5 శాతం పన్నును 12 శాతం వేసి నేత కార్మికులను చావగొట్టాలనే ఆలోచన చేస్తోందన్నారు. ఇకనైనా 5 శాతం పన్నును విరమించు కోవాలని ఉద్బోధించారు. కేంద్రం ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న హ్యాండీ క్రాఫ్టస్ బోర్డు రద్దు, ఆల్ ఇండియా పవర్ లూమ్ బోర్డు, జాతీయ హ్యాండ్ లూమ్ బోర్డులను రద్దు చేసిందన్నారు. జూట్ బోర్డు హైదరాబాద్‌లో ఉండగా దానికి సంబంధించిన కార్యాలయాన్ని తొలగించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్, భూంకార్ బీమా యోజన, హౌస్ కంషెడ్ పథకాలు రద్దు చేసిందని తెలిపారు. నేతన్నల పిల్లల భవిష్యత్ కోసం ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని పదిసార్లు కోరినా, ముఖ్యమంత్రి కెసిఆర్ విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యమన్నారు. నేషనల్ టెక్స్‌టైల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కావాలని కోరినా స్పందన లేదని తెలిపారు. సిరిసిల్లాకు మెగా పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయాలని, జమ్మికుంట, కమలాపూర్‌కు హ్యాండ్‌లూం క్లస్టర్లు ఏర్పాలు చేయాలని మొరపెట్టుకున్నా కేంద్రం స్పందించ లేదని విమర్శించారు. ఈ విధంగా కేంద్రం నేతన్నలకు వాతలు పెడుతూ పోతుంటే, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు తీసుకువస్తోందని వివరించారు. ఇందులో భాగంగా చేనేత మిత్ర కింద నూలు, రసాయనాలపై 50 శాతం సబ్సిడీ ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అలాగే చేనేతకు చేయూత పథకంతో కార్మికునికి సామాజిక భద్రత, వపర్‌లూం కార్మికుల కోసం థ్రిఫ్ట్ పథకం తెచ్చి 100 కోట్ల రూపాయలు కేటాయించి, కరోనా సమయంలో 25 వేల కార్మికులకు లాభం చేకూర్చామని తెలియచేశారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా 39 కోట్ల రూపాల మేర రుణాలు మాఫీ చేశామని పేర్కొన్నారు. బీమా కింద 5 లక్షల పరిహారం, అవార్డు సైతం ఇస్తున్నామన్నారు. ఇందువల్లే సూరత్, గుజరాత్ వంటి ప్రాంతలకు వలస పోయిన నేత కార్మికులు తాము తీసుకున్న చర్యల కారణంగా ఇప్పుడు ఒనర్లుగా తిరిగి వచ్చారని చెప్పారు.

**సింగరేణిపై నిలదీయాలి**

సింగరేణికి గనులు ఎందుకు ఇవ్వరో కేంద్రాన్ని నిలదీయాలని బిజెపి నేతలకు సూచించారు. సింగరేణి విషయంలో కేంద్రం విధానం ఏమిటన్నారు. కేంద్రం రాష్ట్రాలు, డిస్కంలకు ఉత్తరాలు రాసి దేశీయ బొగ్గును కొనవద్దని,25 శాతం ఖర్చయినా విదేశాల నుండి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రెట్లు విలువైన బొగ్గను దిగుమతి చేసుకోవాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం ఎవరి కోసం, ఎవరి ప్రయోజనాల కోసం చేసిందో చెప్పాలని నిలదీశారు. ప్రధాని మోదీ ఆస్ట్రేలియాకు పోగానే ఆయన దోస్తుకు పెద్ద బొగ్గు గని రెండు నెలల్లో వస్తుందని, ఇండోనేషియాకు వెళితే నెల రోజుల్లోనే మళ్లీ దోస్తుకు బొగ్గు గనులు వస్తాయని పేర్కొన్నారు. ఇవాళ దేశంలో ఒకరి కోసం పనిచే ప్రభుత్వం ఉందని, ప్రజల కోసం కాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కోల్ ఇండియా కంటే సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. సింగరేణి అధ్వర్యంలో పనిచేస్తున్న జెన్‌కో, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6 శాతం పీఎల్ఎఫ్‌తో దేశంలో అన్ని సంస్థల కంటే అత్యధిక పీఎల్ఎఫ్ సాధిస్తోందని చెప్పారు. కేంద్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి పెద్ద వారికి 13 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ రోజు విశాఖ ఉక్కును తుక్కుకు అమ్మివేస్తోందని మండిపడ్డారు. లాభాల్లో ఉనన సంస్థను నష్టాల్లోకి తెచ్చి వాటిని అమ్మివేస్తోందని, ఈ విధంగానే సింగరేణినికూడా ప్రైవేటు పరం చేసే ప్రయత్నాలు చేస్తోందని అరోపించారు. గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గనులు నామినేషన్ బేసిస్‌న ఇచ్చి, తెలంగాణకు మాత్రం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.

**ఐటీలో తెలంగాణలో 4.50 లక్షల ఉద్యోగాలు**

దేశ వ్యాప్తంగా గత ఏడాది ఐటీ రంగంలో 4.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగితే ఒక్క తెలంగాణలోనే 4.50 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఐటీలో కొత్త ఉద్యోగాల్లో హైదరాబాద్ బెంగుళూరునే దాటిపోయిందని తెలిపారు. తెలంగాణలో ఐటీ పరిశ్రమ ఉజ్వలంగా వెలిగిపోతోందన్నారు. సూల్తాన్‌పూర్‌లో మెడికల్‌కు సంబంధించి అతి పెద్ద స్టంట్ పరిశ్రమ వచ్చిందని చెప్పారు. గూగుల్ మ్యాప్‌ల సాయంతో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన వివిధ పరిశ్రమల ఫొటోలను అసెంబ్లీలో ప్రదర్శించారు. ఐటీ రంగంలో హైదరాబాద్ బెంగుళూరుకు గట్టి పోటీ ఇస్తోందన్నారు. 2014లో తెలంగాణ ఐటీ రంగంలో 3.23 లక్షల ఉద్యోగులు ఉంటే, ఇప్పుడు 8.70 లక్షల మందికి చేరుకుందని తెలిపారు. ఐటీఐఆర్‌ను మంజూరు చేయాలని కేంద్రాన్ని పదేపదే అడిగితే మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం దేశంలోని 5 ప్రాంతాల్లో ఐటీఐఆర్‌ను ప్రతిపాదించగా, తెలంగాణ, కర్నాటకు మంజూరు చేసిందని అయితే, తదుపరి బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణపై కక్షకట్టి, కత్తి కట్టి వాటిని రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ నిర్ణయంతో తెలంగాణ యువత నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఒక్క హైదరాబాదులోనే కాకుండా తెలంగాణ మొత్తం ఐటీ రంగాన్ని విస్తరింప చేశామని తెలిపారు. కరీంనగర్‌లో ఐటీ టవర్, ఖమ్మంలో, నిజామాబాద్,సిద్దిపేట్, నల్లగొండ తదితర ప్రాంతాల్లో ఐటీ హబ్‌లను ఏర్పాలు చేస్తున్నామని తెలిపారు. అమెజాన్ క్యాంప్ ప్రపంచంలోనే అతి పెద్దది తెలంగాణలో వచ్చిందిన, అలాగే ఎనోన ప్రముఖ కంపెనీలు హైదరాబాద్, చుట్ట పక్కల ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇందుల్లే 55 వేల కోట్ల రూపాయల మేర జరిగే ఎగుమతులు ఇప్పుడు 1.83 కోట్ల రూపాయలకు పెరిగాయని వివరించారు. అలాగే ఐటీ రంగంలో దేశవృద్ధి రేటు 19శాతం ఉండగా, తెలంగాణ వృద్ధిరేటు 26 శాతంగా ఉందని తెలిపారు.

# నరకయాతనకు 'ఫార్ములా'!

>> పోలీసులు ఇదే సమయంలో దీనికి అనుబంధంగా వుండే ఇతర మార్గాలలో మంత్రులు, విఐపిల రాకపోకలను పురస్కరించుకుని ప్రతీ గంటకు ఓ సారి పది నిమిషాల పాటు ట్రాఫిక్‌ను ఎక్కడపడితే అక్కడ ఆపివేస్తుండడం ట్రాఫిక్ జాంను మరింత పెరిగి ఆఖరుకు అంబులెన్స్‌లు కూడా వెళ్లేందుకు వీల్లేకుండా మా రింది. ఫార్ములా 3 కార్ రేస్ ఆదివారం వరకు కొనసాగనుండడంతో ట్రాఫిక్ వెతలు మరో రెండు రోజులు తప్పేలాలేవు. సర్కారు చర్యల కారణంగా ఏర్పడ్డ ఈ ట్రాఫిక్ జాంపై వాహనదారులు మండిపడుతున్నారు. ప్రభుత్వం కార్ రేస్ నిర్వహించాలనుకుంటే శివార్లలో ఎక్కడైనా సర్కారు స్థలంలో ట్రాక్ ఏర్పాటు చేసి అక్కడ రేసింగ్ నిర్వహించివుంటే నగర వాసులకు ఈ నరకయాతన వుండేది కాదని వారంటున్నారు.

హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల విస్తీర్ణం, వైశాల్యం, వాహనాల రద్దీ గురించి అందరికి తెలిసిందే. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా ఆ ప్రాంతంతో పాటు దా నికి అనుబంధంగా వుండే రోడ్లపై గంటల తరబడి ట్రాఫిక్ జాంలు తప్పవనేది విదితమే. నగరంలో జరిగే ధర్నాలు, ర్యాలీలు, ఎన్నికల నామినేషన్లు, ఆందోళనలు, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ జాంలు తలెత్తుతుండడం చూస్తూనే వున్నాం. వీటి కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు ఇక్కడి రహదా రులపై ప్రయాణించే వాహనదారుల కష్టాలు జగమెరిగినదే. కానీ వీటన్నింటికంటే భిన్నంగా నగరంలోని నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో 2.8 కిలోమీటర్ల మార్గంలో గత ఏడాది నవంబర్ నెల నుంచి ఇప్పటి వరకు వరుసగా రెండుసార్లు ఫార్ములా 3 కార్ రేస్ పోటీలను సర్కారు అట్టహాసంగా నిర్వహించింది. ప్రస్తుతం మూడవ రేసింగ్ జరుగుతుండగా ఆదివారంతో ఇది ముగియనుంది. ఈ రేసింగ్ వల్ల సర్కారుకు పేరు ప్రతిష్టలు వచ్చే విషయం ఎలా వున్నా నగరం నడిబొడ్డు న, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల మధ్య రాకపోకలు సాగించేందుకు వున్న ఏకైక ప్రధాన మార్గం వున్న ప్రాంతంలో రోజుల తరబడి ముఖ్యమైన రహదారులను మూసి వేయడంవల్ల తలెత్తే పరిస్థితులను ముందుగా అంచనా వేయడంలో పోలీసులు విఫలమయ్యారని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే నగరంలోని ఐదు ప్రధాన మార్గాలలో మొదటిదైన మోజంజాహీ మార్కెట్, లక్డికాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట మార్గంలో నాలుగు రోజులుగా ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. ఈ మార్గం లో ఒక గంట పాటు ట్రాఫిక్ జాం అయితేనే కనాకతిగా వుంటుండగా అటువంటిది నాలుగు రోజులుగా గంటల తరబడి ట్రాఫిక్ జాంలు అవుతున్నా అధికారులు చోద్యం చూస్తుండడంపై ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు వాహనదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ మార్గానికి అనుబంధంగా అసెంబ్లీ, రవీంద్ర భారతి, లక్డికాపూల్ చౌర స్తా, ఇదే ప్రాంతంలోని గంగా జమున చౌరస్తా, ఖైరతాబాద్ చౌరస్తా, ఎర్రమంజిల్ చౌరస్తాలు వున్నాయి. ప్రధాన మార్గానికి అనుబంధంగా వున్న ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్‌ను ఇప్పుడు మూసివేశారు. ఇదే సమయంలో అక్కడి నుంచి వచ్చే మార్గాన్ని మూసివేశారు. వీటి పక్కనే వున్న సంజీవయ్య పార్క్, నెక్లెస్‌రోడ్‌ను మూసివేశారు. వీటితో పాటు ఇక్బాల్ మినార్ నుంచి లిబర్టి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఫార్ములా 3 కార్ రేస్ పుణ్యమాని ఒక ప్రధాన మార్గానికి అనుబంధంగా వున్న ఇతర రహదారులను రోజుల తరబడి మూసివేయడంతో ఆ రహదారులపై వెళ్లే వాహనాల రద్దీ అంతా మోజం జాహీ మార్కెట్, పంజాగుట్ట ప్రధాన మార్గంపై ఒ క్కసారిగా పడడంతో ఈ మార్గం వాహనాల రద్దీతో క్రిక్కిరిసి పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే మోజం జాహీ మార్కెట్, పంజాగుట్ట మార్గంలో ఫార్ములా 3 కార్ రేస్ మొదలయ్యాక ఆంక్షల సమయంలో ట్రాఫిక్ జాంలు లేని రోజంటే అతిశయోక్తి కాదు. ఇక ఫార్ములా 3 రేస్ జోరుగానే సాగుతుండడం, ఈ రేస్ సాఫీగా సాగేందుకు పోలీసు, పౌర విభాగాలు భారీగానే ఏర్పాట్లు చేసినా దీని కారణంగా సచివాలయంతో పాటు దాని పరిసరాలలోనాలుగు రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఫార్ములా 3 రేస్ కారణంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ ఫ్లై ఓవర్ మార్గాలతో పాటు తెలుగుతల్లి జంక్షన్ మార్గాన్ని కూడా మూసివేయడంతో వాహన దారులు నానా అవస్థలు పడ్డారు. దీని ప్రభావంగా నగరంలోని ప్రధాన మార్గాలలో ఒకటైన మోజంజాహీ మార్కెట్, పంజాగుట్ట మార్గంతో పాటు ట్యాంక్‌బండ్ మార్గం, బేగంపేట్, పంజాగుట్ట మార్గం, మాసాబ్ ట్యాంక్ నుంచి లక్డికాపూల్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మార్గం, బషీర్‌బాగ్, లిబర్టి మార్గం, పంజాగుట్ట, బంజారాహి ల్స్, మొహదీపట్నం, జూబ్లీహిల్స్ మార్గాలలోనూ భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ట్రాఫిక్ జాంల సమయంలో వాహనాలు అడుగు ముందుకు వేసేందుకు ఐదు నుంచి పది నిమిషాలు పట్టిందంటే పరిస్థితి తీవ్రతను ఊహించుకోవచ్చు. ముఖ్యంగా లక్డికాపూల్ కూడలి, రవీంద్ర భారతి, ఇక్బాల్ మినార్ కూడలి, ఖైరతాబాద్ జంక్షన్‌లలో వాహనాలు క్రిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ ఆంక్షల గురించి ముందుగా తెలిసిన వారు వేరే మార్గాలలో వెళ్లి కొంతమేర ఉపశమనం పొందగా, ఈ విషయం తెలియని వా రు, తప్పనిసరిగా ఇదే మార్గాలలోనే వెళ్లాల్సి న వారు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుని నరకయాతన అనుభవించారు. కాగా కార్ల రేస్ ఆదివారం వరకు జరగనుండడంతో ట్రా ఫిక్ జాంలు మరో రెండు రోజుల పాటు వుండనుంది. కాగా శుక్రవారం నాడు కార్ల రేసింగ్ ప్రాక్టీస్ జరుగుతుండగా సచివాలయం వద్ద ట్రాఫిక్ జాంలో చిక్కుకున్న వాహనదారులు ఆగ్రహంతో బారికేడ్లను పక్కకు నెట్టేసి దూసుకుపోవడంతో రేసింగ్ కొద్దిసేపు ఆగిపోయింది. అయితే పోలీసులు వెంటనే రంగంలో దిగి పరిస్థితిని చక్కది ద్దారు.

**శివార్లలో ట్రాక్ ఏర్పాటు చేసి రేసింగ్ నిర్వహించి వుంటే బాగుండేదంటున్న ప్రజలు**

ఇదిలావుండగా నగరంలో ఫార్ములా 3 కార్ రేస్ కారణంగా నాలుగు రోజులుగా అనేక మార్గాలలో తలెత్తిన ట్రాఫిక్ జాంలతో వాహనదారులు విలవిలలాడిపోయారు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించక పోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని వాహనదారులు మండి పడుతున్నారు. హైదరాబాద్ నడి మధ్యన ట్రాఫిక్ రద్దీ వుండే మార్గాలను రోజుల తరబడి మూసివేసి కార్ల రేసింగ్ నిర్వహించడం ఏమిటని వాహనదారులతో పాటు ప్రజలు కూడా సర్కారును సూటిగా ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ మధ్యన నిర్వహించే బదులు శివార్లలో ఏదైనా ఒకచోట అవుటర్ రింగు రోడ్డు సమీపంలో ప్రభుత్వ స్థలంలో ప్రత్యేకంగా ట్రాక్ ఏర్పాటు చేసి కార్ల రేసింగ్ నిర్వహించి వుంటే బాగుండేదని వారంటున్నారు. ఈ విషయంలో ఇకనైనా సర్కారు ఆలోచించాలని వారు కోరుతున్నారు.



## టెస్టుక్రికెట్‌లోకి అతడిని ఎందుకు తెచ్చారు?

### ఎస్కేవై ఎంట్రీపై మండిపడుతున్న ఫ్యాన్స్

**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ సూర్య కుమార్‌యాదవ్‌పై ఆతని ఫ్యాన్స్ ఇపుడు మండి పడుతున్నారు. అసలు టెస్టు క్రికెట్‌లోకి ఆతడిని ఎందుకు తీసుకున్నారంటూ పోస్టులు పెడుతు న్నారు ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో అరంగేట్రం చేసిన సూర్య భారత బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేదు. కేవలం ఎనిమిది పరుగులుమాత్రమేచేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. టి20ల్లో నంబర్‌వన్ బ్యాటర్‌గాఉన్న ఎస్కేవై అదేఫామ్‌ను మిగతా ఫార్మాట్లలో కొనసా గించలేకపోయాడు. వన్డేల్లోనూ ఆతడు రాణించ లేదు. దీనితో ఆతనిపై తెగ విమర్శలువచ్చాయి. కేవలం టి20ల్లో మాత్రమే సూర్య రాణిస్తాడని, మిగతా ఫార్మాట్లలో ఇన్నింగ్స్ నిర్మించడం కూడా ఆతడికి రాదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేసారు.

## రోహిత్‌కు కోహ్లీ క్షమాపణలు

**నాగ్‌పూర్:** భారత్‌కెప్టెన్ రోహిత్‌శర్మకి స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ క్షమాపణలు చెప్పాడు. నాగ్‌పూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో రెండోరోజు రోహిత్‌శర్మతో కలిసి కాసేపు కోహ్లీ బ్యాటింగ్‌చేసాడు. ఈక్రమంలో ఓసారి పరుగుకి పిలిచిన కోహ్లీవెంటనే తన నిర్ణ యాన్ని మార్చుకున్నాడు. దాంతోఅప్పుడు సెంచరీకి చేరువలో ఉన్న రోహిత్‌శర్మ రనౌట్‌నుంచి తప్పించు కోడానికి ప్రమాదకర డైవ్‌చేయాల్సి వచ్చింది. మ్యాచ్‌లో 48వ ఓవర్‌వేసిన నాథన్ లయన్ బౌలింగ్‌లో బంతిని మిడ్ వికెట్‌దిశగా ఆపుష్‌చేసిన కోహ్లీ రెండు అడుగులుముందుకువసి సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని రోహిత్‌ను పిలిచాడు. దాంతో వేగంగా పరుగు అందుకున్న రోహిత్ పిచ్‌మధ్యలోకి వెళ్లాడు. కానీ సడెన్‌గా కోహ్లీనిర్ణయం మార్చాడు. బంతినేరుగా ఫీల్డర్‌వద్దకివెళ్లడంతో నో అంటూ కీపర్ ఎండ్‌వైపు క్రీజులోకి మళ్లీ వెళ్లిపోయాడు. కోహ్లీనో చెప్పేటైమ్‌కి పిచ్‌మధ్యలోకి వచ్చిన రోహిత్ మళ్లీ వేగంగా వెనక్కి రావాలని చూసాడు. కానీ అప్పటికే ఫీల్డర్‌బంతిని అందుకుని బౌలర్ నాథన్ లయన్‌కి త్రోచేయడంతోరోహిత్ క్రీజులోచేరేందుకు ఫుల్‌లెంగ్త్ డైవ్‌చేసాడు. దాంతో రనౌట్ ప్రమాదం తప్పింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు విరాట్‌కోహ్లీగ్రౌండ్‌లోనే క్షమాపణలు చెపుతూ కనిపించాడు.

# రెండోరోజూ టీమిండియాదే పైచేయి

## 321/7 స్కోరుతో ఆసీస్‌పై పట్టుసాధించిన భారత్



**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న తొలిటెస్టులో రెండోరోజు ఆటముగిసింది. శుక్రవారం ఓవర్‌నైట్‌స్కోరు 77/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా ఆటముగిసేసమయానికి 321/7 స్కోరుతో తిరుగులేనిస్థితిలో కొనసాగింది. ప్రస్తుతం క్రీజులో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా 66 పరుగులతో బ్యాటింగ్‌చేసాడు. 170 బంతుల్లో తొమ్మిది ఫోర్లుసాధించాడు. అక్షర్‌పటేల్ 52పరుగులతో ఇప్పటికీ బ్యాటింగ్‌లోనే ఉన్నాడు. 102 బంతుల్లో ఎనిమిది ఫోర్లు బాదాడు. గురువారం తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 177 పరుగులకే ఆలౌట్ కాగా భారత్ ప్రస్తుతం 144 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది. ఈరోజు మ్యాచ్‌లో నలుగురి ఆట హైలైట్‌గా నిలిచింది. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 120 పరుగులుచేసాడు. 212 బంతుల్లో 15ఫోర్లు, రెండు సిక్సులుబాదిసెంచరీ నమోదుచేయగా రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్ అర్ధసెంచరీలునమోదుచేయడంతోపాటు ఎనిమిదవ వికెట్‌కి అజేయంగా 81 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ ఇద్దరిజోరుతోనే భారత్‌జట్టు మెరుగైన ఆధిక్యాన్ని అందుకునే దిశగా అడుగులువేస్తోంది. ఆస్ట్రేలియా బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తున్న ఈ జంట బంతి ఏమాత్రం గతి తప్పినా నిర్దాక్షిణ్యంగా బౌండరీకి తరలించేస్తోంది. మ్యాచ్‌ముగుస్తున్న దశలో రవీంద్రజడేజా ఇచ్చిన సులువైన క్యాచ్‌ని స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌నేలపాలుచేసాడు.

అంతకుముందు రోహిత్‌శర్మ క్యాచ్‌ని కూడా స్మిత్ వదిలేయడం గమనార్హం. ఆస్ట్రేలియా కొత్త స్పిన్నర్ టాడ్ మర్ఫీ అరంగేట్రం మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసి అందరినీ విస్తుపోయేలాచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకూ 36 ఓవర్లు బౌలింగ్‌చేసిన మర్ఫీ 82 పరుగులిచ్చాడు. అలాగే కెఎల్‌రాహుల్ 20, విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, తెలుగు క్రికెటర్ కెస్‌భరత్ ఎనిమిది, అశ్విన్ 20 వికెట్లని మర్ఫీ పడగొట్టాడు. గత సెషన్‌లో జడేజా అక్షర్‌ని కూడా తన బౌలింగ్‌తో ఇబ్బందిపెట్టాడు. ఇప్పటివరకూ 114 ఓవర్లుభారత్ బ్యాటింగ్ చేసింది. శనివారం కనీసం ఒక సెషన్‌పూర్తిగా బ్యాటింగ్‌చేసినా మ్యాచ్‌పై మరింత పట్టుచిక్కే అవకాశం ఉంది.

# అరంగేట్రంలోనే ఐదు వికెట్లు తీసిన మర్ఫీ



**నాగ్‌పూర్:** భారత్‌తోజరుగుతున్న మొదటి టెస్ట్‌లో ఆసీస్ యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీ తన అరంగేట్రం టెస్టులోనే సంచలనం సృష్టించాడు. టెస్టుమ్యాచ్‌తో ఐదురోజుల ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ యువ స్పిన్నర్ తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆస్ట్రేలియా సీనియర్ స్పిన్నర్ నాథన్ లయన్ తడబడుతున్నవేళ కనీసం పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడిన అనుభవంకూడా లేని మర్ఫీ తన మ్యాజిక్‌చూపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తోంది. దాంతో బంతిని గింగిరాలు తిప్పుతున్న మర్ఫీ ముందురోజు చివరిసెషన్‌లో రాహుల్‌ను 20 పరుగులవద్ద ఔట్‌చేసాడు.

శుక్రవారం ఛతేశ్వర్‌పుజారాను ఏడోపరుగువద్ద, కెఎస్ భరత్‌ను ఎనిమిదోపరుగువద్ద, అశ్విన్ 20వ పరుగుల్లోను ఔట్‌చేసాడు. అంతేకాకుండా విరాట్‌కోహ్లీని 12పరుగులవద్ద ఔట్‌చేసి అందరినీ విస్తుపోయేలా చేసాడు. బ్యాటర్ పాదాల కదలికల ఆధారంగా బంతిని ల్యాండ్‌చేస్తున్న మర్ఫీ మ్యాచ్‌లో సెంచరీ బాదిన రోహిత్‌శర్మనికూడా తన లెంగ్త్‌తో ఇబ్బందిపెట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో శుక్రవారానికి ఆతడు 36 ఓవర్లు బౌలింగ్ చేయగా తొమ్మిది మెయిడిన్ అయ్యాయి. అలాగే 82 పరుగులు ఇచ్చాడు. అరంగేట్రం టెస్టులోనే ఐదు వికెట్ల మార్కు అందుకున్న ఆసీస్‌జాబితాలో స్కాట్ బొలాండ్, జోష్ హజ్లీల్‌వుడ్, పాట్‌కమిన్స్ నాథన్ లయన్ తదితరులున్నారు. ఇపుడు మర్ఫీ కూడా ఈ జాబితాలో చేరాడు. అరంగేట్రం మ్యాచ్‌లో ఐదువికెట్లు తీసిన 35వ బౌలర్‌గా ఆసీస్‌జట్టులో నిలిచాడు. నాగ్‌పూర్‌టెస్టులోనే మర్ఫీ మరో రికార్డుబ్రేక్‌చేసాడు. 1882 తర్వాత 23 ఏళ్లలోపు ఐదు వికెట్ల మార్కు అందుకున్న తొలి ఆస్ట్రేలియా స్పిన్నర్‌గా ఘనత సాధించాడు. ఈమ్యాచ్‌కుముందు కేవలం ఏడు ఫస్టక్లాస్‌మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అనుభవం మర్ఫీకి ఉంది.



## రోహిత్ శర్మ అరుదైన రికార్డు

**నాగ్‌పూర్:** భారత క్రికెట్‌జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ అదరుదైన ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న తొలిటెస్టులో శతకం బాదిన రోహిత్‌శర్మ కెప్టెన్‌గా మూడు ఫార్మాట్ల లోనూ సెంచరీసాధించిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు. ఈ రోజు మ్యాచ్‌లో టీబ్రేక్‌సమయానికి హిట్‌మ్యాన్ 207 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్స్‌లసాయంతో 118 పరుగులుచేయగా ఆతనికి జోడీగా ఉన్న రవీంద్ర జడేజా కూడా 82 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 34 పరుగులుచేసి క్రీజులో నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా టీమ్ 177 పరుగులకే ఆలౌట్‌కాగా టీ బ్రేక్‌కు 226/5తో నిలిచినభారత్ 49 పరుగుల ఆధిక్యంతో ఉంది. ముందురోజు 80 స్ట్రైక్‌రేట్‌తో 69 బంతుల్లోనే 56 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఈరోజుమాత్రం తొలిరెండు సెషన్లలో చాలా జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసాడు. విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, సూర్యకుమార్ యాదవ్ ఎనిమిది తక్కువ స్కోరుకే ఔట్ అయిపోవడంతో స్కోరుబోర్డుని నడిపించేబాధ్యత తీసుకుని హిట్‌మ్యాన్ నెమ్మదిగా ఆడి 171 బంతుల్లో 100 పరుగుల మైలురాయిని చేరాడు. టెస్టుకెరీర్‌లో రోహిత్‌శర్మకు ఇది తొమ్మిదవ సెంచరీ కాగా రెండున్నరేళ్లుగా టెస్టుల్లో శతకంకోసం రోహిత్‌నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. క్రికెట్ కెప్టెన్‌గా వన్డే, టి20, టెస్టుల్లో సెంచరీలు సాధించిన ఆటగాల్ల జాబితానుచూస్తే శ్రీలంక మాజీ క్రికెటర్ తిలకరత్నే దిల్షాన్ టాప్‌లో ఉన్నాడు. తర్వాత దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్, పాకిస్థాన్‌ప్రస్తుత కెప్టెన్ బాబర్ అజామ్ మాత్రమే ఈజాబితాలో ఉన్నారు. ఈరోజు సెంచరీతో రోహిత్‌శర్మకూడా చేరాడు. భారత మాజీకెప్టెన్‌లు ఎంఎస్‌ధోనీ, విరాట్‌కోహ్లీలకు ఈ ఘనత సాధ్యంకాలేదు.

## ఆసీస్‌తో వన్డే సిరీస్‌కూ బుమ్రా అనుమానమే



**న్యూఢిల్లీ:** ఆసీస్ సిరీస్‌లో అదిరే ఆరంభం పొందిన టీమిండి యాకు గట్టిషాక్ తగిలింది. వెన్నునొప్పినుంచి కోలుకుంటూ టీమిండియాకు దూరంగాఉంటున్న జస్‌ప్రీత్ బుమ్రా మరికొంత కాలంపాటు జట్టులోచేరడం అసాధ్యమని తెలుస్తోంది. ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆతడు చాలా కీలకం అవుతాడని అంచనావేసారు. గాయంనుంచి పూర్తిగా కోలుకో లేదు. దీంతో తొలిరెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో ఆతడు లేడు. చివరి రెండు టెస్టులతోపాటు తర్వాత జరిగే వన్డేసిరీస్‌లోకూడా బుమ్రా ఉంటాడని కొందరుచెప్పారు. బుమ్రా పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుంది. దీనితో ఆసీస్‌తో జరిగే చివరి రెండు టెస్టులకు కూడా బుమ్రా దూరం కానున్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటు న్నాయి. కొద్దిరోజులుగా ఎన్‌సిఎలో ఫుల్ టిల్ట్‌బౌలింగ్ సెషన్స్‌లో బుమ్రా పాల్గొంటున్నాడు. ఈక్రమంలో ఆతనికి వెన్నులో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదని అదే ప్రస్తుతం మంచి పరిణామమని ఎన్‌సిఎ అధికారులు చెపుతున్నారు. ఆసీస్‌తో వచ్చేనెల జరిగే వన్డేసిరీస్‌కు అయినా వస్తాడా రాడా అన్నది ఇప్పటికీ సందేహాంగానే ఉంది.

# పరుగులుపెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ: ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** లోక్‌సభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ దేశం అభివృద్ధి పథంలో స్థిరంగా ముందుకు పోతోందని తెలిపారు. 2023-24 లోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ కు కొత్తరెక్కలు తొడిగేందుకు మూలధన వ్యయం పెంపు మార్గాన్ని కేంద్రం ఎంచుకుందని వివరించారు. చైనాలో కరోనా సంక్షోభం వల్ల అంతర్జాతీ యంగా వస్తు ధరలు పెరిగాయని, ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరు గుతోందని, ఇలాంటి పరిస్థితులు, అంతర్జాతీయ ద్రవ్యో ల్బణ ఒత్తిళ్లమధ్య, సంక్షోభం నుంచి కోలుకుంటూ ప్రవేశపెట్టిన బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ వివరించారు. భారత్‌లోనే కాకుండా, అనేక దేశాల్లో వాతావరణ వైపరీత్యాల పరిస్థితి ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసిందని తెలిపారు. ఇక నూతన ఆదాయ పన్ను వ్యవస్థలో ఎలాంటి షరతులు లేని రిబేట్ పెంపుదల నిర్ణయం తీసు కున్నామని నిర్మల సభకు వివరించారు. తమ తప్పనిసరి అవసరాలకు అత్యధిక మొత్తంలో ఖర్చు చేసే తక్కువ ఆదాయవర్గాల వారికి ఇది ఎంత గానో ప్రయోజకరంగా ఉండే విధానం అని అభివర్ణించారు. రూ.9 లక్షల వేతనం ఉండే వ్యక్తి అందులో రూ.4.5 లక్షలకు మినహాయింపు కలగి



ఉండడం, అదే సమ యంలో కుటుంబం కోసం ఖర్చు చేసేం దుకు తగినంత డబ్బు ను కలిగిఉండడం అనే ది ఎల్లప్పుడూ సాధ్య పడకపోవచ్చని వివరిం చారు. మొత్తమ్మీద భారత దేశ ఆర్థిక అవ సరాలను సమతుల్యం చేసే బడ్జెట్ ఇదని నిర్మలా సీతారామన్ తాజా బడ్జెట్‌ను నిర్వచించారు. ఇక ఆహార సబ్సిడీల్లో కోత విధించారన్న విపక్షాల ఆరోపణల పట్ల కూడా ఆమె స్పందించారు. విపక్షాల వాదనల్లో పస లేదని, తాము ఆహార సబ్సిడీలను రూ.1.97 లక్షల కోట్లతో రెట్టింపు చేశామని స్పష్టం చేశారు.

## హిండెన్‌బెర్గ్ కట్టడికి అదానీ దూకుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జనవరి 24న హిండెన్‌బెర్గ్ భారత వ్యాపార దిగ్గజం అయిన అదానీ గ్రూప్‌ను టార్గెట్ చేసింది. కంపెనీ అనేక ఆర్థిక అక్రమా లకు పాల్పడిం దంటూ తన నివేదికలో ఆరో పించింది. పైగా కంపెనీకి ఉన్న అప్పులపై కూడా కామెంట్స్ చేసిం ది. దీనిపై తీవ్రంగా స్పం దించిన అదానీ గ్రూప్ హిండెన్ బెర్గ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ప్రకటించింది. అమెరికా రీసెర్చ్ సంస్థపై ఎలా చర్యలు తీసుకోవాలనే విష యంపై గౌతమ్ అదానీ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తాజాగా అమెరికాకు చెందిన వాచ్‌టెల్ న్యాయ సంస్థను నియమించుకున్నారు. వాల్ స్ట్రీట్‌లో వాచ్‌టెల్, భయంకరమైన రక్షణ న్యాయ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ చర్యల ద్వారా ఇన్వెస్టర్ల లో కంపెనీ ఆర్థిక ఆరోగ్యంపై ధైర్యాన్ని నింపే ప్రయ త్నంలో భాగంగా అమెరికా కంపెనీని న్యాయపోరాటానికి నియమించుకుంది. అదానీ గ్రూప్ రక్షణకు నాయకత్వం వహి స్తున్న సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ సంస్థ కార్యాలయంలో సమ్మేళనం ద్వారా వాచ్‌టెల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్‌కు సిరిల్ ష్రాఫ్ నాయకత్వం



వహిస్తున్నారు. మంగళదాస్ కుమార్తె గౌతమ్ అదానీ కుమారుడిని వివాహం చేసుకుంది. దీంతో న్యాయపరంగా హిండెన్‌బెర్గ్‌ను ఎదుర్కొనేందుకు, వాచ్‌టెల్ అదానీ గ్రూప్‌కు సలహాదారుగా నిలవనుంది. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైనప్పటి నుంచి అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతి కూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 123.52 పాయింట్లు క్షీణించి 60,682.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.95 పాయింట్లు నష్టపోయి 17,856.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, రిలయన్స్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. పేటిఎం నుంచి అలీబాబా గ్రూప్ మిగిలిన 3.4 శాతం వాటాను కూడా ఉపసంహారిం చుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో పేటిఎం షేరు శుక్రవారం 7.82శాతం నష్ట పోయి 650.75 రూపాయల వద్ద నిలిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లకు శుక్రవారం కొనుగోళ్ల మద్దతు లభించింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు అత్యధికంగా 5.20శాతం పెరిగింది. తర్వాత సెంట్రల్ బ్యాంకు 2.39 శాతం, యూకో బ్యాంకు 1.81 శాతం, యూనియన్ బ్యాంకు 1.52 శాతం పెరిగాయి.




## ఎయిర్‌బస్‌తో ఎయిరిండియా భారీ డీల్

**వాణిజ్యం**


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** టాటా ఆధీనంలో ఉన్న ఎయిరిండియా, అమెరికాకు చెందిన విమానాల తయారీసంస్థ ఎయిర్‌బస్‌తో భారీ డీల్ కుదుర్చు కున్నట్లు సమాచారం. వచ్చే వారం ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదురుతుందని ఎయిరిండియా వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందానికి సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించలేదు. ఈ ఒప్పందంపై స్పందించేం దుకు ఎయిరిండియా సుముఖత చూపలేదు. ఇప్పటికే మరో విమానాల తయారు దారు సంస్థ బోయింగ్‌తోనూ సుమారు 200 విమా నాల కొనుగోలు ఒప్పందంపై ఎయిరిండియా ఒప్పందం కుదుర్చుకుందని సమాచారం. టాటా ఆధీనంలోని ఎయిరిండియా తన విమానాల సర్వీసులను మరింతగా విస్తరించాలని భావి స్తున్నది. ఈ మధ్యే ఎయిరిండియా చీఫ్ క్యాప్ బెల్ విల్సన్ మాట్లాడారు. కొత్త విమానాల కోసం తమ సంస్థ ఆర్డర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. చివరిసారిగా ఎయిరిండియా 16యేళ్ల క్రితం కొత్త విమానాలను కొనుగోలు చేసింది. అప్పటి నుంచి 2005 వరకు ఒక్క విమానం కూడా కొనుగోలు చేయలేదు. చివరిసారిగా 111 విమానాల కోసం బోయింగ్‌తో 68, ఎయిర్ బస్‌తో 43 విమానాల కోసం 10.8 బిలియన్ డాలర్ల భారీ డీల్‌ను కుదుర్చుకుంది. కాగా ఇప్పుడు ఎయిర్ బస్ 250 విమానాల డీల్‌లో భాగంగా ఎ350 విమానాలు 40 ఉండే ఛాన్స్



ఉంది. ఈ విమానాలను నిర్వహించే మొదటి భారతీయ విమానయాన సంస్థగా ఎయిరిండియా చరిత్రలో నిలిచిపోనుంది. గతంతో ఎయిరిండియా ఎ330 విమానాలను నడిపింది. ఏవియేషన్ కన్సల్టెన్సీ సిఏపిఏ ప్రకారం 2024 నాటికి భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు 17 వందల విమానాల కోసం ఆర్డర్లు చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో 5 వందల విమానాలను ఎయిర్ ఇండియానే కొను గోలు చేసే అవకాశం ఉంది. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఒక్కటే 260కిపైగా విమానాలు నడుపుతోంది ఇండిగో కూడా ఈ మధ్యే భారత్ టర్కీ లీజ్‌పై బి777 విమాన సర్వీసును ప్రారంభించిన విషయం విదితమే.

## కోటక్ మహీంద్రా బ్యాంకు ఎఫ్‌డి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఆర్‌బిఐ రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచిన తర్వా త కోటక్ మహీంద్రా బ్యాంకు ఎంపిక చేసిన కాలపరి మితి ఫిక్స్‌డ్ డిపా జిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయిం ట్ల వరకు పెంచింది. 180 నుంచి 363 రోజుల సాధారణ డిపాజిట్లపై 6శాతం, 364 రోజుల డిపా జిట్‌పై 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులఎఫ్‌డిపై 6.90 శాతం, 390 రోజుల నుంచి 2 సంవత్సరాలలోపు ఎఫ్‌డిలపై 7.10 శాతం వడ్డీ పొందవచ్చు. ఈ డిపాజిట్లన్నింటిలోనూ సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50శాతం వడ్డీరేటును పొంద వచ్చు. అంటే సీనియర్ సిటిజన్లు ఈ బ్యాంకులో గరిష్టంగా 7.60 శాతం వడ్డీరేటు వరకు పొందుతారు. ఈ కొత్త రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. సవరించిన వడ్డీరేట్లు దేశీయ,ఎన్ఆర్ఒ, ఎన్ఆర్ఇ రూ.2 కోట్లలోపు డిపాజిట్లకు వర్తి స్తాయి.




## రూ.75వేల కోట్ల రిలయన్స్ పెట్టుబడులు

**ముంబై, ఫిబ్రవరి 10:** భారత వ్యాపార దిగ్గజం, బిలియనీర్ రిలయన్స్ గ్రూప్ అధినేత ముకేష్ అంబానీ భారీ ప్రకటన చేశారు. రిలయన్స్ రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ముఖేష్ అంబానీ టెలికం సేవలు, రిటైల్, న్యూ ఎనర్జీ రంగాల్లో రూ.75 వేల కోట్లను ఇన్వెస్ట్ చేస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని గ్రూప్ రానున్న నాలుగేళ్లలో పెట్టుబడుల రూపంలో పెడుతుందని యూపి ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో వెల్లడించారు. ఈ మెగా పెట్టుబడుల నిర్ణయం ద్వారా రానున్న కాలంలో ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయని తెలుస్తోంది. సమావేశంలో మాట్లాడిన రిలయన్స్ గ్రూప్ అధినేత డిసెంబర్ 2023 చివరి నాటికి యుపి వ్యాప్తంగా తమ 5జి సేవలను జియో అందుబాటులోకి తెస్తుందని వెల్లడించారు. ఆయిల్ నుంచి టెలికం వరకు వ్యాపారాల్లో విస్తరించిన తమగ్రూప్ రానున్న కాలంలో 10 గిగావాట్ల సామర్థ్యం కలిగిన రెన్యూవల్ బయో ఎనర్జీ వ్యాపారాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ యేడాది కేంద్ర బడ్జెట్లో గ్రీన్ ఎనర్జీ రంగానికి ప్రాధాన్యతను పెంచడం భారత అభివృద్ధికి పునాది వేసిందని అన్నారు. ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 ఫిబ్రవరి 10-12 వరకు జరుగు తుంది. దీనిని శుక్రవారం లక్నోలో ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఇందులో కంపెనీ ప్రకటించిన పెట్టు బడుల ద్వారా రానున్న కాలంలో లక్ష ఉద్యోగాల కల్పన జరుగు తుందని అం బానీ తెలిపారు.




aa Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at thire printing Press and Warangal cross Road, Edulapuram, Khammam-507003, Ponees:253535, RNI No. 10685/02, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.H/SD/337/12-14 **postal liance :L/R NP KHM-8/12-14.**

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

అర్హులైన పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయిన రాష్ట్ర ప్రబుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్రామాల్లో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి నేటీకి లబ్దిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. పేదలకు 129 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేటాయించి పేదలకు పక్కా ఇల్లు కట్టించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టినందున కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని కోరారు. ఉపాది కూలీలలకు టెంటు, మెడికల్ కిట్లు, పార, గడ్డపార, తట్ట, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని



కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బారీ కోత పెట్టారని దీని ప్రభావం ఉపాధి కూలీలపై తీవ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, జిల్లా కమిటీ సబ్యులు గుంజ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క హామీనైనా కేసీఆర్ నెరవేర్చారా: హరి శంకర్‌గౌడ్

**ఆలేరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**


ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్క హామీనైనా నెరవేర్చారా అని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం న మండల కేంద్రంలో కొలనపాక గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ తెర్యాల శంకర్ అద్యక్షతన జరిగిన ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి మాజీ పార్లమెంట్ సబ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, జిల్లా బీజేపీ అద్యక్షులు పివి శ్యాం సుందర్‌రావులు హాజరై ఈ సందర్భంగా హరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను అప్పగిస్తే అప్పుల కుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కె దక్కుతుందని బంగారు తెలంగాణను బార్లు బీర్ల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ నందకుమార్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, జిల్లా శక్తి కేంద్ర ఇంచార్జులు కేసీరెడ్డి శేఖర్‌రెడ్డి, తుమ్మల మురళీదర్‌రెడ్డి, మండల అద్యక్షులు



దైసరి రాఘవేంద్రగౌడ్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, తడిసిన మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రతినిధి నల్లమాస రాజుగౌడ్, మాధురి చంద్ర, జిల్లా మహిళా మెర్చా కోశాదికారి శ్రీమతి, కుమ్మరిండ్ల లక్ష్మీ, మిట్టపల్లి బాస్కర్, మిట్టపల్లి సతీస్ తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ మహోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ

**అర్వపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



జాజిరెడ్డిగూడెం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేస్‌గౌడ్ మేనకోడులు స్వామి, కిరణ్, అడివేంల బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు నోముల లింగయ్య కూతురు శ్రీజ అకిల్, సూర్యాపేట బీఆర్ఎస్ మండల నాయకులు ఈదుల యాదగిరి కుమార్తె, బైరబోయిన నాగయ్యకుమారుడు వేణుగోపాల్ కావ్యల వివాహాలకు శుక్రవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంపీపీ బోరవోలు రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు గుండగాని సోమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోడ్డు రామలింగయ్యయాదవ్, పంది యుగేందర్, రాచకొండ సురేష్, మిర్యాల వెంకన్న, కుంభం యాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చందంపేట,10పిబ్రవరి,ప్రభాతవార్త:**



నేరేడుగొమ్ము మండలం వైజాక్ కాలనీ పర్యాటక ప్రాంతంగా గుర్తించి ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ప్రస్తావించారు.ఇందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు,కాలనీవాసులు శుక్రవారం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దూడ బావోజి మాట్లాడుతూ నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ వైజాక్ కాలనీవద్ద ఎకో టూరిజంను, వైజాక్ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం కోసమే ఓపెన్ జిమ్‌లు: నగేష్

**ఆలేరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



ప్రజా ఆరోగ్యం కోసమే ఓపెన్ జిమ్ అని, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జడ్పిటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ డాక్టర్ కూడుదల నగేష్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ యూత్ నాయకులు పల్లె సంతోష్ ఏర్పాటు చేసిన పిట్నెస్ జిమ్‌ను ప్రారంబోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరు మండల పట్టణ ప్రజలందరూ ప్రతినిత్యం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోఆప్షన్ ఎండీ గౌస్, క్రేరే అజయ్, పల్లె సంతోష్, పర్రె రమేస్, నాలం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మోతె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రావికుంట తండ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, సర్పంచ్ బూక్య బూబా మల్సూర్, ఎస్ఎంసీ చైర్మన్ బూక్య సునీత వీరు, ఉపాధ్యాయులు రవీందర్, దామళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధనియాకుల గురవయ్య వర్ధంతిని జయప్రదం చెయ్యాలి: సీపీఎం

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



ధనియాకుల గురవయ్య 24వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామ్రేడ్ ధనియాకుల గురవయ్య చిన్నతనం నుండే ఎర్రజెండా పక్షాన అనేకమైన పోరాటాలు నిర్వహించి పాలేరుల సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని అనేకమైన ఉద్యమాలు నిర్వహించి రైతుల పక్షాన వ్యవసాయ కూలీలకు దళితులకు ఇండ్లు ఇంటి స్థలాల సమస్యలపై కూలీలకు గిట్టుబాటు ధర రైతులకు పండించిన పంట మద్దతు ధర ఇవ్వాలని అనేకమైన పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం రేపు జరగబోయే వర్ధంతి సభను మండల కేంద్రంతో పాటు అన్ని శాఖలలో వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలకమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, కొండమీది రాములు, బొమ్మిరెడ్డి, గోపిరెడ్డి, నెమ్మది అడిమయ్య, ఇరుగు రమేష్, కొండేటి రాములు, ఐయితబోయిన సత్యం, లక్కపాక ముత్తయ్య, రణబంగ బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్‌లు అందజేసిన ఎంపిపి



అడవిదేవులపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండల పరిధిలోని మొలకచెర్ల ,ఉల్సాయిపాలెం గ్రామ పంచాయితీలనందు శుక్రవారం 8మంది లబ్దిదారులకు సదరం సర్టిఫికెట్‌లను ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిలో ఆరుగురు వికలాంగులు పెన్షన్ పొందడానికి ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. గతంలో సదరం ధృవీకరణ పత్రం పొందాలంటే అనేక ఇబ్బందులు పడేవారని, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి,దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయేవారని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సదరం శిబిరాల నిర్వహణ సులభతరం చేసిందని అన్నారు. సదరం సర్టిఫికెట్‌కోసం ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే దివ్యాంగులకు ఏరోజు ఎక్కడ క్యాంపుకు హాజరుకావాలో తెలిసిపోతుందని తెలిపారు.అంతేకాకుండా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నెలనెలా కేటగిరీలవారిగా సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు,కేవలం నెల రోజుల్లో అర్హులకు సర్టిఫికెట్‌లు అందేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలకరకుంట తండ సర్పంచ్ కుర్ర పకీర, ఎంపిడివో మసూద్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి పనులు ప్రారంభించిన ఎంపిపి



చందంపేట,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపిపి బాణావత్ పద్మ హన్మనాయక్ అన్నారు. శుక్రవారం నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామ పంచాయితీ మేగావత్ తండా, మోసంగడ్డ తండా గ్రామ పంచాయితీలో ఎంపిపి నిధులతో డ్రైనేజి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి ఊరు ,తండాలలో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని తిరుపతయ్య, సర్పంచ్ హంస్య,ఉప సర్పంచ్ అంబలి,పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం రమేష్,బిఆర్ఎస్ నాయకులు భరత్, సాగర్,బాలు,గణేష్,దాను,లక్ష్మా,నెహ్రూ,దశ,శ్రీను,బిచ్య,గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు. ఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

### ....హుస్సేన్ నాయక్



చింతపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ అన్నారు.ప్రజా ఘోష బిజెపి భరోసా శక్తి కేంద్రాల ఇన్చార్జ్ ఆధ్వర్యంలో దేవరకొండలో జరిగే సమావేశానికి వెళుతూ మార్గమధ్యలో శుక్రవారం ఆయన చింతపల్లి శిరిడి సాయినాధుని దర్శించుకున్నారు. మొదటిసారి చింతపల్లికి విచ్చేసిన హుస్సేన్‌నాయక్‌ను,బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డిని మండల గిరిజన మోర్చ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నారని,బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని అభివృద్ధి చేస్తానంటూ గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. నిరంకుశ అవినీతి కుటుంబ పాలన చేస్తున్న బిఆర్ఎస్ నేత కెసిఆర్ మెడలు వంచేందుకు బిజెపి మీ దగ్గరకు వచ్చిందని అన్నారు. అన్ని రంగాలలో విఫలమై ప్రజల సమస్యలు,బాగోగులు పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైయిందని అన్నారు.బిజెపితో భుజంభుజం కలిపి బిజెపి ఉద్యమాలకు మద్దతు పలకాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జరుపుల కళ్యాణ్‌నాయక్, బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వినోద్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి, సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు మంగులాల్ నాయక్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# హైవే దిగ్బంధం విజయవంతం చేయాలి



కేతేపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తూ,కేంద్ర ప్రభుత్వం చేస్తున్నజాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 13న హైదరాబాద్ విజయవాడ హైవే65దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని మహజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ కుందూరు సోమన్న మాదిగ పిలుపునిచ్చారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని చెప్పి అధికారంలోకి 9సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా మాదిగ, మాదిగ ఉప కులాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.ఇందుకు నిరసనగా ఈ నెల 13న మహాజననేత మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం జరిగే హైదరాబాద్ విజయవాడ హైవే 65 దిగ్బంధానికి మాదిగ, మాదిగ ఉప కులాలు వేలాది సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కేతేపల్లి మండల కమిటి సీనియర్ నాయకులు వంగూరి రామన్నమాదిగ, ఇన్చార్జ్ వంగూరి ప్రసాద్‌మాదిగ, అధ్యక్షులు పందిరి రమేష్,వంటెపాక కళ్యాణ్, సిద్దు, కుమ్మరి ఉపేందర్, శివ,బొజ్జ సందీప్,బొల్లేపల్లి ఉపేందర్, ఎర్ల విజయ్, జీవన్,రమణ, స్నేహ, కోట మరియమ్మ, సోనియ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాలయ శాఖ లీగల్ ఆఫీసర్‌గా కొమురయ్య



ఆలేరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: రాష్ట్ర దేవాదాయ శాఖ లీగల్ ఆఫీసర్‌గా మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ అయిల కొమురయ్య శుక్రవారం హైదరాబాద్‌లో నియామకం అయ్యారు. గతంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు లీగల్ ఆఫీసర్‌గా సికింద్రాబాద్ కోర్టు ఏజీపీగా తన విధులను నిర్వర్తించారు. ఆయనను సీనియర్ కౌన్సిల్‌గా మోహనరావు తదితరులు అభినందించారు. కొమురయ్య నియామకం పట్ల ప్రేమ సేవా సదనం తరపున డైరెక్టర్ ఖుర్షీద్ పాషా, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, బొందు గుల మాజీ సర్పంచ్ రాంగోపాల్ రెడ్డి సభ్యులు వెంకటేష్, బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### ... డాక్టర్ చందూలాల్ నాయక్

చందంపేట,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చందంపేట మండలం హాంక్యతండాలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చందూలాల్ నాయక్ అన్నారు.శుక్రవారం ఆయన హాంక్యతండాలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మంగమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిచూపు సమస్య ఉన్నవారు ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆధార్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవచ్చని , అవసరమైనవారికి మందులు, కంటి అద్దాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, శరత్‌నాయక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముకుల్ వాస్నిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాశం నరేష్‌రెడ్డి

తిప్పర్తి,10ఫిబ్రవరి, ప్రభాతవార్త:



ఢిల్లీలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ, రాజ్యసభ సభ్యులు ముకుల్ వాస్నిక్‌ను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. పతనమవుతున్న ప్రజా స్వామ్య ,రాజ్యాంగ విలువల పరిరక్షణకొరకు, కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాల రూపకల్పన చేయవలసిందిగా నరేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నిరుద్యోగులు , విద్యావంతులు , కార్మికులను కాంగ్రెస్ పార్టీవైపు ఆకర్షించేలా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయాలని,మీ అనుభవాలను కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి ఉపయోగించాలని ఈ సందర్భంగా ముకుల్ వాస్నిక్‌ను కోరారు.అనంతరం మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మణ్‌రావు ఘుమ్రేతో కలిసి జనరల్ సెక్రటరీని పూలమాలలతో సత్కరించారు.

# రైతులకు అవగాహన

## ....వ్యవసాయ అధికారి

కేతేపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:



ప్రస్తుత యాసంగి వరిపంటపై చీడపీడల నివారణకై తీసుకోవాల్సిన జాగత్తలపై కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం రైతులకు అవగాహన కలిగించారు. శుక్రవారం ఆయన కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో వివిద రైతుల పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరి పొలాలు నాట్లు వేసి 45రోజులు అవుతున్నదని, ఈ సమయంలో వరి ఎర్రబారుతుందని పురుగులమందులు పిచికారి చేయవద్దని సూచించారు.రానున్న రోజుల్లో చలి తీవ్రత తగ్గి ఉష్ణోగ్రతలు పెరిగి వరిలో వ్యాధులు తగ్గుముఖం పడతాయని అన్నారు. పైరుకు నేల అనువుగా లేని చోట సూక్ష్మ పోషకాలు అందక ఎర్రబారుతుందని, ఈ దశలో 13.0.45అనే ఎరువును ఒక లీటర్‌నీటికి 5గ్రాములు , ఫార్ములా 4అనే మందులు లీటర్‌కు 2గ్రాములచొప్పున పిచికారి చేయాలని తెలిపారు.అదేవిదంగా అగ్గితెగులు,కాండం తొలుచుపురుగు గమనించినట్లైతే తమ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగు నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏ రవి,రైతులు యాదగిరి, సతీష్,జానకిరాములు, రాము, పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై రోడ్డెక్కిన రైతులు

తిప్పర్తి,10ఫిబ్రవరి, ప్రభాతవార్త:



విద్యుత్ కోతలను నిరసిస్తూ తిప్పర్తి మండల కేంద్రంలోని అద్దంకి నారె రహదారిపై శుక్రవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు.అనంతరం సబ్‌స్టేషన్ ముట్టడించి, విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ స్థితిలో ఉన్నామని రైతులు వాపోయారు. ప్రభుత్వం చెబుతున్న 24గంటలు ఉచిత విద్యుత్ పేరుకు మాత్రమేనని అన్నారు. సాగు చేస్తున్న వరి పంటపొలాలు ఇప్పటికే అగ్గితెగులు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లిందని, పంటలకు మోటార్లు నడవక నీరులేక ఎండిపోతున్నాయని ఆవేదన చెందారు. తిప్పర్తి సబ్‌స్టేషన్‌లో సంబందిత అధికారులు ఏ రైతు ఫోన్ చేసినా స్పందించరని,స్థానికంగా లైన్‌మెన్ ఉండవలసినప్పటికీ ఇక్కడ నివాసం ఉండక పోవడంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గతంలో ఉన్న అదికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేవిదంగా ,విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పల ఎల్లయ్య, గుండు రవి గౌడ్, గుండు శ్రీనివాస్ గౌడ్,చింతకుంట్ల నాగరాజు, పోలగోని శ్రీనివాస్ గౌడ్, పాల్వాయి వెంకటరెడ్డి, బత్తిని సోమరాజు, గుండా వినయ్ , గోలి జగన్‌రెడ్డి, వల్లపురెడ్డి వెంకటరెడ్డి, సైదులు,వెంకన్న,నాగరాజు, కొండయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి: రంగారెడ్డి

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మార్చి 1,2,3 తేదీల్లో మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం 3వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని అహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎన్ఎస్‌పి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములుతో కలిసి పోస్టర్లు అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 1న 10వేలమందితో బహిరంగసభ ఏర్పాటు చేశామని, సభకు సిపిఎం కేంద్ర నాయకులు బృందాకరత్ అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రధానంగా మహాసభల్లో పోడు భూములకు హక్కు పత్రాలు, పదిశాతం రిజర్వేషన్ల అమలు, తండా పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, గిరిజనబంధు తదితర సమస్యలపై ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ధీరావత్ రవినాయక్, ముడావత్ రవినాయక్, పాపానాయక్, వెంకటేశ్వర్లు, వినోద్, సైదా, దేశిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా త్రయాహ్నిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు



త్రిపురారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని బాబుసాయిపేటలో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణిసత్యభామ సమేత మువ్వ వేణుగోపాలస్వామి వారి త్రయాహ్నిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి వేదపండితుల వేదమంత్రోచరణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవస్థాన ఉత్సవ కమిటి నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజచిన్నయర్ స్వామి వారి మంగళాశాసనములతో ఈనెల 10 నుండి 13 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా విష్వక్సేన పూజ, పుణ్యహవాచనం, దీక్షాధారణ, ముత్యం గ్రహణం, అంకురార్పన తదితర కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్



కేతేపల్లి,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 10వ వర్డు మెంబర్ ఆవుదొడ్డి ఎల్లయ్య కుమార్తె పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ కేశయ్య, తిరుపతి,వీరయ్య, తోట సైదిరెడ్డి, వంటపాక సతీష్ ,చనగోని రాజశేఖర్ ,పందిరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ లేని వాహనాలు నడిపితే కేసులు నమోదు

త్రిపురారం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ గుండు శోభన్‌బాబు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించి రిజిస్ట్రేషన్, నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడిపితే వాహన యాజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించి ప్రమాదాలబారిన పడకుండా చూడాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘీక శక్తులపై పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉంటుందని, అందులో భాగంగానే ఇటీవల మండలంలో నమోదైన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, గంజాయి తదితర మాధకద్రవ్యాల వినియోగం, విక్రయంపై పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎఎస్ఐ సట్టు రామయ్య తదితరులున్నారు.

# అంబేద్కర్‌పై అనుచితవ్యాఖ్యలు తగవు: డాక్టర్ రాజు



మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కొందరు వ్యక్తులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులందరు ఖండించాలని ప్రముఖ సామాజికవేత్త, బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జాడి రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని షెడ్యూల్‌కులాల సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమారా ప్రసాద్ అంబేద్కర్‌ను ఉద్దేశించి గాంధీని గాడ్సే చంపినట్లు నేను అంబేద్కర్ పుస్తకాన్ని చదివే సమయానికి అంబేద్కర్ బతికిఉంటే మరో గాడ్సేలాగా అతని చంపేస్తానంటూ సామాజికమాధ్యమంల్లో పోస్టు చేసిన నిందితుడు హమార ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. గతంలో మిర్యాలగూడ పట్టణంలో పరువు హత్యకు గురైన ప్రణయ్ హత్యను సమర్ధిస్తూ నిందితుడు ప్రసాద్ పోస్టులు చేశారన్నారు. నిందితుని వ్యాఖ్యలను ఖండిస్తూ రాజ్యాంగాన్ని, అంబేద్కర్ విగ్రహాలను, అంబేద్కర్ ఆలోచనలను కించపరిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి కొత్తపల్లి బాబురావు, గుడిపాటి శ్రీరాములు, ఏరుకల జనార్ధన్, డివి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఎంసిపిఐయూ నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అన్నారు. ఎంసిపిఐయూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం మిర్యాలగూడ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్య, వైద్య ఉద్యోగ ఉపాధి స్త్రీ శిశు సంక్షేమ రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా నివృత్తి ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు డబుల్‌బెడ్‌ల్లో పథకాన్ని పేదలకు అమలు చేసి ఇంటి బంధు పథకం తెచ్చి ఇండ్లు లేని పేదలకు రూ.10లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎవికెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, నాయకులు జ్యోతి, సందీప్, కాశీ, కిరణ్, వెంకన్న,

# అరకొర వేతనాలతో అవస్థలుపడుతున్నాం..ఆదుకోండి..జీతాలు పెంచండి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మహిళల స్వయం సమృద్ధి కొరకు వారిని సంఘటితపరిచి పొదుపు సంఘాలతో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి, సంఘాల పటిష్టతతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విఓఎలు కోరారు. తమ సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు మండలాల విఓఎలు తమకు వేతనాలు పెంచడంతో పాటు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు తమ వేతనాలను నేరుగా బ్యాంక్ ఖాతాలోనే జమ చేయాలని స్థానిక స్త్రీశక్తి భవనం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కప్పల లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పలు పథకాలపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు అమలు బాధ్యతలను కూడా నిర్వహిస్తున్న తమకు 25వేల కనీస గౌరవ వేతనంతో పాటు ప్రతి నెల వేతనాలను బ్యాంక్‌ఖాతాలతో జమ చేయడంతో పాటు గుర్తింపుకార్డులు, డ్రస్‌కోడ్ అమలు చేయాలన్నారు. ప్రస్తుతం తమకు ప్రభుత్వం అందిస్తున్న రూ.3900 గౌరవవేతనంతో తమ కుటుంబాలు ఆర్థికలితో అలమటించడంతో పాటు ఉద్యోగ భద్రత లేక అనేక



ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్రె పద్మ, మల్లిరెడ్డి అరుణ, చెన్నబోయిన జానకి, శౌరమ్మ, మంగమ్మ, కృష్ణవేణి, రాజేశ్వరి, లక్ష్మి, చింతకాయల రేణుక, స్రవంతి, మట్టపల్లి శేఖర్, అదిమూల లక్ష్మణ్, నిర్మల, చంద్రకళ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న సర్పంచ్ యాతం లక్ష్మి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామానికి చెందిన బంటు నాగమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. కుటుంబ పోషణ గడవలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి నెలకు సరిపడ బియ్యం వంట నూనెతోపాటు కిరాణా సామాగ్రి కొనుగోలు చేసి నాగమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధితో పాటు గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులుయాదవ్, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, వార్డు సభ్యులు అల్గునూరి ఈదయ్య, బంటు సైదులు, బిఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు వేముల సందీప్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మధుసూదన్, మామిడి సైదులు, దొమ్మటి



శ్రీరాములు, పున్నయ్య, దొంతగాని సతీష్, చింతకాయల మధు, ఎల్లుట్ల గురువయ్య, నాగాచారి, దయాకర్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

వేములపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

వేములపల్లి మండలం రావులపెంట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదివే నిరుపేద విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఛైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగి ఫౌండేషన్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదివిన పాఠశాలలకు సహకారం అందించాలన్నదే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, నవీన్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. మంగళ, అయాజ్ అలీ, ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి,



శ్రీధర్‌కుమార్, మైనం కృష్ణయ్య, నల్లమేకల వెంకయ్య, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, కోటేష్, రజనీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో కంటి వెలుగుకు ప్రజా స్పందన

## -మండల వైద్యాధికారి డా.సంజయ్

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు రెండవ విడత కార్యక్రమానికి మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని మండల వైద్యాధికారి, పాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సంజయ్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య పరీక్షల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డా.సంజయ్ మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. కొంత మందికి ప్రత్యేక కళ్లజోళ్లు తయారు చేయడం కోసం ఆర్డరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వాన్ని నివారించేందుకు ఏర్పాటు చేసిన



ఉచిత కంటి వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం వైద్యాధికారులతో పాటు ఎఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సిపిఐ ధర్నా

చందంపేట,10ఫిబ్రవరి,ప్రభాతవార్త:



24గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని రైతులను మభ్యపెడుతున్నారని, కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఒరిగిందేమి లేదని సిపిఐ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి అన్నారు. శుక్రవారం చందంపేట మండలం చిత్రియల గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులతో చెలగాటం ఆడుతున్నారని, విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్న దుస్థితి నెలకొందని అన్నారు.వెంటనే సంబందిత అధికారులు స్పందించి రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బడేటి కిష్టయ్య, సిహెచ్ వెంకటయ్య,జూలూరు మహేష్,చంద్రయ్య, వెంకటయ్య, శ్రీనయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడ వితరణ

గరిడేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ప్యూర్‌ఫైడ్ వాటర్ మిషన్‌ను అందించి తమ వితరణను చాటుకున్నారు. విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని మెరుగైన తాగునీటిని అందించి వారి ఆరోగ్య రక్షణకోసం 12వేలతో ప్యూర్‌ఫైడ్ వాటర్ మిషన్‌ను శుక్రవారం అందచేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య తెలిపారు. ఎంతో అవసరమైన తాగునీటిని అందించే ప్యూర్‌ఫైడ్ మిషన్ అందించడంపట్ల బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడ కీతవారిగూడెం బ్రాంచి మేనేజర్ శంకర్, బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దొడ్డి సుదర్శన్ మృతి చెందారు. బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ, కౌన్సిలర్ శేపూరి రవిందర్ శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మర్రి వెంకట్‌రెడ్డి, మొర్రు ధనుంజయ, ఆనగంటి తిరుమలేష్, మర్రి హరీష్‌రెడ్డి, నీలకంఠం శ్రీను, మొర్రు నరేష్, అనగంటి సురేష్, పొట్లపల్లి శివ, మంత్రి శ్రవణ్, మైల సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## -ఎంఈఓ బాలునాయక్

*వేములపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని వేములపల్లి మండల విద్యాధికారి బాలజీనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు దాత తాళ్ల వెంకటేశ్వర్లు సహకారంతో 212మంది విద్యార్థులకు అందించిన షూ, టైబెల్టులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు వినయంతో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని మంచి మార్కులు పొందాలన్నారు. క్రమశిక్షణను అలవర్చుకుని ఉన్నత చదవులు చదివి, భవిష్యత్తును బంగారం చేసుకోవాలని ఆకాంక్షించారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు తాళ్ల లింగయ్య, సుగుణమ్మ జ్ఞాపకార్థం గ్రామంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. తాళ్ల వెంకటేశ్వర్లు సహకారంతో ఏర్పాటు చేసిన తాళ్ల లింగయ్య, సుగుణమ్మ స్మారక గ్రంథాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దాత వెంకటేశ్వర్లును ఎంఈఓ బాలునాయక్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోల సైదులు, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి



వల్లంపట్ల అబ్రహం, జడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు రాంచంద్రయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెరుమండ్ల నగేష్, ప్రైమరీ పాఠశాల చైర్మన్ వి.సైదులు, ఉపాధ్యాయులు రమేష్, గురునాథం, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, నైమా కౌసర్, కరుణశ్రీ, వాలంటీర్ ప్రేమ్‌సాగర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ టీచర్లు అనిత, వార్డు సభ్యులు పెరుమాండ్ల రమేష్, కాంతమ్మ, బీసీ సంఘం నాయకులు బయ్య సైదులు, చింతకాయల సైదులు, దామెర్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అగ్రగామిగా నిలిపిన కెసిఆర్

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అగ్రగామిగా నిలిపారని, తెలంగాణ మోడల్‌గా దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రపంచంలో నెంబర్‌వన్‌గా నిలిపేందుకు బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌తో కలిసి మాట్లాడారు. బిఆర్ఎస్ నేతగా ఖమ్మం, నాందేడ్‌తో పాటు ఎక్కడ నిర్వహించిన సభలలోనూ ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. అన్ని కులాలను గౌరవించాలనే ఆకాంక్షతో ప్రభుత్వ సొమ్ముతోనే రాష్ట్ర రాజధానిలో భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతును రాజు చేసేందుకు రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇలాంటి పథకాలనే



తమ రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని ఇతర రాష్ట్రాల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ముందస్తు ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ప్రాంత నాయకులు జోస్యం చెబుతున్నారని ఎద్దేవా చేశారు. నిర్దేశించిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి యువతి వివాహానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య, మీనమ్మల కుమార్తె వివాహానికి ముందుగానే గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 25 వేల నగదును ట్రస్టు సభ్యులు యువతికి గురువారం రాత్రి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, సుంకరి వెంకన్న, వార్డు సభ్యులు దోటి భిక్షం, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, జాల రమేష్, స్వామి, రూపని ఎల్లయ్య, వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి శంకరయ్య ఇటీవల మృతి చెందారు. శు క్రవారం గుత్తా వెంకట్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, సుంకరి వెంకన్న, దోటి భిక్షం, ఉడుగు పాండు, ఉయ్యాల నరేష్‌గౌడ్, జాల రమేష్, స్వామి, రూపని ఎల్లయ్య, వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:*



అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ద్వారా సీడీపీ నిధులు 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, దళిత బంధు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి యావత్తు దేశం తెలంగాణ వైపు చూసేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కారనక్రమంలో ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, జెడ్‌పీటీసీ సూర్యాబాషానాయక్, రైతు బంధు సమతి అధ్యక్షులు అవుల రాంబాబయాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, చింతకాయల చంద్రకళవెంకటేశ్వర్లు, కిరణ్‌నాయక్, సంధ్యరాము, లక్ష్మణ్‌నాయక్, గుంటుక మధుసూదన్‌రెడ్డి, ఒబిలినేని రాంబాబు, భాస్కర్‌రావు,, పుసాబాబు, రామకృష్ణా, పుల్లారెడ్డి, బుగ్గయ్య, సంకతి వెంకన్న, హాజీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# సౌర కుటుంబంపై విద్యార్థులకు అవగాహన

*చిట్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ పాఠశాలలో విద్యార్థులకు సౌర కుటుంబంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులే ప్రత్యేకంగా గ్రహాలుగా మారి సౌర కుటుంబంలోని సూర్యుడు వివిధ గ్రహాలపై ఉన్న వాతావరణ పరిస్థితులు, ఎన్ని ఉపగ్రహాలు ఉన్నాయి. రాత్రి, పగలు ఎలా ఏర్పడుతున్నాయి? సూర్యునికి చుట్టూ పరి భ్రమణం ఎలా చెందుతుందో పిల్లలకు ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఇప్పించాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌ను ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు కోరారు. వెంటనే స్పందించిన శ్రీ చరణ్ విద్యార్థులకు సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఉచితంగా అందజేస్తున్న స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి భాద్యులు వెంకట్‌రావు, సభ్యులు వినోద్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి శేపూరి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య కుమార్తె వివాహానికి శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్, జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడుతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించించారు. ఈ సందర్భంగా యువతికి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని పేదింటి ఆడపడుచుల వివాహాలకు సహకారం అందిస్తానని రవీందర్ అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డులోని శివనేనిగూడెం ప్రజలకు ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయుకలు మాస శ్రీనివాస్, నాయకులు ఉయ్యాల లింగస్వామి, బొమ్మకంటి రాము, ఈదుల పవన్, పాలకూరి వెంకన్న, సందీప్, సైదులు, రాంబాబు, సత్యనారాయణ, లింగస్వామి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 10:



అనుముల మండలం పాలెం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌గా కుంటిగొర్ల నవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా మామిడి తిరుమలేష్, మండల అభివృద్ధి అధికారిగా మామిడి రవిత్రేని, ఎమ్ఈవోగా కట్నం హర్షిత, ప్రధానోపాధ్యాయులుగా బిళ్లకంటి లోకేష్, తదితర ఉపాధ్యాయులుగా విద్యార్థులు అలరించారు. అనంతరం చల్మారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, ఉపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్, పూజిత, సీఆర్పీ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 10:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చిక్సిత పొందుతున్న అనపుముల మండలం హజారీగూడెం గ్రామినిక చెందిన హాలియా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంటిగొర్ల పాపయ్య, సోదరిడిని నివాసంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి అరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, జెడ్‌పీటీసీ సూర్యబాషానాయక్, రైతుబంధు సమతి కోఅర్డినేటర్ రావుల చినబిక్షం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అల్లి పెద్దిరాజుయాదవ్, ఉపసర్పంచ్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 10:



హాలియా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు డీఈవోగా ఎన్.ధనూష, ఎమ్ఈవోగా టి.సరి, ప్రధానోపాధ్యాయలుగా బి.శృతి, పీఈగా లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులుగా తరుణి, భవ్య, శివ, లోకేష్, కావ్య, నిచత, మస్రు, నందిని, అఖల, హేమలు అలరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తమ తమ అనుభవాలను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమూర్తి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, గ్రేస్ రమోల, దివ్యలక్ష్మి, పాఠశాల చైర్మన్ అలివేలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 10:



జిల్లా జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు కుమారుడు నరేష్‌ప్రాతప్ శ్రీవిద్యల వివాహా వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అయన అశీర్వదించారు. కార్యక్రమంలో గుర్రంపోడు జెడ్‌పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, తిరుమలగిరి జెడ్‌పీటీసీ సూర్యబాషానాయక్, తిరుమలగిరి ఎంపీఈప భగవాన్‌నాయక్, కెవీ రామారావు, మన్నెం రంజిత్‌యాదవ్, రావుల చినబిక్షం, అనంతరెడ్డి, బల్గూరి నగేష్‌గౌడ్, రావుల రాంబాబయాదవ్, అల్లిపెద్దిరాజుయాదవ్, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, నడ్డి లింగయ్య, నిమ్మల ఇందిర, కృష్ణప్రసాద్, బొమ్మరబోయిన నాగార్జున, శ్యాంసుందర్‌రెడ్డి, షేక్ గౌస్, అజ్గర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చేసిన ఉద్యమాలు కేసీఆర్ కుటుంబానికి వర్తిస్తున్నాయి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు**

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజలు రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలు ఫలితాలను కేసీఆర్ కుటుంబానికి మాత్రమే చెందుతున్నాయని రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని మిడతనపల్లి గ్రామంలో ప్రజా గోస బీజేపీ బరోసా పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అందజేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అందజేసిన నిదులను రాష్ట్ర ప్రభుత్వం పేరుతో వాడుకుని తిరిగి ఏం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు వదిలేసి ఓటరు రాజకీయాలు చేస్తున్నారని కేసీఆర్ పై విమర్శలు చేశారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండ చేసి రాజకీయ నాయకులకు కాంట్రాక్టర్లకు కేసీఆర్ కుటుంబానికి అవసరమైన పథకాలు ప్రవేశపెట్టి లక్షల కోట్ల దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి బీజేపీ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ముందు నెమ్మికల్‌లో దండుమైసమ్మ ఆలయంలో వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, సంధ్యాల సైదులు, మన్మదరెడ్డి, దండా వెంకటరెడ్డి, అబీదు, వీరేందర్, గంగయ్య, మమతారెడ్డి, లింగరాజు, బెల్లంకొండ పర్వతాలు, హేమ హేమసుందరరావు, మాధవరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వట్టే జానయ్యయాదవ్

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలను డిసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వట్టే జానయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు గుర్రం అమృతరెడ్డి, ఆవుల అంజయ్యయాదవ్, కీర్తి వెంకట్‌రావు, చింత రాంబాబు, సొంటి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికలకు అండగా తపాలా శాఖ...

**సూర్యాపేట పోస్టల్ సూపరింటెండెంట్ వద్లమూడి వెంకటేశ్వర్లు**

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా తపాలా శాఖ బాలికల కోసం అనేక పథకాలు అందిస్తుందని సూర్యాపేట పోస్టల్ సూపరిటెండెంట్ వద్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, అమృత్ పెక్స్ 2023లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయంలో ఆయన పథకానికి సంబంధించిన అంశాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 6,208 పోస్టాఫాసులో 30 వేల సుకన్య సమృద్ధి ఖాతాలు తెరవాలని శాఖ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఈ నెల 9న అమృత్ పెక్స్ 2023 కార్యక్రమాన్ని డిల్లీలో ప్రారంభించినట్లు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా పెద్దఎత్తున తపాలా శాఖ సిబ్బంది పది సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం అమృత్ పెక్స్ శాతాలను తెరవాలని సంకల్పించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట పోస్టల్ డివిజన్ పరిధిలో మూడు వేల ఖాతాలు తెరవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. దీనికోసం ప్రాథమిమక పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల తల్లిదండ్రులను సంప్రదించడం కోసం మూడు రోజులుగా పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఖాతాకు అత్యధికంగా 7.1 శాతం వడ్డీ రేటు ఆదాయ పన్ను రాయితీ వంటి సౌకర్యాలు ఉన్నట్లు స్పష్టం చేశారు.

## కంటి వెలుగుపై అవగాహన కల్పించండి

అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని మాచారం గ్రామంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి మాట్లాడుతూ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరి పేరు నమోదు చేయాలని, కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలో ఈ నెల 13వ తారీకు వరకు క్యాంపులో కంటి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, సర్పంచ్ బొల్లక సైదమ్మ, బొచ్చయ్య, డాక్టర్ స్వాతి, ఏఎన్ఎం దుర్గాభవాని, ఏఎన్ఎం వీరయ్య, ప్రమీల ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బొప్పారం గ్రామ సర్పంచ్ ఇందూరి ఎల్లయ్య తండ్రి లచ్చయ్య ఇటీవల ఆకాలమరణం చెందడంతో వారి కుటుంబాన్ని ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించి ఇందూరి లచ్చయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మేడి కృష్ణ, మూలకలపల్లి మల్లేష్‌మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ముగిసిన హాత్ సే హాత్ పాదయాత్ర

## -ఐలయ్యకు అడుగడుగునా ప్రజల నీరాజనాలు





*గుండాల ప్రభాతవార్త:*

ఐదవ రోజు మండలంలో మరిపడిగ, గంగాపురం, బండకొత్తపల్లి గ్రామాల్లో పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పీసీసీ సభ్యులు ఆండెం సంజీవరెడ్డిల సారధ్యంలో ప్రజల నీరాజనాల నడుమపాదయాత్ర కొనసాగుతుంది. ఈ యాత్రలో పాలుగొన్న బీర్ల ఐలయ్యకు కోలాటాలు, డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్న కుమ్మరి కులస్తుల, వృద్ధుల, దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా హింస, మత ద్వేషంతో బీజేపీ దేశాన్ని చీల్చుతుంటే భారతావనని ఐక్యం చేయాలానే సంకల్పంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 135 రోజులు, 14 రాష్ట్రాలు, 4088 కీలో మీటర్ల పాదయాత్రతో ప్రేమ, శాంతి, జాతి ఐక్యత అనే నినాదంతో సాగిన రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి , భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో ఆలేరు నియోజకవర్గంలో ఫిబ్రవరి 6 నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టమన్నారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. దళితులకు సీఎం, మూడెకరాల భూమి ఇస్తామని, 10లక్షల దళిత బంధు పేరుతో కేసీఆర్ మోసం చేసారని, ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసి నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. ధరణి పేరుతో రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీ మర్చిపోయారని తెలిపారు.

### -అడుగడుగునా నేతలకు అపూర్వ స్వాగతం

కాంగ్రెస్ పార్టీ రథసారధి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి వీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పలువురు నేతుల వివరించడంతో స్థానికుల నుంచి సానుకూల స్పందన లభించింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తీర్పు ఇవ్వాలని పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పిసిసి సభ్యులు మండల ఆండెం సంజీవరెడ్డి చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు గ్రామదేవతలకు కొబ్బరి కాయలు కొట్టి ఆశీస్సులు లభించాలని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీజ ఎంపీపీ ద్యాప కృష్ణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈసరపు యాదగిరి గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు కుమ్మరకుంట్ల రాజారత్నం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ గౌడ్, నాయకులు ఏలూరి రాంరెడ్డి, వెల్లంకి సోమిరెడ్డి, ఆనంతుల సోమన్న, గుడెపు కుమార్, కొండబోయిన నర్సయ్య, కోర్న నరేష్, కెమిడి అనిత, సంగి అలివేలు వెంకటాద్రి, పి.సోమ నారాయణ, గోలుకొండ కృష్ణయ్య, గోపాల్ దాసుయాదగిరి, గోపాల్ దాసురాములు, సూదగాని రామచంద్రయ్య, చంద్రగిరి రాజు, జక్కుల లింగస్వామి, కారు పోతుల లింగస్వామి, గుడెపు కుమార్, సువర్ణ, పాలడుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారులను తనిఖీ చేసిన ఈడీ బృందం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం లబ్ధిదారులకు సక్రమంగా చేరుతుందో లేదో వారు సరైన విధంగా వినియోగిస్తున్నారో లేదో తెలుసుకునేందుకు శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ్యాం సుందర్, అసెంబ్లీ నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ కృష్ణ మండల పరిధిలోని రామ లింగంపల్లిలో తనిఖీ నిర్వహించారు. గ్రామంలో దళిత బంధు పథకం లబ్ధిదారులైనా మంచాల జంగమ్మ కోళ్ల ఫాం, మంచాల నరసమ్మ, మంచాల రేణుక డైరీ ఫామ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రవేశ పెట్టిన ఈ పథకం ఓ చరిత్ర అని అన్నారు. పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం కాకూడదని దళితుల అభివృద్ధికోసం వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈడీ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశుసంవర్ధక అధికారి, గ్రామ సర్పంచ్ రాముల నాయక్, వార్డ్ మెంబర్లు గూడూరు లలిత, హరికృష్ణ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి సాయం చేసిన నమిల కేదారి

*రాజాపేట ప్రభాతవార్త:*



ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన బిర్రు సుశీల కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కేజీల బియ్యం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో లవన్, నర్సింలు, శ్రీను, రమేష్, నాని, అవినాష్, ప్రశాంత్, ప్రవీణ్, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీల డిమాండ్ల సాధనకై కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

## -బీసీ సంక్షేమ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్



*రాజాపేట ప్రభాతవార్త:*

బీసీల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ బీసీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,90,396 కోట్ల బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి కేవలం 6229 కోట్లు కేటాయించడాన్ని బీసీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో కూడా బీసీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 2 శాతం బడ్జెట్ కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల కులగనన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమానికి విస్మరిండం తగదు అన్నారు. బీసీ రిజర్వేషన్ శాతాన్ని 29 శాతం నుండి 50 శాతానికి పెంచాలని బీసీల డిమాండ్లపై అసెంబ్లీ, పార్లమెంట్‌లో తీర్మానం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘాల నాయకులు ఉపేందర్, శ్రీశైలం, రాజు, రమేష్, ఉమేష్, కర్ణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పట్టణ రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాతే సెంట్రల్ లైటింగ్‌తో సుందరీకరణ కావటంతో డివైడర్ మధ్యలో విగ్రహాల ఏర్పాటుతో మరింత అందంగా కనపడుతోంది. దీంతో కులసాజిక వర్గాల పోరాట యోధుల ఏర్పాటు చేసుకుంటున్నారు. శుక్రవారం పీహెచ్‌సీ వద్ద రోడ్డు డివైడర్ మధ్యలో ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మలాస్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కుతాడీ నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బిజీలి కుమార్ పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్, మండల ఏకలవ్య సంఘ అధ్యక్షుడు దేవరాయ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై పాడిగేదె మృతి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రైతు బీమగాని భద్రయ్యకు చెందిన పాడిగేదె శుక్రవారం వ్యవసాయ భాయి వద్ద విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుంది

## కంకణాల శ్రీధర్‌రెడ్డి

*దేవరకొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతుందని, గడిచిన 9 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అద్యక్షులు హుస్సేన్, బీజేపీ నల్గొండ జిల్లా అద్యక్షులు కంకణాల శ్రీదర్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో ముత్యాలమ్మ బజారులో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 74,75,78 బూత్‌ల శక్తి కేంద్ర ఇంచార్జి పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరూ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలియ జేసినందుకే ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటైనా నెరవేర్చలేదని ప్రశ్నించారు. రైతుబంధు పేరిట ఎకరాకు 5 వేలు ఇస్తున్నట్లు గొప్పల చేప్పుకుంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమంది



ధనికులు రైతుబంధు తీసుకుంటున్నారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రైతు రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం విడ్డారమన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం, తెలంగాణ వస్తే గ్రామీణ రోడ్డు అద్దాల మారుతాయని, దళితులకు 3 ఎకరాల భూమి, దళితులకు వడ్డీలేని రుణాలు తదితర హామీలు గాలికి వదిలారని ఆరోపించారు. కేంద్ర ప్రబుత్వం రైతులకు సబ్సిడీ మీద ఎరువులు అంద జేస్తుందని, గ్రామాల అభివృద్ధికి నేరుగా నిదులు మంజూరు చేస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో నెంబర్ వన్‌గా నరేంద్ర మోడీ పేరు తెచుకున్నారని, అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాడని వారు అన్నారు. తెలంగాణలో నియంత పాలన పోవాలంటే రానున్న ఎన్నికలలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. కేంద్ర ప్రబుత్వ నిదులతో గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తూ గడుపుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో కార్నర్ సమావేశాలు నిర్వహించి కేసీఆర్ అవినీతి పాలనపై ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహా, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, గాజుల మురళి, పులిజాల లక్ష్మి, కళ్యాణ్‌నాయక్, లాల్ నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి

## -డాక్టర్ పెండెం కృష్ణకుమార్

*వలిగొండ, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ (4 సార్లు), రచయిత, సమాజ సేవకులు, ప్రముఖ కళాకారులు డా.పెండెం కృష్ణకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ పెండం కృష్ణమూర్తి చదువుల తల్లి సరస్వతి దేవీ, స్వాతంత్ర్య సమరయోధులైన ఝాన్సీ రాణి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలను పాఠశాలకు అందించడంతో పాటు వరల్డ్ మ్యాప్‌లు, ఇండియా మ్యాప్‌లు, తెలంగాణ మ్యాప్‌లు, వాలీబాల్, రింగ్‌బాల్స్, స్కిప్పింగ్ రోల్స్, చెస్‌బోర్డ్‌లు, మెడికల్ కిట్, గోడ గడియారం, వాటర్ క్యాన్ సెట్, శానిటైజర్స్, క్యాలెండర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్ మాస్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ... దాత డా.పెండెం కృష్ణకుమార్ చేస్తున్న విద్య, వైద్యం, క్లాత్ బ్యాగ్‌ల వాడకం, నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి సంరక్షణ వంటి కార్యక్రమాలు గత 30 సంవత్సరాలుగా అనేక సేవలందిస్తూ తన సొంత నిధులతో ఎంతో మందిని ఆదుకోవడం, ప్రభుత్వ పాఠశాలల యందు జాతీయ నాయకుల చిత్రపటం, సరస్వతి దేవీ చిత్రటాలను, గోడ గడియారాలు, ఇండోర్, ఔట్ డోర్ ఆట వస్తువులు వాటర్ క్యాన్‌లు, మెడికల్ కిట్‌లు, నోట్ పుస్తకాలు ఎగ్జామ్ ప్యాడ్‌లు, టేబుల్స్, కుర్చీలు, దివ్యాంగుల పాఠశాల నందు బ్రెయిలీ స్లేట్స్, మ్యాథమెటిక్స్ స్టేట్స్, స్టిక్స్, డెఫ్ అండ్ డం విద్యార్థులకు కొరకు చాక్ పీస్, క్యాండిల్ యంత్రాలు, మానసిక వికలాంగులకు వృత్తి ఒకేషనల్ కోర్టు యంత్రాలు, అనాథ ఆశ్రమాల నందు గ్రాసకిస్ అవసరమైన విలువైన వస్తువులను బీరువాలు పాఠశాలకు సంబంధించిన సామాగ్రిని ఎన్నో వస్తువులను అవసరమే వస్తువులను ఉచితంగా అందించారని అన్నారు. మన భారతదేశంలో అక్షరాస్యత కలిగి




ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎన్నో పాఠశాలల్లో దేశభక్తి పెరగడం కోసం పాటుపడుతున్నారని, అంతేకాకుండా సామాజిక సేవల్లో సైతం తనదైన పాత్ర పోషిస్తారని, ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు సొంతంగా సుమారు రూ.30వేలు వెచ్చింది కొటేషన్‌లతో నీటిని పొదుపు చేయడం మొక్కలు నాటడం అనే కాన్సెప్ట్‌తో ప్లాస్టిక్ వాడకుండా నిధులతో ఇవ్వడం జరిగిందని అన్నారు.

# వైభవంగా కనకదుర్గమ్మ జాతర

*చిలుకూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మండలంలోని బేతవోలు గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ దేవి జాతర (ప్రభ బండ్ల) అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వనభోజనాలకు వెళ్లారు. తమ ఇండ్లముందు అలంకరించిన ప్రభ బండ్లను దేవాలయం వద్దకు తీసుకు వచ్చిదేవాలయం చుట్టూ ప్రదక్షణలు చేసి ఆలయం వద్ద వదిలి వెళ్లారు. జాతరకు బేతవోలుతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోటా పోటీగా ర్యాలీలు, కోలాట ప్రదర్శనలు..జాతర సందర్భంగా వివిధ పార్టీల ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. బిఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. రథశాల సెంటర్ వద్ద బిఆర్ఎస్ ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శనను శాఖ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను, జానకిరామాచారి, బజ్జూరి వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోలాట ప్రదర్శనను ప్రారంభించారు. పోలేనిగూడెం రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రభలను సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య,జడ్‌పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మాజీ టిఆర్ఎస్ ఇంఛార్జ్ శశిధర్‌రెడ్డిలు ప్రారంభించారు. గ్రామ వద్ద సిపిఐఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శనను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుల గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కోలాట ప్రదర్శనకు ముందు వివిధ పార్టీల ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. కోలాట ప్రదర్శనను తిలకించేందుకు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిలుకూరు ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్, కోదాడ సిఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



# రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలి: విశారదన్ మహారాజ్

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*



జనాభాలో 90శాతం ఉన్న బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనారీటీలందరు ఏకమై తమ ఓట్లు తాము వేసుకొని అంబేద్కర్ కలలుకన్నా రాజ్యాధికారం సాధించేందుకు అందరం సంఘటితంగా పోరాడాలని దళితశక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. స్వరాజ్యస్థాపన లక్ష్యంగా చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్ర శుక్రవారం శెట్టిపాలెం, రాజీవ్‌నగర్, నందిపాడ్ మీదుగా పాదయాత్ర శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చేరుకున్న పాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షులు విశారదన్‌మహారాజ్ అయా గ్రామాల్లో డిఎస్‌పి జెండాలు, శిలాఫలకాలను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర కోట్ల మంది ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనార్టీ సామాజికవర్గాలు రాజ్యాధికారం కోసం పాదయాత్రలో పాల్గొంటున్నారని స్వరాజ్యస్థాపన పెట్రోల్, డిజిల్‌తో కాదని, రక్తమాంసాలతో నడుస్తున్నామన్నారు. రాష్ట్ర జనాభాలో 10శాతం లేని వెలమరాజ్యాన్ని దింపుతామన్నారు. అగ్రవర్ణాల నుండి రాజ్యాధికారాన్ని దక్కించుకునేందుకు అంబేద్కర్ అందించిన ఓటు అనే అయుధంతో అయా సామాజిక వర్గాలు సంఘటితంగా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గిరి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్లయ్య, అర్యవైశ్య సంఘం నాయకులు రఘురాంతో పాటు నాగయ్యగౌడ్, అరవింద్‌ముదిరాజ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10,*

మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యఅధికారి కోటాచలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ముందజలో ఉండాలని గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ చేయుటకు కృషి చేయాలని కోరారు.గర్భిణీ స్ట్రీలకు ప్రభుత్వ వైద్యశాలలో అన్ని వసతులు ఉన్నాయని డెలివరీ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. టీకాలు వేయి సమయంలో చిన్నపిల్లల విషయంలో గతు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి తెలిపారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి రికార్డులలో పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైధ్యాదికారి హర్షవర్దన్, డాక్టర్ స్రవంతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆపకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం

*మునుగోడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

దళితులు, గిరిజనులు, బడుగుల జీవితాలు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ తన మాటల గారడితో ఉద్యోగ, నిరుద్యోగ, కర్షక, కార్మికులను మోసగించి తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్నాడని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జనం గోస – బిజెపి భరోసా అనే కార్యక్రమంతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 11 వేల శక్తి కేంద్రాల్లో కార్నర్ సమావేశాలు నిర్వహించగా అందులో భాగంగా మండలంలోని కిష్టాపురం శక్తి కేంద్ర పరిధిలో ఇప్పర్తి గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జి పులకరం సైదులు అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించగా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి, వేదాంతం గోపినాథ్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. సగటు పేదవాడి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి, మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని దానిలో భాగంగా ఉజ్వల గ్యాస్ యోజన కింద 10 కోట్ల మంది పేదలకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. జీరో బ్యాంకు ఖాతాలను ఇప్పించామని రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఏర్పాటు చేశామని, మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. కిష్టాపురంలో నిర్మిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీ పనులు ఆపకపోతే త్వరలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులకరం బాలకృష్ణ, అనమల్ల నాగరాజు, బైరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పుల్కరం రాజు, ఇప్పర్తి మాజీ సర్పంచ్ బూడిద లింగయ్యయాదవ్, గ్రామ సర్పంచ్ నందిపాటి రాధ రమేష్, బొడిగ అశోక్‌గౌడ్, దూడల భిక్షంగౌడ్, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మకంటి నరసింహ, జుట్టు వెంకటయ్య, నక్కల నరేష్, మునుకుంట్ల గోపాల్, అడపు వెంకటయ్య, పుట్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

